REGISTERED No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 13-8-40 మంగళవారము MADRAS, TUESDAY AUGUST 13, 1940 { No. 129

అమృతమైన 2-వ వారము
శ్రీ దుర్గాకళామందిరము,
బెజవాడ.
14-8-40 బుధవారం మొ॥

మద్రాసు యునైటెడ్ ఆర్టిస్టు
కార్పొరేషను ఫిల్ములు
బారిస్టరు పార్వతీశం
బొండాం పెళ్లి
చదువుకొన్న భార్య
(తెలుగులో)
3 ముఖ్య హాస్య చిత్రములు.
లూకా సత్యంగారు, శ్రీమతి వరలక్ష్మి.

ఇండియన్ బ్యాంక్
లిమిటెడ్.
ఫిక్సెడ్ డిపాజిట్లు ఈ దిగువ రేట్లకు ప్రస్తుతము తీసుకొనబడుచున్నవి
ఒక సం॥ సం॥ నకు 2½%
రెండు సం॥ సం॥ నకు 3%
ఒక సం॥ కంటె తక్కువ గడువుకు యొసంగు డిపాజిట్లు గూడ తీసుకొనబడును. దగ్గఖాస్తుపంపిన వీటిరేట్లు తెలుసుకొనవచ్చును.

Letter-Writing is growing to be the essential requirement of success. You cannot neglect to Master the Art.
The 10th Ed. of K. M. BANERJEE'S
WIDE WORLD
ENGLISH CORRESPONDENCE
Contains hundreds actual and Typical Letters, covering the whole of Commercial and business Correspondence, Family Correspondence, School Correspondence, General Forms, Service Rules, Submission of Petition to Government, together with a new chapter on every day useful definitions. Price Re. 1/12, Post As. 7.
INDUSTRY BOOK DEPT.,
22, R. G. KAR Road,
SHAMBAZAR, CALCUTTA.

శ్రేష్ఠమైన గడియారము
క్రొత్త ఫాన్సీల ఆకారము రు 8/8
మాదిరి గడియారమును చూచి మోసపోకుడు.
రు 9/- విలువగలిగి ప్రస్తుతము మాచే రు 8/8 కు మాత్రమే అమ్మబడుచున్నది.
వేలకొలదిమంది ఈగడియారమును మెచ్చుకొనిరి 3 సంవత్సరములు గ్యారంటీ. 8 గడియారములు ఒకేసారి కొనిన పోస్టేజీ ఉచితము.
MIDLAND WATCH Co.,
9-1A. Chintamoni Das Lane.
Calcutta 23.

ఆర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)
మా ప్రసిద్ధౌషధములను ఒకసారి వాడిచూడుడు:-
1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సన్నిపాతములకు సంజీ॥)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)
ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరముల ద్వారాగాని సలహా పొందవచ్చును.
Consulting Physician:—
ఆయుర్వేదభూషణ సెం. 6.
వేటూరి శంకరశాస్త్రి ఎ.ఎం.ఎ.సి.

మదనకామేశ్వర లేహ్యం
బలవర్ధకమయిన మేహము, నికార్కశ, నిస్సత్తువ, పక్షవాతము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని, కలిగించుటలో అప్రతిహతమయినది.
2 డబ్బీలు చాలును.
20 తులముల డబ్బి రు 1-4-0 వి. పి. 0-7-0
(1) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

MIRACULOUS GLASS
Any person of any age can see through this. It can give clue for stolen property. It will tell whether the patient will recover from the bed. It can reveal the present, past and future, and can show the way to protect yourself from the misery. For Stolen property, success in hardship, success in love, job, business, examination and to find dead persons whom you have not dreamed of, you can use this glass.
PRICE Rs. 2/8/- Money refunded if not approved. Postage Extra.
BENGAL MESMERISM HOUSE (A. P. D.) Hoshiarpur N. W. R.

దేహము, మెదడు, నరములు
ముఖ్యమయిన
ఇంద్రియములకు
బలమొసగుడు
యౌవనవంతులయి
చిరకాలముజీవించుడు
ఒకసారి 3 వారములు వాడిచూడుడు
పెద్ద సీసా రు 10/- చిన్నది రు 3/12/- అందరిపద్ద దొరకును.
ఒకాసా డిపో, 4/158 బ్రాడ్వే, పో. బాక్స్ 295, మద్రాస్.

ఒకనెలవరకు మాత్రమే-ఒకొక్క గడియారం రు. 4-0-0
క్రొత్త డిజైనులు, అందమైన ఆకారములు. ఒకొక్కరు రిస్టువాచికి 5 సం॥ వూచీ. పరిగాత్రము చూపును మంచి క్రోమియం కేసుతో, ఏ గడియారమైనను రూ 4-0-0 రోల్డుగోల్డు 10 సం॥ వూచీ. 4 జ్యాయల్సు రూ. 6-0-0. పోస్టేజి, ప్యాకింగు 0-10-0. మూడు గడియారములు ఒకేసారి ఆర్డరిస్తే పోస్టేజి ఉచితము. మీరు ఆర్డరిచ్చే గడియారము నెంబరు వ్రాయండి. పంపిన్ స్థిగా లేనిచో ఒక వారములో తిరిగి పంపితే వెల వాపసు చేయబడును.
EASTERN TRADING CO, P. B 12204, CALCUTTA (Sec 5 N)

అమృతాంజనము వారి
46 నం॥
రింగ్‌వర్మ్ మరత్తైలము
తామర, తీట, ఏనుగుగజ్జి, శోథ, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలము చేసి చర్మమును శుభ్రపరచును.
పాకెట్ డబ్బా
దంతచూర్ణము
పండ్ల పోటును పోగొట్టి నోటి దుర్గంధమును పారదోలి పండ్లను తోముటకు బాగుగా నుండును.
డబ్బి 1 కి 0-2-0.

Godrej గోద్రేజ్ పేటెంటు చేయబడినది
తేమ, దుమ్ము, పురుగులు, దొంగలు వీటినుండి రక్షణ పొందినవి.
డబుల్ కార్నర్ పేటెంటు
తనంతటతానే తాళము పడును. పేటెంటు (హాల్ గ్రిప్)
క్రోమియంతో అమర్చబడిన నూతన స్ట్రీమ్‌లైన్ డిజైను.
హింజ్ పిల్లర్ పేటెంటు.
భద్రపరచదగు పుస్తకములు, కాగితములు, పట్టు, ఉల్లనీ వస్త్రములు, కెమికాలు, జోడు దుర్భినులు, ఇత్తడుల రక్షణయందు ఉష్ణదేశాలలో ఎక్కువ శ్రద్ధ వహించవలసినది. గోద్రేజ్ పేటెంటు ఉక్కు బీరువాలందున్న అగ్నిభయము లేదు. క్రమ్రామానలవలె శంకరలుతిగగవు. ఎట్టి పిల్లల్ప్రవేశములందైనను భద్రముగా మూసుకొనును. చోరభయము లేదు.
వీటిబరువు తక్కువయున్నను ఎక్కువ సామర్థ్యము గలవి. క్రుళ్లిపోదార్థములను గోద్రేజ్ పేటెంటు బీరువాలలో చెడకుండ, భద్రముగా నుంచవచ్చును. తాళమును కాపాడుటకు పైన ఉక్కు రేకు అమర్చబడియున్నది. సుత్తితో కొట్టినప్పటికి పగలదు.
గోద్రేజ్ బీరువాలు వివిధరంగులలో ప్లేట్ ఎనామిల్, క్రోమియంతో తయారు చేయబడినవి. చూచుటకు మిక్కిలి అందమైనవి.
గోద్రేజ్ పేటెంటు అలుమారా:—
సైజ్. ఎ:- రెండు తలుపులు 67" × 26" × 19", 5 పదరించదగు షెల్ఫులు గలవు. వెల రు 100/- కొంచెము హెచ్చునను ఎక్స్ వర్క్స్ బొంబాయి.
ఇతర నమూనాలు ఎన్నో గలవు. ఆర్డరు ఇచ్చిన పంపబడును. వీటిలోపలగాని, బయటగాని ఆర్డరులు అమర్చబడియుండును. తాళములు అగ్నిచల్ల శోలకుండుటకు పూతలబిగించబడియుండును. ఉక్కు కంబీలు, పాదరక్షల ఛానీలు ఉండును.
గోద్రేజ్ అండ్ బాయ్స్
మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్.
కీళ్లుచేని ఇనుపపెట్టెలు • ఉక్కుపెట్టెలు • ధనాభరణముల నుంచుపెట్టెలు • ఉక్కు బరువామరియు అలమారాలు • ఉక్కు షెల్ఫులు • లైబ్రరీ నుంచుటకు బీరువాలు • ఫుస్తకపెట్టెలు • ఆఫీసు కాగితములు, ఇరుక్కుకాగితములు నుంచుటకు క్లాబినెట్లు • పేటెంటు తాళములచే అమర్చబడిన ఆఫీస్, బండ్రుఇప్పత్రులకు పనికివచ్చు ఉక్కుమరియు క్రోమియమ్ సామానులు
హిందూదేశములో యంత్రసామానులు తయారుచేయుటలో ప్రప్రథమము
164, బ్రాడ్వే, :: మదరాసు.

శ్రీమద్భగవద్గీత
సంస్కృత మూలము, శ్రీకాశీనాథుని నాగేశ్వరరావుగారు చిరకాలము శ్రమించి, టీకా, తాత్పర్య, విశేషార్థవివరణ, సారాంశములను స్వయముగా సులభముగా రచించియున్నారు. 600 పుటలు గల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది. ఖద్దరుగుడ్డబైండు.
వెల పోస్టేజితో సహా 1-8-0.
ఆంధ్ర గ్రంథమాల, 6, తంబుచెట్టి వీధి, జి. టి. మదరాసు.

లెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు పశ్చిమ గోదావరి జిల్లా వుండి పంచాయతీ బోర్డు యేరియాలోని యీ క్రింద పనులకు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగారిచేత 15—8—1940 తేదీన మధ్యాహ్నము 3 గంటలవరకు తీసికొనబడును. టెండర్లకు యెస్టిమేట్లు నెంత్రులో నూటికి రు. 10/- వంతున పంచాయతీ బోర్డు ఆఫీసులో గాని గవర్నమెంటు ట్రెజరీలో గాని ధరావతు కట్టవలెను.

పనులు వివరము

	రు.
(1) కాలి వంతెన లగాయతు రైల్వే క్రాసింగు వరకు నిమ్మనపేట వీధి కంకరచేయుట ...	1210/-
(2) చెన్నంశెట్టివారి పందు కంకర చేయుట	180/-
(3) మేదరవీధి మరమ్మతు ...	150/-
మొత్తం	1540/-

పంచాయతీ బోర్డు ఆఫీసు, వుండి. 10-8-1940. } ప్రెసిడెంటు, పంచాయతీ బోర్డు, వుండి.

మెరుగు స్థిరముగానుండును
లేదా డబ్బు వాపసుచేయబడును
బంగారు 3/8 PER PAIR
గ్యారంటీతో మామూలు ధరలకే విక్రయింపబడుచున్న సవరను బంగారు గాజులు, గొలుసులు లక్షించుచుండగా వివిధరకముల బంగారు పేర్లతో అమ్మబడుచుండు గిల్టుగాజులను, గొలుసులను ద్రవ్యము వృథాచేయకుడి.
ఎవర్ మైన్ గాజులు: సాదారకము, 5 గురిగింజల సవరను బంగారము మరియు దాదాపు 1 తులము వెండి కలిగినవి జత 3-8-0 6 గురిగింజల బంగారము, 1 తులము వెండి, అన్నిప్రక్కల బంగారమున్న స్పెషల్ జత ఖరీదు రు 4 8-0. గొలుసులో 7 గురిగింజలబంగారము, దాదాపు 1½ తులముల వెండిఉండును. చిన్నసైజులో 4½ గురిగింజల బంగారము, దాదాపు 1 తులము వెండి ఉండును.
పెద్దది 24 అంగుళాల పొడవు వరుస రు 7-8-0.
చిన్నది 16 అంగుళాల పొడవు వరుస రు 5-0-0.
రత్నం ఇండస్ట్రియల్ వర్క్స్,
(ప్రభుత్వ సహాయము కలదు)
38, ముత్తుకృష్ణ ముదలి వీధి,
పరసువాకం, — మద్రాసు.

ఫాన్సీ లివర్ రిస్టువాచ్ రు. 2-12-0
చిన్నసైజు 5 సిలిండర్ గ్యారంటీ. గుండ్రని రకము, చదరము లేక నలచదరము ఖరీదు రు 2/12. శ్రేష్ఠమైనది రు 3/4 బంగారు వర్ణము గలది రు 3/8 శ్రేష్ఠమైనది రు 4/8. బొమ్మలోవున్నమాదిరి లేడీవాచ్ రు 6/0 రాళ్లతోకూడ రోల్డుగోల్డు వాచ్ రు 8/0 శ్రేష్ఠమైనది రు 10/, తపాలఖర్చుప్రత్యేకం. Pioneer Watch Co. (A. M.) P. B. No. 11428, Calcutta.

STANDARD HEALTH
A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.
GREENFIELDS LIMITED
SRINAGAR-KASHMIR

రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే.

బండ్లిపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	రా. 7 20	ఉ. 7 20
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 8 0	రా. 6 35
పూరీ ప్యాసింజరు	రా. 8 30	ఉ. 10 45
కావలి ప్యాసింజరు	మ. 12 40	మ. 2 50
బొంబాయి మెయిలు	రా. 8 50	ఉ. 6 5
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ. 8 25	సా. 5 35
రాయచూరు ప్యాసింజరు	ఉ. 9 25	సా. 8 55
కేజీగుంట ప్యాసింజరు	—	ఉ. 9 40
కేజీగుంట ప్యాసింజరు	—	రా. 9 35
బెంగ్లూరు మెయిలు	రా. 9 25	ఉ. 6 10
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 12 50	మ. 2 15
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 25	రా. 8 5
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 40	ఉ. 5 30
కోలార్పేట ప్యాసింజరు	మ. 12 55	మ. 2 0
కాట్పాడి ప్యాసింజరు	సా. 5 30	—
ఆర్కోణం ప్యాసింజరు	సా. 6 25	—

యస్. ఐ. రైల్వే సెంట్రలు

మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 8 0	ఉ. 7 30
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 9 10	ఉ. 6 30
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	రా. 7 5	ఉ. 8 35

ఎగ్మూరు

ఇండోసిలోను ఎక్స్‌ప్రె	రా. 9 0	ఉ. 6 35
మెయోట్ట ప్యాసింజరు	ఉ. 7 30	రా. 7 5
తిరువేంద్రం ఫాస్ట్ ప్యా॥	రా. 9 40	ఉ. 6 5

స్వతంత్ర భారతం బ్రిటనుకు తోడ్పడుతుంది

రామచంద్రపురంలో

శ్రీ రాజగోపాలాచారిగారి ఉపన్యాసం

(స్వకీయ విలేఖరి)

ఆగస్టు 10:—అఖిల భారత కాంగ్రెసు కార్యనిర్వాహకసంఘసభ్యులగు శ్రీ రాజగోపాలాచార్యులగారు, అసెంబ్లీ స్పీకరగు శ్రీ బులుసు సాంబమూర్తిగారు, గోపాలరెడ్డిగారు, రామనాథన్‌గారు, పళ్లంరాజుగారు, రంగయ్యనాయుడుగారు, కళా వెంకట్రావుగారు యీ మధ్యాహ్నము 12గంటలకు కొత్తపాడునుండి బయలుదేరి వేళంగిలో స్వాగతమిచ్చుకొని 2½ గంటలకు రామచంద్రపురం చేరుకొన్నారు. తిలకు పురమందిరములో కాంగ్రెసు సంఘంవారు ఏర్పరచిన 2000 మంది సభికులు రామచంద్రపురం పంచాయతి బోర్డువారు, రామచంద్రపురం కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకువారు యిచ్చిన స్వాగతపత్రము లందుకొని శ్రీ రాజగోపాలాచార్యులగారు ప్రస్తుత పరిస్థితులనుగూర్చి ఉపన్యసించారు. వారు మాట్లాడుతూ "నేను ఈ గ్రామము రావటము యిదే ప్రథమము. నేను తెలుగులో సమర్థముగా మాట్లాడగలనని కాని మాట్లాడలేను. అందుచేత యింకొకరి సహాయముతో మాట్లాడవలసి వచ్చింది. ఇప్పుడు దేశములో ఉన్న పరిస్థితులు మీకు తెలుసు ననుకొంటున్నాను. బ్రిటిషుప్రభుత్వము యిప్పుడు యుద్ధములో చిక్కుకొని హిందూదేశముయొక్క సహాయము కోరుతోంది. అక్కడికక్కడ తిండికి లేనివారు పొట్టకూటికై సైన్యములో చేరడానికి అవకాశమున్నది. కాని దేశీయులంతా యుద్ధములో పాల్గొనడానికి యింకా ఒప్పుకోలేదు. ఈ సమయంలో కాంగ్రెసుకు బ్రిటిషుప్రభుత్వానికి యింతవరకు సమాధానంకుదరలేదు. హిందూదేశముయొక్క సహాయము కావలెనంటే హిందూదేశమునకు స్వాతంత్ర్యం ఉంటే గాని యదు దానికి సాయపడదని కాంగ్రెసు చెబుతోంది. బ్రిటిషుప్రభుత్వము హిందూదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యము నిచ్చుటకు నిరాకరిస్తోంది. సంపూర్ణస్వాతంత్ర్యముకంటె తక్కువ పుచ్చుకొనుటకు కాంగ్రెసు నిరాకరిస్తోంది.)

ఈ యుద్ధమునుగూర్చి మేము మంత్రిపదవులను విడలుకొని వచ్చాము. స్వాతంత్ర్యము వస్తుందనేదాకా మంత్రిపదవులు పుచ్చుకోదలచుకోలేదు. ఈ విషయమై ప్రజాభిప్రాయము తెలుసుకొనుటకు, ప్రజలు బ్రిటిషు ప్రభుత్వముతో ఉన్నారా, కాంగ్రెసుతో ఉన్నారా అనే విషయము తెలుసుకొనుటకే వచ్చాను స్వాతంత్ర్యము ఇచ్చేవరకు పోట్లాడవలెనని మీకోరికకూడా చెప్పారు. కాంగ్రెసుతో ఉన్నామని చెప్పారు. కాని దీనికొరకు మనము చాల త్యాగము, కృషి చేయాలి. ఈ దేశము మనది, మన దేశమునకు స్వాతంత్ర్యం కావాలి అనే కోరిక దేశమంతా అవరించిపోవాలి. బ్రిటిషువారు స్వాతంత్ర్యము యివ్వకుండా ఉండలేని స్థితిలో పెట్టాలి పాము చంపడము తేలికగాని, చీమలపుట్టలో జేరెట్టడము కష్టము. ఆబాధ భరించలేము. చీమలు పెట్టినపుట్టలోకి పాము చీమలయొక్క అశక్తతచేత ప్రవేశిస్తుంది. ఆ పుట్టలోకి 'చీమలు పుట్టమాది యితరులకు అవకాశము లేదు అనుకుంటే పాము ప్రవేశించలేదు. చీమలకున్న కట్టుబాటు, సహనము, అన్యోన్య సహాయము, తీరిక లేని పరిశ్రమ మనము ఉండాలి. ఆశక్తిని మనము అలవరచుకోవాలి. మహాత్ముడు ఈ రోజున కోరేది అదే. కాంగ్రెసుయొక్క కృషి అదే. అప్పుడు బ్రిటిషుప్రభుత్వము హిట్లరును జయించినా, మనలను జయించలేదు.

గాంధిగారు కాంగ్రెసును వదలివేశారా అనే ప్రశ్న వేశారు. గాంధిగారు కాంగ్రెసును వదలిపెట్టలేదు, కాంగ్రెసు గాంధిగారిని వదలిపెట్టలేదు. కాంగ్రెసుకు గాంధిగారు ఎప్పుడూ గురువులు. వారి ఆశీర్వచన, సలహా లేనిదే కాంగ్రెసు యేమీ చేయదు. కొబ్బరితోటలో మండే కొబ్బరికాయలు దొంగిలించుటకు పోతూ ఉంటే ఆ దొంగను అడ్డుపెట్టని ప్రేమ కలిగి, త్యాగముకలిగి ప్రేమతో ఆతనిబుద్ధిని మార్చుమంటారు గాంధిగారు. అట్టిదొంగను అడ్డుపెట్టకుంటా, శిక్షించకుండా ప్రేమ చూపగలశక్తి సామాన్యజనములో లేదని మేము అన్నాము. దేశరక్షణకు సైన్యము అక్కరలేదని వారంటారు. లేకుండా ప్రస్తుత పరిస్థితులలో వీలులేదని మేమంటాము. సిద్ధాంతములో లేదా ఉన్నది. కాబట్టి యెవరికృషి వారు చేద్దామని మహాత్ముడన్నాడు. అంతేకాని తాను కాంగ్రెసుతో విరోధపడతాననిగాని, దేశంలేరము లేచిపోతాననిగాని ఆయన అనలేదు. వసిష్ఠులు, విశ్వామిత్రులు సర్వశక్తిసంపన్నులైనా రాక్షస సంహారము రామలక్ష్మణులచేతే చేయించారు. మహాత్ముడు వసిష్ఠస్థానములో ఉన్నారు. కాంగ్రెసు రామలక్ష్మణులస్థానములో ఉన్నది. దేశమునే సింహయొక్క పంథీనతను పోగొట్టుటకే మరల కాంగ్రెసు అరణ్యవాసము చేస్తుంది. కాంగ్రెసు సర్వశక్తిసంపన్నగా చేయుమని నా కోరిక." అని చెప్పారు.

సభానంతరము రాజగోపాలాచార్యులుగారు వారితో వచ్చినవారు రామచంద్రపురం కో-ఆపరేటివు బ్యాంకులో కాఫీ పుచ్చుకొని దుళ్ల గ్రామముమీదుగా రాజమండ్రి వెళ్లారు.

గుంటూరు పురపాలక సంఘము

పరిపాలనానివేదిక అంగీకరింపబడుట

గుంటూరు, ఆగస్టు 7:—నిన్న సాయంత్రం గుంటూరు పురపాలకసంఘ సమావేశము శ్రీ తెల్లాప్రగడ బాలయ్యగారి అధ్యక్షతక్రింద జరిగెను. పరిపాలననివేదిక కొలది మార్పులతో అంగీకరించబడెను. అధ్యక్షులైన తెల్లాప్రగడ బాలయ్యగారు గత సంవత్సరములో పట్టణమునకు చేసినసేవను కొనియాడుచూ ఒక తీర్మానము తేబడెను. అప్పుడు జాలయ్యగారు వారి స్థానమును ఖాళీచేసిరి. వడ్డారి వెంకటప్పయ్యనాయుడుగారు లంకరించి తీర్మానమును యేకగ్రీవముగా ఆమోదించిరి. తరవాత జాలయ్యగారు పురపాలకసంఘ కమీషనరుగారైన కొత్త రామకృష్ణయ్యచౌదరీగారు, గతసంవత్సరములో పురపాలకసంఘమునకు చేసినసేవా కొరకునకును, పట్టణమునకుచేసిన అభివృద్ధిని కొనియాడుచూ వారికి వెంటనే డిప్యూటీకలెక్టరు గ్రేడు ఇప్పించమని సిఫారసుచేయుచూ ఒక తీర్మానమును ప్రవేశపెట్టిరి. అదేవిధముగ మునిసిపాలిటీ ఇంజనీరుగారైన కె. సుబ్బారావుగారిని కొనియాడుచూ వారిఉద్యోగమును ఖాయముచేయుమని ప్రభుత్వమునకు సిఫారసుచేయుమనుచు ఒక తీర్మానమును కూడ ఉపపాదించిరి. ఈ రెండు తీర్మానములమీద అనేకమంది సభ్యులుమాట్లాడిన తర్వాత తీర్మానము యేకగ్రీవముగా అంగీకరించబడెను.

ఆరోగ్యశాఖవిషయములో గత సంవత్సరము సిబ్బందిని, పరికరములను వెనుకటికన్న ఎక్కువ చేసినను పిల్లలచావులు అభివృద్ధిలో నున్నందులకు విచారమును తెల్పుచూ తీర్మానమును వ్యాసుచేరి.

హెల్తు ఆఫీసరుగారు పరిపాలననివేదికలో వారి రిమార్కులు వ్రాయుచూ అందు తాను వొకటి వ్రాయుట అది అమలులో వెంటనే పెట్టకుండ కమీషనరుగారు చేయుట ఇట్లు సంభవించుట చేత పరిపాలన కొంతవరకు స్తంభించినదనియూ, హెల్తుచట్టములోని అన్ని శిక్షణలు అమలులోనికి వెంటనేవచ్చునట్లు చేయవలెననియు వ్రాసిరి.

ఈ రిమార్కులనుగురించి పురపాలకసంఘమువారు పూర్తి అసమ్మతిని తెల్పుచూ, కమీషనరుగారియడల హెల్తుఆఫీసరుగారుచేసిన నింద్యారోపణలు అసత్యములనియు, వాటిని వెంటనే పరిపాలననివేదికలోనుంచి ఉపసంహరించుకొనమని ప్రభుత్వమువారు హెల్తు ఆఫీసరుగారికి ఉత్తర్వులొసంగవలెనని కోరుచూ తీర్మానించిరి.

హెల్తుచట్టము వచ్చినతర్వాత హెల్తు సిబ్బందిమీద ప్రజాప్రతినిధులైన పురపాలకసంఘసభ్యులకు అధికారము లేకపోవుటచే పట్టణ పారిశుద్ధ్యము కాని, ఆరోగ్యవిషయము గాని వెనకటికంటె క్షీణించెననియు, పురపాలకసంఘము హెల్తు డిపార్టుమెంటుకు కావలసిన డబ్బు సప్లయిచేయుటకన్న వారిమీద అధికారము లేకుండునట్టి స్థితిలోనుండుట న్యాయము కాదనియు, వెంటనే హెల్తుచట్టములోనుంచి 14 వ శెక్షనును తొలిగించి మునిసిపల్ ఆక్టు 73, 75 శెక్షనులక్రింద కమీషనరుగారికి సర్వాధికార మొసంగిన పరిపాలన చక్కగా జరుగగలదని తెలియచేయుచూ తీర్మానించబడెను.

(స్వ. వి.)

వేదపండితులకు సమ్మానం

బ్రహ్మశ్రీ ఆర్యసోమయాజుల పార్వతీశ్వరధానులవారు విజయనగరము మహారాజావారి సంస్కృతకళాశాలలో యజుర్వేదాధ్యాపకులుగ చాలకాలము ఉండి గత మాసమున తమ అధ్యాపక పదవినుండి విశ్రాంతిని గైకొనిరి. వీరు సలక్షణ ఘనాంత స్వాధ్యాయవేత్తలు. చక్కని సంస్కృత సాహిత్యము కలిగినవారు. వేదమునకు సంబంధించిన శిష్టగ్రంథములు ప్రాతిశాఖ్య, త్రిభాష్యములు పఠించిరి. ఓపికతో శిష్యులకు వేదమును చెప్పుటలో శ్రద్ధ కలిగి అభిమానము చూపువారు.

సంస్కృతకళాశాలాపండితులు, విద్యార్థులు, శిష్యులు, అభిమానము కలిగినవారును 31-7-1940 లేదీని బ్రహ్మశ్రీ అవధానులవారికి సమ్మాన మహోత్సవము జరిపిరి. సమ్మానోత్సవదినమున ఉదయము శ్రీ అవధానులవారి యింటియెదుట శిష్యులు గురుపూజ యొనర్చిరి. సాయంసమయమున సంస్కృతకళాశాలలో బ్రహ్మశ్రీ అవధానులవారి సమ్మాన మహోత్సవము రావుబహదూరు అవసరాల జగన్నాథరావుపంతులు బి. ఎ. బి. ఎల్. విజయనగరము సంస్థానము మేనేజరుగారి యధ్యక్షతను జరిగినది. సంస్కృతభాషలో శ్రీ అవధానులవారికి అభినందనపత్రమును పట్టుసంచిలో యుంచి సమర్పించిరి. సువర్ణపుష్పములు, పటకముగూడి యున్న ప్రవాళమాలయు, వెండిపళ్లెమును సమ్మానమొనర్చిరి. శ్రీ అవధానులవారు బాల్యమునుండి ఈకళాశాలలో యజుర్వేదము నభ్యసించి పండితులై ఈసంస్థానమునే యధ్యాపకులుగ పనియొనర్చినందున వారిచిత్రపటమును సంస్కృతకళాశాలలో యుంచులకు నిశ్చయించిరి. బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయ కళాప్రపూర్ణ తాతా సుబ్బారాయశాస్త్రిగారు శ్రీ అవధానులవారి జీవితమును తెలియజేయుచూ, శ్రీ అవధానులవారి చిత్రపటమును బహూకృతి మొనర్చిరి. సంగీతకళాశాలాపండితులచే వీణాగానము జరిగెను. అనందముగ మహోత్సవము జరిగినది.

(ఇ. వి.)

వినయాశ్రమంలో గాంధిజయంతికార్యక్రమం

శ్రీ సీతారామశాస్త్రిగారి విజ్ఞప్తి

తెనుగుపల్లి:— శ్రీ మహాత్మాగాంధిజీ యొక్క 72 వ జన్మదిన జయంతి సందర్భమున ఆశ్రమములో ది 24-7-40 మొదలు 2-10-40 వరకు నూలువడుకుట కొనుకలు వసూలుచేయుట జరుపబడును. చుట్టుపున్న గ్రామాదులలో గూడా వడికించుట కొనుకలు వసూలు చేయుదురు. ఈ సంవత్సరములో 71 లక్ష గజములు లియారుచేయించుటకు ప్రయత్నించుచున్నట్లును యిందు నుగురించి కృష్ణాశ్రమమువారు నూలు వడుకు ప్రదర్శనములు జరుపుచున్నారనియు ఆశ్రమమువారు కావూరులో గాట్నము వడుకు ప్రదర్శనములు జరిపిరనియు 71-వ జయంతి సందర్భమున వసూలువచ్చిన రూ 380 లకుగాను హరిజన వాడలో భజనమందిరము కట్టించుటకు రూ150 లను మిగతాదానిలో 82 రాట్నములుకొని బోడపాడు, శింగుపాలెం, కావూరు, సర్లపల్లి, యింటూరు, గూడవల్లి పల్లెకోనగ్రామాదులలో దీన హరిజనులకు పంచబడెను. గుంటూరు జిలా కోపరేటివు డిప్యూటీ రిజిస్ట్రారుగారి ద్వారా 16 రాట్నములు పంచబడెనని యు యీ జయంతి వుత్సవములు హిందూదేశమంతా జరుపవలయునని శ్రీనారాయణ గాంధిగారు ఆదేశించిరనియు జూలై 21 వ తేది హరిజన పత్రికలో యీపనికి సమ్మతించినట్లు మహాత్మా జి. వ్రాసినారనియు శ్రీనారాయణదాసు గాంధిగారు నిరుడు 71 లక్ష గజములు వసూలు అవునని అంచనా. 4 కోట్ల గజములు అయినదనియు నిరుడు ఆశ్రమము వారు 35 లక్షల గజములు పంపిరనియు యీ 72 జయంతికి అందగు కొనుకలు నూలువడికి యిచ్చుట సహాయము చేయవలెనని శ్రీసర్దార్ శాస్త్రిగారు ప్రకటించుచున్నారు.

(స్వ. వి)

యుద్ధసహాయము

శ్రీ వెంకటగిరి మహారాజాగారి విజ్ఞప్తి

వెంకటగిరి, ఆగస్టు 9:—శ్రీ వెంకటగిరిలో నిన్న జరిగిన యుద్ధనిధి సభాసమావేశమున శ్రీ శ్రీ వెంకటగిరి రాజా సాహెబులవారు వెల్లూరుకలెక్టరుగారన్‌దొరగారిని అధ్యక్షస్థానమున కుపపాదించుచు నిట్లు విజ్ఞప్తిచేసిరి.

వెంకటగిరి సంస్థానంపై మీ మంగళ యశోమానముచే తమ బ్రిటిషు సామ్రాజ్యప్రభువగు శ్రీ జార్జి సార్వభౌమునిపై గల రాజభక్తివిశ్వాసముచేతను మనజిల్లాలో బ్రిటిషుసామ్రాజ్య ప్రతినిధి యగు శ్రీ గాన్‌గారి ప్రోత్సాహముచే జరుపబడు ప్రయత్నమునకు మీరు అను సహాయము చేసినందులకు తొలుత మీకు నా కృతజ్ఞత తెలుపుచున్నాను.

ప్రస్తుత మీ యుద్ధ విషయమై నేను విస్తరించి చెప్ప నవసరము లేదు.

ఇప్పుడు మనము చేయదగినవి రెండైయున్నవి.

1. ధర్మమున కెప్పటికిని జయము కల్గవలయునని మనము సదా దైవప్రార్థనము చేయవలయును.

2. మనము బ్రిటిషు సామ్రాజ్యమునకు దన సాహాయ్యము చేయవలయును.

ఇక్కడ్లు ప్రథమమున సంభవించినను ధర్మమే ఎప్పటికయినా విజయము పొందగలదని దృఢవిశ్వాసమును కలిగియుండవలయును. ఇంకను ప్రతి హిందూదేశస్థుడును ప్రభుత్వమువారికి ధర్మోద్ధరణకై ధర్మయుద్ధము చేయుచున్నవారికి తగినట్లు తోడ్పడవలయును. మన కర్తవ్యము మనము నెరవేర్చినచో ఈ దేశపు ఆర్థికస్థితిని వృద్ధిచేయుటకు తగినధికారమును అవకాశమును గల్గుటయే గాక సత్యాసత్య విచక్షణచేయు ప్రపంచపుటామోదమును మెప్పును పొందుటయు, ధర్మోద్ధారకుండగు భగవంతునికృప మనపై గల్గజేయుటయు తటస్థించును.

హిందూ ధర్మప్రకారము ప్రభువునకు సహాయముచేయుట మన విధ్యుక్త ధర్మమై యున్నందున ఆధర్మమును నెరవేర్చు సందర్భమున ఇతర సమస్యల యుక్తాయుక్త విమర్శనలందు వ్యర్థ పుచ్చకూడదు. మనప్రయత్నములకు ఆటంకములు కలుగకూడదు.

ఇట్టి సమయమున శ్రీ సార్వభౌముని ప్రతినిధియగు శ్రీ గాన్‌గారు అగ్రాసనాధిపత్యము వహించుట యుక్తమని వారి నగ్రాసనాధిపత్యమునకు మీ యందరపక్షమున కోరుచున్నాను.

అంతట కలెక్టరుగారు యుద్ధసహాయమునకై విజ్ఞప్తి జేయవలెనని యుపన్యసించిరి.

వందనార్పణముతో సభ ముగింపబడెను.

(ఇ. వి.)

శ్రీ. వేంకట శాస్త్రిగారి జన్మదినోత్సవము

విఖ్యాత విద్వత్కవితా ధురంధరులును, కళాప్రపూర్ణులును, శతావధానులు నగు బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారి డెబ్బదియవ జన్మదినోత్సవమును రాజమహేంద్రవరమున, అచ్చటి పెద్దలు వదాన్యులు జనుప నిశ్చయించి ఆహ్వాన సంఘ మేర్పడి తగు సన్నాహములు జరిగించుచుండు నెంతయు సంతోషమ్యము. వీరి షష్టిపూర్తి యుత్సవ సందర్భమున శ్రీ తిరుపతి వేంకటకవుల రచనల నన్నియు రి సంపుటములుగ ప్రచురించబడి సార్థకత గాంచెను. ఈజన్మదినోత్సవ జ్ఞాపకార్థముగ, వీరి రిటీవల ప్రతికాదులందు ప్రచురించుచున్న వ్యాసములును, చేసిన ఉపన్యాసములును,విమర్శనలును సంపుటరూపమున ప్రకటింపబడినచో, భామకును, కవిత్వమునకును ఎంత యేని యుపకరించ గలవనుట నిస్సంశయము. ఈ సూచనలను ఆహ్వానసంఘమువా రామోదించి ఆ సంపుటమును వెలువరించినచో, ఆంధ్రభాషా సాహిత్య వికాసమునకు దోహదమై కవికీర్తి చిరస్మరణీయము కాగలదని యాశించు చున్నాను.

కొత్తపల్లి వేంకటరామ . లక్ష్మీనారాయణశర్మ,
ఆంధ్ర వాఙ్మయ సేవాసమితి.

డిఫెన్సుఆక్టుక్రింద కేసులు

నిందితులు నిర్దోషులమనుట

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఆగస్టు 8:—ఏలూరు పట్టణ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ దండుపాటి మాణిక్యాలరావుగారిపై డిఫెన్సు ఆఫ్ యిండియా చట్టముక్రింద మోపబడిన కేసునందు, ఈనెల 5, 7 తేదీలలో ఏలూరు సబ్‌డివిజనలు మేజస్ట్రేటుగారిఎదుట వారి తిరుపతి మకౌములో విచారణ ప్రారంభమై కొంతవరకూ జరిగెను. 5 వ తేదీని ఏలూరు పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు మస్తాన్ సాహెబుగారు విచారింపబడిరి. వారు తమసాక్ష్యమునందు, 18 వ తేదీంత్రి పోలీసువారు కడుపు రాములు అనువారి నరెస్టు చేయగా వారివద్ద ఆక్షేపణీయమగు కరపత్రములు దొరకెనియు, మాణిక్యాలరావు, రాములు గార్లు జోస్తిగా తిరుగుచుండుటచే, ఈ నిందితుని యం దనుమానంకలిగి 19 తేదీ ఉదయం వారి సైకిలుపాపు సోదాచేయగా అందు పెనుకగడలో ఆంధ్రపత్రికల కట్టనడుమ ఆక్షేపణీయమగు కరపత్రములుకట్ట దొరకినదనియూ,అందువలన డిఫెన్సు రూల్సు 39 (6) శెక్షనుక్రింద చేరమొనరించెననియూ చెప్పిరి. తరువాత సోదాసాక్ష్యవర్తులలో నొకరైనమ. గోపాలరావుగారు విచారింపబడిరి. దానిపై మేజస్ట్రేటుగారు మాణిక్యాలరావుగారిని పైశెక్షనుక్రింద చార్జీచేసిరి.

మాణిక్యాలరావుగారు, తనవాగ్మూలమందు తనకూ దొరకిన కరపత్రములకూ ఎట్టి సంబంధ మూలేదనియు, నే నింతవరకూ ప్రభుత్వమునకు వ్యతిరేకమైన పనులేవియూ చేయలేదనియూ, ఉత్తరసాక్ష్యము కలదనియూ చెప్పినమీదట మిగిలిన విచారణ 15-వ తేదీకి వాయిదా వేసిరి.

కడుపు రాములుగారి కేసువిచారణ

కడుపు రాములుగారి కేసువిచారణగూడ పై మేజస్ట్రేటుగారే, తిరుపతి మకౌమునందు విచారించిరి.

ఈ కేసులో మొదట సి. ఐ. డి. కానిస్టేబిలు ఎస్. శ్రీరాములుగారు సాక్ష్యమిచ్చుచూ, నిందితుడు 18 తేదీ రాత్రి రెండవఆట సినీమా యైనపిమ్మట త్రోవలో ఒక రుకోణంవై పునకు వెళ్లుచుండగా అనుమానముతగిలి, ఆపి పరీక్షించితివనియూ, అపుడతనిదగ్గరున్న సంచిలో, డిఫెన్సుచట్టముక్రింద ఆక్షేపణీయకరమగు కరపత్రములు, పోస్టర్లు దొరికెనియూ, అంతనతని అరెస్టుచేసితినియూ చెప్పిరి

ఆపమయంమందు వ్రాసిన మధ్యవర్తులకిపోర్టునందు సంతకముచేసిన మరొక సాక్షికూడ తరువాత విచారింపబడెను.

దీనిపై మేజస్ట్రేటుగారు రాములుగారిని డిఫెన్సురూల్సు 38 (1) ఏ. సి. క్రింద ఛార్జీ చేసిరి.

రాములుగారు తన వాగ్మూలమందు 18 జూలై రాత్రి తాను, భార్య, చెల్లెలు సినీమా రెండవ ఆటకు వెళ్లి తిరిగి వచ్చుచుంటిమనియూ, వెళ్లునపుడు గాని వచ్చునపుడు గాని తనవద్ద సంచి ఏమీలేదనియూ, ఇంతలో ఎవరో వెనుకగావచ్చి తనచేతిని పట్టుకొని 'వదులు' 'వదులు' అని కేకలు వేసినాడనిన్నీ తాను వెనుకకు చూడగా, పోలీసు హెడ్ కాన్‌స్టేబిలు, ఈ సంచి నా వద్ద ఉన్నది. ఇందులో ఏమున్నదని అడిగినారనిన్నీ, తరువాత తన్ను అరెస్టు చేసినారనీ, తనకూ కమ్యూనిస్టుపార్టీకే ఏమీ సంబంధంలేదనీ, తా నెన్నడూ శాసనోల్లంఘనం చేయలేదనీ, తాను మాయాలు నేతపనివాడననిన్నీ ఉత్తరసాక్ష్యము విచారించుకొందుననీ చెప్పిరి.

కేసు మిగిలిన విచారణకొరకు 15 వ తేదీకి వాయిదావేయబడెను. ఈ కేసులో నిందితులతరపున శ్రీ పాకల రామారావునాయుడుగారు పనిచేయుచున్నారు.

ఆదోని అద్వైత ప్రబోధక సంఘం

ఆదోని, ఆగస్టు 9:—బళ్లారి పురపాలక ఉన్నతి పాఠశాల మాజీ సంస్కృతపండితులు శ్రీ కే. వెంకట్రామ శాస్త్రిగారిని బొంబాయిరాజధానిలో అమల్నేరు వేదాంతసంస్థతు పరిశోధన పండితునిగా నియమించి గౌరవించినందుకు ఆదోని అద్వైత ప్రబోధక సంఘము శ్రీ శాస్త్రిగారిని అభినందించుచూ తీర్మానము జేసెను. (ఇ. వి)

కృష్ణాజిల్లాబోర్డునిర్వహణం

ఉపాధ్యాయులు ట్రాన్స్‌ఫరులు

తిరువూరు, ఆగస్టు 10:—తిరువూరు హైస్కూలులోనున్న శ్రీ కొమర్తి సూర్యనారాయణగారిని ట్రాన్స్‌ఫర్ చేయగా వారు 12-7-40 యిక్కడ నుండి వెళ్లియున్నారు. వారిస్థానములో యం. వి. కృష్ణయ్యగారిని నియమించారు. వారువచ్చి రెండు వారాలైనా కొకముందేవారిని ట్రాన్స్‌ఫర్‌చేసి వారిస్థానములో సి. రత్తయ్యగారిని నియమించారు. వారువచ్చి మూడుమాసాలు పని చేసారో లేదో వారిని ట్రాన్స్‌ఫర్‌చేసి వారిస్థానే పి. కోదండరామయ్యగారిని నియమించారు. వారు వచ్చి చేరకముందే యస్. రామయ్యగారిని నియమించారు. వారు యింతవరకు రాలేదు యిక యిట్లుండగా, 15-7-40 తో శెక్షన్‌లు లగ్గిన వని యిచ్చుటవన్న యేసురత్నంగారిని 16-7-40 నుండి వుద్యోగం నుండి తొలగించినట్లుగా 20-7-40 వారికి అందేలాగున ఆర్డర్లుపంపి వారి స్థానే యస్. సుందరరామయ్యగారిని నియమించారు. తరువాత చేసిన రెండోరోజునే వారిని ట్రాన్స్‌ఫర్ చేసి గుంటూరు కె. రామారావుగారిని నియమించారు. వారువచ్చి వార్జీ పుచ్చుకొనవేలేదు. యిట్లాగా తిరిగి యం. సుందరరామయ్యగారిని తిరిగి యిచ్చుటకు వేసారు. యీ విధముగా ట్రాన్స్‌ఫర్స్‌చేయుటంవలన అయ్యే టి. ఏ.ల దండగతో విద్యార్థులకు సంబంధము లేకపోయినా తమకు పరిగా పాఠములు జరుగుటలేదని విద్యార్థులలో ఆందోళన చాలా జాస్తీగానున్నది. ఈ ట్రాన్స్‌ఫర్లు ప్రజలలో చాల అసంతృప్తిని కలగజేసినవి.

(స్వ. వి)

పాఠశాల తనిఖీ

బెజవాడ, ఆగస్టు 9:—బెజవాడలోని కన్యకాపరమేశ్వరి విస్సంకోట్టి వెంకటరత్నంహిందూహైస్కూలుయొక్క ప్రాంచిస్కూలు గవర్నరుపేటలో గలదు. మునిసిపల్ ప్రాంచిస్కూలన్నూ గలదు. ఇప్పుడు హిందూ ప్రాంచిస్కూలువారు గాంధివనరం సత్యనారాయణపురం ప్రజల సౌకర్యార్థం గాంధివనరంలో శ్రీ దుర్గాకళామందిరమునకు ఎదురుగావున్న డాబాలోనికి మార్చిరి. (సని)



చిగుళ్లనుండి రక్తం వెడలుటవలన

పయోరియా రావచ్చును!

మీ దంతములను కాపాడుకొనుటకు ఫర్హాన్సు

మీదంతములను దీర్ఘకాలముంచుకొనుడు! భయంకరమగుపయోరియా, సూచికమగు చిగుళ్లనుండి వచ్చుచు రక్తమును అరికట్టుటకు చాల సులభమైన మార్గము గలదు. పలువురు వైద్యులచే నుపయోగించబడు డాక్టర్ ఆర్. జె. ఫర్హానుచే తయారు చేయబడిన ప్రత్యేక తిమ్మిరి పేస్టును చిగుళ్లపై రుద్దుము. మీ దంత వైద్యునాలోచించి వాని సలహా పొందుడు. ఫర్హాన్సును నిత్యముపయోగించుడు. దంతములు ప్రకాశించి, చిగుళ్లు ఆరోగ్యముగనుండును. ఫర్హాన్సు రెండుపనులుచేసి ద్విగుణీకృత ఫలితము లొసంగును.

ఫర్హాన్సు వాడిన కొద్దీ పయోరియా రాను మిరిపదార్థంగలదు

40F1

"BRUSH YOUR TEETH NOW WITH FORHAN'S"

ఆ జూరీ



భారతీయ చిత్రాల్లో అతి ఆకర్షణీయమైన తార ఇలా అంటున్నది:
"నా ఏకైక సబ్బు పామాలివ్ ముఖవర్ఛస్సునకు, స్నానమునకు ఆదర్శప్రాయమైనది."

Auzuree

దేహసౌందర్యము కావలెనన్న 20,137 మంది ప్రఖ్యాత సౌందర్య నిపుణులు తెల్పు పని చేయుము. ప్రతిదినము పామాలివ్ సబ్బును ముఖమునకు, స్నానమునకు వాడుము.

ఈదేశపు శీతోష్ణస్థితికి మిక్కిలి అనుకూలమైన పామాలివ్ సబ్బు యుగయుగాలనుండి సౌందర్యదాయకము లని వన్నెకెక్కిన ఆలివ్, పామ్ నూనెల శాస్త్రయుక్త, రహస్య సమ్మేళనమువల్ల తయారైనది. దీని నురుగుందువల్లనే మిగుల శ్రేష్ఠమైనది. చర్మము లోపలిభాగము లోనికి ప్రవేశించి, పుష్టిపరచి, దేహమునకు యౌవనారోగ్య సౌందర్యములనొసంగును.

పామాలివ్ పరిశుద్ధమైనది. జంతువులకొవ్వు కలియనిది. ఈనాడే దానిని వాడి మీ దేహమును సుందరముగావించుకొనుడు.

పెద్ద బిళ్ల 3 అణాలు.
చిన్న బిళ్ల 1 అణా.



ఆజూరీ బట్టనుచున్నది: "పెండ్రుకలను మృదువుగను, శోభాయమానముగను ఉంచగల రహస్యము కన్గొంటిని. అదే 'పామాలివ్' షాంపూ'. ఆలివ్ తైలముతో తగురీతనుటచే వెండ్రుకలను సుస్థిరపరచి, సువాసన గొసంగును.

PALMOLIVE SHAMPOO

జాతీయప్రభుత్వనిర్మాణం

వైస్రాయి స్టేటుమెంటు వైపరీత్యం

శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారి ప్రసంగం

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, ఆగస్టు 12:—

"వైస్రాయి స్టేటుమెంటు నాకెంతమాత్రము సంతృప్తి కల్గింపలేదు. సంతృప్తి కల్గింపకపోవుటయేగాక నన్నాగ్రహోదేశపరవశునిగ జేయుచున్నది. మీ అందరి మనస్సులందు కూడ అదే భావ ముదయింప జేయవలెననియే నే డిచటకు వచ్చితిని."

భారత రాజకీయముల గురించి వైస్రాయిగారి మధ్య గావించిన స్టేటుమెంటుపై మాట్లాడుచు, శ్రీమాన్ సి. రాజగోపాలాచార్యులుగారు, పై విధముగా ఏలూరునందు నిన్న సాయంకాలం జరిగిన బహిరంగసభయందు నుడివిరి.

శ్రీ రాజగోపాలాచార్యులు గారు, శ్రీ బె. గోపాలరెడ్డి, శ్రీ ఎస్. రామనాథన్, శ్రీ కళావంకట్రావుగార్లతో కలసి నిన్న మధ్యాహ్నం 4 గం. భీమవరం నుండి యిటకు వచ్చియుండిరి. వారిని శ్రీయుతులు దం. నారాయణరాజు, మాగంటి బాపినీడు, డా॥ మూల్పూరి రంగయ్య, చుండూరి రత్నమ్మ, పెూతే నారాయణరావు, గంధం అమ్మన్నరాజాగార్లు మొన్నగువారు స్టేషనువద్ద స్వాగతమొసంగి తీసికొని వచ్చిరి. సాయంకాలం 6 గం. హిందూయువజనసంఘ భవనమందు బహిరంగసభ జరిగెను. సభయందు శ్రీ రాజగోపాలాచార్యులుగారికి ప. గోదావరి జిల్లాబోర్డు తరపున బోర్డు అధ్యక్షులు శ్రీ డాక్టరు మూల్పూరి రంగయ్యగారిచేతనూ, ఏలూరు పురపాలకసంఘం తరపున సంఘాధ్యక్షురాలు శ్రీమతి చుండూరి రత్నమ్మగారిచేతను స్వాగతపత్రములు చదువబడెను.

జాతీయప్రభుత్వమునకు, ఎగ్జిక్యూటివు కౌన్సిలుకూ చాలా భేదమున్నది

శ్రీ రాజగోపాలాచారిగారు సుమారు 1-30 గంటలకాలము ముపన్యసింపగా శ్రీ కళా వెంకట్రావుగారు తెలుగున తర్జుమాచేసిరి. వారీక్రింది విషయములను నుడివిరి.

"కాంగ్రెసువారు జాతీయప్రభుత్వము కోరగా వైస్రాయిగారు విస్తరింపబడిన ఎగ్జిక్యూటివు కౌన్సిలు మాత్రమిచ్చెదనన్నారు. ఈ రెండింటికిని హస్తిమశకాంతర మున్నది. జాతీయ ప్రభుత్వము, కేంద్ర శాసనసభయందలి ఎన్నుకొనబడిన సభ్యులకు బాధ్యత వహించును. ఎగ్జిక్యూటివు కౌన్సిలన్నదో, వైస్రాయిగారికి మాత్రమే బాధ్యత వహించును. జాతీయప్రభుత్వము అనతికాలములో దేశభక్తి ప్రేరితమై ప్రాణార్పణ గావింప సిద్ధముగానుండు అసంఖ్యాకమగు సేనను నిర్మించి తద్వారా దేశరక్షణకు తగిన బందోబస్తు చేయగలదు. ఎగ్జిక్యూటివు కౌన్సిలన్నదో, ప్రస్తుతం జరుగుచున్నట్లే క్రింది యుద్యోగస్థుల ద్వారా పావుకొర్లకొద్దనుండి డబ్బు వసూలుమాత్రం చేయగలసమర్థం. ఆ ఎగ్జిక్యూటివుకౌన్సిలులో నున్ను నియమింపబడినా సరే అంతకన్న ఎక్కువ చేయలేదు. ఏ దేశరక్షణైనా ఆ దేశస్థుల దేశభక్తిపై ఆధారపడియుండును. నేడు బ్రిటను సంరక్షించుటకు, విమానాలకన్నా ఆ విమానాలలో మరణమును సంతోషముతో ఎదుర్కొనుటకు సిద్ధమైయుండుటకు వెళ్లు ఆంగ్లేయులకుల దేశభక్తియే ముఖ్యము. అటులనే భారతదేశరక్షణకు భారతదేశమందు దేశభక్తుల భారతసేన అవసరము. ఇట్టి సేవను తయారుచేయగల జాతీయప్రభుత్వమును ఏర్పరుచుటకు వైస్రాయిగా రంగీకరింపనిచో వారు దేశరక్షణకు నిజమగు శ్రద్ధ దీక్ష గల్గియున్నారని నేనంగీకరింపను.

నేను ఫెడరల్ మంత్రిపదవి స్వీకరింపను

శ్రీమతి చుండూరి రత్నమ్మగారు తమ స్వాగతమందు నేను ఫెడరల్ ప్రభుత్వమంత్రిగా ఏలూరు రావలయునని కోరిరి. ఈ సందర్భములో నేనొకవిషయము చెప్పదలచితిని. నేనెన్నడునూ, ఫెడరల్ ప్రభుత్వములో పదవి నంగీకరింపను. మీరే యుండవలయునని కోరబడినను కూడ తిరస్కరించెదను. ఈ విషయము అందరూ స్పష్టముగా తెలిసికొనగోరుచున్నాను. దేశ స్వాతంత్ర్యముకొరకు పాటుపడు మాకెవరికిగూడ ఎట్టి పదవి మనస్సులందు లేదు. అట్లుండిన మేము కొనసాగించు ఈయుద్యమము సమూలముగ అంతరించును.

కాంగ్రెసు అహింసావిధానమును వదలలేదు

కాంగ్రెసు అహింసావిధానము వదలినదని నుడువువారిమాటను విశ్వసింపవలదు. పూనా తీర్మానమందు కాంగ్రెసు అవలంబించిన క్రొత్త పద్ధతి ఏమీలేదు. దేశస్వాతంత్ర్యముకొరకు కాంగ్రెసంతవరకూ ఏఅహింసామార్గ మవలంబించుచున్నదో అమార్గమే ముందుగూడ అవలంబించును. ఇక మిగిలినది విదేశములనుండి భారతదేశము నెదుర్కొను దండయాత్రలను, దేశమునందు సంధించు కలహములు మొదలగువాటి నెదుర్కొనవలెనను విషయము. ఈ విషయములలోకూడ అహింసావిధానమే అవలంబించెదనని కాంగ్రెసువారిదివరకన్నదూ ప్రకటించియుండవలేదు. అట్లు ప్రకటించియుండని విషయము మహాత్మాజీకూడ అంగీకరింపనే యుండెను. ఇకముందట్లు ఈసందర్భములలో కూడ అహింసావిధాన మవలంబింపబడునని కాంగ్రెసు ప్రకటింపవలసినదిగా, మహాత్ముడు క్రొత్త కోరియున్నాడు. ఈసలహా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము వారిచే బాగుగా చర్చింపబడి, దాని నంగీకరింప లేమని వారిచే నిశ్చయింపబడెను. ఇదివర కెన్నడూ కాంగ్రెసు రాజ్యపరిపాలనలో, భౌతికబలము విసర్జించెదమని అనియుండలేదు. పోలీసు, కోర్టులు, జైళ్లు లేకుండ రాజ్యమును పరిపాలించుటకు కాంగ్రెసు తెల్పియుండలేదు. కాన ఇందు క్రొత్త ఏమియూ లేదు.

తరువాత శ్రీ రాజగోపాలాచారిగారు ప్రజాభిప్రాయముయొక్క బలమును గూర్చియూ, దేశీయులలో ఐకమత్యముయొక్క ఆవశ్యకతను గురించియూ వివరముగా నుపన్యసించిరి.

కాంగ్రెసువారు కోరిన జాతీయప్రభుత్వము ఏర్పడి, ఆప్రభుత్వము కోరినచో సభికులలో ఎంతమంది సేనలోజేరి దేశసేవకు సిద్ధముగానున్నారో చేతులెత్తవలసినదిగా కోరగా, సభికు లనేకులు లేచినవారిలో దాదాపు అందరూ చేతులెత్తిరి.

శ్రీ రాజగోపాలాచారి ప్రభృతులు నేటి రాత్రి బయలుదేరి బెజవాడకు వెళ్లిరి.

* * *

నిడదవోలుకు నాయకులరాక

ఆగస్టు 12:—నిన్న ఉదయం రాజమహేంద్రవరం ప్యాసంజరులో శ్రీమాన్ సి. రాజగోపాలాచారి, రామనాథన్, బెజవాడ గోపాలరెడ్డి, మాగంటి బాపినీడు, బి. యస్. యన్. మూర్తి, కళావెంకటరావుగార్లును, శ్రీ దండు నారాయణరాజు, గోవిందాచారి, గోపాలరావుగార్లును యిక్కడకు వచ్చారు. కొవ్వూరు తాలూకా కాంగ్రెస్ సంఘంవారును, నిడదవోలు గ్రామకాంగ్రెసు సంఘంవారును, ప॥ గో॥ హరిజనసంఘ కార్యదర్శి తాడిమేటి కుటుంబశాస్త్రిగారును మరి ఇతర పురప్రముఖులు చాలామంది రైలువద్ద పైనాయకులను సందర్శించారు. నిడదవోలు హరిజన హాస్టలు విద్యార్థులు శ్రీ రాజగోపాలాచార్యులుగారికి వినతిపత్రం సమర్పించారు. శ్రీ రాజగోపాలాచార్యులుగారు ప్రస్తుతం ఏమీ చెప్పనన్నారు. శ్రీ రామనాథంగారు ఇప్పుడు అయిరోపాసంగ్రామంవల్ల అక్కడా, ఈ దేశంలోనూ చాలాక్లిష్టపరిస్థితు లేర్పడ్డాయనీ, ఇప్పుడు మన దేశంకూడా చాలా సందిగ్ధస్థితిలో నున్నదనీ, కాబట్టి దేశీయులందరూ చాలా జాగ్రత్తగా కాంగ్రెసువారు ఆదేశించిన నిర్మాణకార్యక్రమం అమలులో పెట్టాలనీ గట్టిగా చెప్పారు. శ్రీ. బి గోపాలరెడ్డిగారు అందరూ అసంఖ్యాకులుగా కాంగ్రెసుసభ్యులుగా జేరాలనీ, తూర్పు గోదావరి జిల్లాలో కాంగ్రెసుసభ్యులను బహుదీక్షతో జేర్చుచున్నారనీ, ఈ జిల్లాలోకూడా బాగాజేర్చవలెననీ హెచ్చరించారు. పైనాయకులందరూ నరసాపురము బండిమీద భీమవరము వెళ్లారు. కొవ్వూరుతాలూకా కాంగ్రెసుసంఘమువారు వచ్చినపెద్దలకు ఉపాహారము లేర్పాటు చేశారు. నాయకులందరూ భీమవరంనుండి 1 గంటబండిమీద తిరిగివచ్చి వెంటనే యేలూరు వెళ్లిపోయారు. (స్వ. వి.)

విద్యార్థులు: రాజకీయములు

పి. ఆర్. కాలేజీలో రాజాజీప్రసంగము

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, ఆగస్టు 11:—

పిఠాపురం రాజావారి కళాశాలలో శ్రీ రాజగోపాలాచారిగారికి ప్రిన్సిపాలు శ్రీ పెద్దాపురామస్వామిగారు విద్యార్థులు స్వాగత మొసంగిరి. శ్రీ బులుసు సాంబమూర్తిగారు, శ్రీ ఎస్. రామనాథన్‌గారు, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సభ నలంకరించిరి.

శ్రీ రామనాథన్ గారు జపానుదేశములో దేవాలయములగురించియు, హిందూసాంప్రదాయమునకు జపాను నాగరికతకు యెట్టి సంబంధము కలదియు స్పష్టీకరించిరి. జపానువారి దేశభక్తిని ఆదర్శముగా తీసుకొని మనము మనదేశ కళ్యాణమునకై పనిచేయవలెనని హెచ్చరించిరి. దేశమునకై ప్రాణముల నర్పించుటకు జపాను దేశస్థులు వెనుదీయరు. అట్లే మృత్యువన్న భయము విడనాడి భారతీయులు కూడ దేశస్వాతంత్ర్యమునకు మహత్తరమైన త్యాగము చేయవలె ననిరి.

శ్రీరామస్వామిగారు శ్రీరామనాథనుగారికి తమ వందనములు తెలియజేసి, శ్రీరాజగోపాలాచారిగారిని మాట్లాడవలసినదిగ కోరిరి.

శ్రీ రాజగోపాలాచారిగారు లేచి మాట్లాడిరి. స్త్రీ పురుషులు కలిసి విద్య నభ్యసించు విషయమై తమకు కొన్ని సందేహములు కలవనిరి. ఈ కాలేజీలో మొత్తము 800) విద్యార్థులలో 330 మంది విద్యార్థినులు పురుషులతో కలిసి విద్య నభ్యసించుట ప్రశంసార్హము. విద్యార్థులు విద్యార్థినులను తమ సోదరీలవలె చూడవలెను. ఈ పాఠ్యాయులు సాహసముతో యిట్టి విద్యాభ్యాసమును కొనసాగించుచుండుట గొప్పవిషయము. వీరందరు ఒకశిక్షణతో పనిజేయవలెను. ఒక కుటుంబమువలె మెలగుచు, ప్రిన్సిపాలుగారిని తండ్రివలె చూచుకొనవలెను. ఈ కాలేజీకి పునాదులు వేయించి ధనసహాయము చేయుచు యాచ్ఛక్తిని వినియోగించుచున్న రాజకుటుంబమువారి నభినందించిరి.

ఈ కాలేజీ అభివృద్ధిచూచినచో దీని నిర్వహణ బోధపడగలదు. దీనినిబట్టి మనము మనదేశ పరిపాలన నిర్వహించగల మనే విషయము నిర్ధారణ యగుచున్నది. అట్లే కాంగ్రెసు మంత్రుల పరిపాలనచెప్పుకొన్నప్పుడుకూడ మనశక్తి వెల్లడియగుచుండును. భారతదేశమును ఉన్నతస్థితికి తీసికొనిరాగలశక్తి మనలో కలదని రుజువయినది అని రాజాజీ నుడివెను.

అల్పసంఖ్యాక సమస్యగురించి చెప్పుచు ఈ కాలేజీలో విద్యార్థినులు బహు అల్పమైన సంఖ్యలో నున్నను, వారి శరీరకముగ బలహీనులయినను వారి కన్యాయము బహు సంఖ్యాకులు చేయుచున్నారా? అని రాజాజీ యడిగెను. కాని ఇండియాలో అల్పసంఖ్యాకులు ఎంతమాత్రము బలహీనులు కారనిరి.

విద్యార్థులు—రాజకీయములు

విద్యార్థులు రాజకీయములలో పాల్గొనుట విషయమైనట్లాడుచు రాజాజీయిట్లనెను:—విద్యార్థులను రాజకీయముగ తమపార్టీ కనుగుణముగా త్రిప్పుకొనుట ప్రభుత్వమునకు సరియైన పని కాదు. విద్యార్థులకు విద్య పూర్తియైనదా? వారు చదివే విషయములే పూర్తిగ తెలుసుకొనకపోవు, రాజకీయము వారికెట్లు అవగాహనయగును? వారు కాలేజీ విడిచిపెట్టినతర్వాత వారేమిచేసినను యిబ్బంది లేదు. వారివిద్య పూర్తికానిదే రాజకీయంలో పాల్గొనదమని చెప్పుటలో న్యాయములేదు. వారు శిక్షణ పొందే కాలములో, తిరుగుబాటు యెట్లు చేయగలరు? విషయపరిజ్ఞానము, విషయనిర్ధారణ, క్రమశిక్షణ విద్యార్థులు ముందుగా అలవరచుకొనవలెను. ఒకమాటు ఒకపని చేయవలెను; దానిని సంతృప్తికరముగ నెరవేర్చవలెను. తర్వాత నింకొక పని చేయవచ్చును. ఈ సిద్ధాంతము మరచరానిది.

బ్రిటిషు ప్రభుత్వము భారతదేశమును స్వతంత్రదేశముగా చేయకపోవుట గర్హింపదగిన విషయమనిరి. బ్రిటనువైఖరి నచ్చలేదని భారతదేశస్థులంతా ఐకమత్యముతో ప్రకటించాలి. అక్రమమైన, అశాస్త్రీయమైన, అస్వాభావికమైన, అసత్యమైన ఆ ప్రసంఖ్యాకుల కోర్కెలు రక్షించుటే తమ బాధ్యత యన్నట్లు బ్రిటను చెప్పుచున్నది. ఈ పెత్తందారీకి మీరంగీకరించెదరా? యని రాజాజీ యడిగెను. సభలో నున్నవారందరు అంగీకరించ మనే సూచన తెలియచేయుటకు జేకులెత్తిరి.

బ్రిటిషువారు తమ నాగరికత, సభ్యత ప్రకటించుకొనుచుందురు. కాని వారికి నాగరికత యెక్కడిది. రోమునుంచి వచ్చినది. రోము గ్రీసునుంచి వచ్చినది. భారతదేశము యొక్క నాగరికతకు మించినది ప్రపంచములో ఎచటనులేదు. ప్రపంచములో ఉండే సభ్యతకంతకు మనమే రక్షకులము కావలసియున్నామను విషయము గ్రహించవలెనని రాజీగారు చెప్పిరి. మన ఆసియాఖండమును ఇండియాను గురించి మనము గర్వించవలెను. మనలో మనము తగవులాడరాదు.

ఈప్రపంచములో శాశ్వతమయిన దేదీలేదనియు, రోమను సామ్రాజ్యము ఎట్లు అంతరించెనో, అట్లే బ్రిటిష్‌సామ్రాజ్యమునకు కూడ చిరస్థాయిత్వము లేదనియు, కాబట్టి భారతదేశమునకు స్వాతంత్ర్యము వారు ఇవ్వవలసివచ్చునని యు రాజాజీగారు నమ్మకముతో చెప్పిరి.

హిందూదేశరక్షణ జాతీయప్రభుత్వమే చేయగలదనియు, దేశభక్తిపూరితమైన సైనికులతో దేశమును సంరక్షించ వీలగునని రాజాజీగారు నొక్కివక్కాణించిరి. ఇండియాకు స్వరాజ్యమిచ్చిన నాడు బ్రిటిషువారిప్రతిభ హెచ్చగలదనిరి. కాబట్టి జాతీయప్రభుత్వము వెంటనే కేంద్రములో ఏర్పడుటకు ప్రజలు ఐకమత్యముతో పనిచేయవలెనని హెచ్చరించిరి.

శ్రీ రామస్వామిగారు రాజాజీకి వందనములు తెలియజేసినపిదప సభ ముగిసెను.

* * *

అతిథులకు విందు

మధ్యాహ్నము మద్రాసు మెయిలు కరస్పాండెంటు కపిల గోపాలరావుపంతులుగారు వచ్చిన వారి కందరికిన్నీ గొప్పవిందుచేసిరి. మధ్యాహ్నం కాంగ్రెసు వర్కర్ల సమావేశము ట్రావెలర్సు బంగలాలో జరిగెను. తరువాత కాలేజీ పైస్కూలు చూచివచ్చిరి. ఉదయం ఆంజనాదేవి హరిజన బాలికల హాస్టలున్నూ, పశ్చిమ కృష్ణాజిల్లా హరిజన సేవకసంఘమువారి బాలురవసతి గృహమున్నూ చూడవచ్చిరి. మధ్యాహ్నము బెజవాడలోని ఆంధ్రఫార్మసీయూటికలువర్కుచూచి వచ్చిరి. రాత్రి ఏలూరునుండి రాజాజీగారు, గోపాలరెడ్డిగారు, రామనాథంగారు, వెంకటరావుగార్లు వచ్చిరి. బందరునుండి పట్టాభిసీతారామయ్యగారు వచ్చిరి. స్టేషనులో నీరందరకు కాళేశ్వరరావుగారు మొదలగువారు చాలామంది సన్మానముచేసి పూలమాలలు వేసిరి. (స్వ. వి.)

విమానదాడి రక్షణ

ప్రజలు నడుచుకొను విధము దెలుపు గ్రామాభోను రికార్డులు

సిమ్లా, ఆగస్టు 12:—

విమానదాడి సమయమున ప్రజలు తమను రక్షించుకొనుటకు ఏవిధముగా నడుచుకోవలెనో యనే విషయము దెలుపు గ్రామాభోను రికార్డులు బొంబాయిలో యిపుడు తయారు చేయబడుచున్నవని తెలుస్తున్నది. అవి సిద్ధము కాగానే రాష్ట్రీయులలో సినిమాలందు హోటళ్లందు, రేడియో అంగళ్లయందు వినిపించుటకు రాష్ట్రీయ ఏ. ఆర్. పి. ఆఫీసర్లకు త్వరలో సప్లయిచేయబడును. (ఆ. ప్రె.)

తెనాలి

శ్రీ ప్రకాశంపంతులుగారికి పురపాలకసంఘ సన్మానము

(స్వకీయవిలేఖరి)

ఆగస్టు 11:—ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులును మాజీ రివెన్యూమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు నిన్నమధ్యాహ్నం 4 గంటలకు బెజవాడనుండి తెనాలికివచ్చిరి. రైల్వే స్టేషనువద్ద గుంటూరుజిల్లా కాంగ్రెసుకార్యదర్శి అలపర్తి సుబ్బయ్య, మేనేజరు దళ్వాయి, తెనాలిపట్టణ సంయుక్త కాంగ్రెసు అధ్యక్షులు రావి చినమ్మయ్య, కార్యదర్శి నన్నపనేని వెంకటరావు, రావి సత్యనారాయణచౌదరి, చెయిర్మన్ చింతమనేని బాలయ్య చౌదరి, పోతూరి సుబ్బయ్య చౌదరి, శరణు రామస్వామి చౌదరిగార్లు స్వాగత మొసంగిరి. అచ్చటనుండి మునిసిపల్ రహదారి బంగళాకు విచ్చేసి కొంత విశ్రాంతి గైకొనిరి. శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రి, నేతి వెంకటాచలపతి, మద్దిని వెంకటరంగయ్యగార్లు గుంటూరునుండి వచ్చి శ్రీ కృష్ణాశ్రమంలో తయారగు వస్త్రసమాయమును పంతులుగారికి చూపించిరి. సాయంకాలం 5గంటలకు తెనాలిపురపాలక సంఘంవారు శ్రీ ప్రకాశం పంతులుగారికి స్వాగతమిచ్చుటకు ఏర్పాట్లు గావించిరి. పురజనులు మునిసిపల్ కార్యాలయమునకు పెక్కుమంది విచ్చేసిరి. శ్రీ ప్రకాశంపంతులుగారు మునిసిపల్ కార్యాలయమునకు రాగానే శ్రీరావి సత్యనారాయణచౌదరి (వైర్మన్) గారు పంతులుగారికి పువ్వులు వైచి స్వాగతపత్రమును సమర్పించిరి. పంతులుగారు, పురపాలకసంఘములు ప్రజలు స్వపరిపాలనసాగించుటకు ప్రథమ సోపానములనియు, కవున్సిలర్లందరు తమ తమ వార్డులలోని ప్రజల కష్టనిష్టురములను తెలుసుకొని తగిన సౌకర్యములను గావించుచుండవలెననియు, పార్టీలతో తగవులు పెంచుకొనరాదనియు, ఎన్నికలసందర్భములలో అనేకములను తగవులు కలిగి హిందూ మహమ్మదీయ విద్వేషములకు కారణములు కలిగినవనియు, కాంగ్రెసుగవర్నమెంటు స్థానికసంస్థలలో అనేకములగు పనులు చేయవలసినవి చేయలేక పోయినదనియు, ప్రస్తుతము మంత్రులవద్ద శ్రద్ధగలవారిగానున్నవారు ప్రస్తుత ప్రభుత్వం మునిసిపాలిటీలు జిల్లాబోర్డులలో మాత్రమే కలదనియు, గవర్నమెంటు మనకు లేకపోయినను, మనము, పరిపాలన సాగింపవలెననియు, మన కాంగ్రెసు ప్రభుత్వంత్వరలో రానున్నదనియు నుడివిరి.

తరువాత పట్టణకాంగ్రెసు సంఘంవారి యాజమాన్యమున మునిసిపల్ గాంధీ ఇర్విన్ పార్కునందు బహిరంగసభ ఏర్పాటు చేయబడెను. వేలకొలది ప్రజలు సభకరుదెంచిరి. శ్రీ ప్రకాశం పంతులుగారు మాట్లాడుచు ప్రస్తుతం యే విషయం చెప్పుటకు వీలులేదనియు ప్రజలందరు ఆలిండియా కాంగ్రెసు కార్యకర్తలవారు నిర్ణయించిన కార్యక్రమమును ఆచరించుచుండవలెననియు, కాంగ్రెసు మంత్రులు రాజీనామా లిచ్చినతర్వాత నిర్మాణ కార్యక్రమమును సాగింపవలసినదిగా కాంగ్రెసు ఆదేశించినదనియు ప్రస్తుతం బ్రిటిషువారు ఏర్పరచు రక్షకదళాలు గాని, సైన్యంగాని దేశరక్షణకు సరిపోదనియు, పట్టణములలోను, పల్లెలలోను మన మంతా అన్ని విధాలా సహాయం చేస్తాము, మాకు సంపూర్ణ స్వరాజ్యం యివ్వనంటే ఇంగ్లీషువారికి అటువంటి బుద్ధిపుట్టలేదనియు, అహింసాతత్వం గాంధీగారు చూపిస్తుంటే ఇంగ్లీషువారు తెలుసుకోలేకున్నారనియు, యీ భూమిని ఇంగ్లీషువారు తీసికొనిపోలేరనియు, వాండ్ల మేలుకోసం జాలితో యెంతచెప్పినా వారికి అభిప్రాయం మారలేదనియు, మనలో శక్తివున్నచో పైస్రాయి యిట్టి స్టేటుమెంటు యివ్వగలడా యనియు మనము లాంగిన కొలది బ్రిటిషువారు బిగిసిపోతున్నారనియు, గాంధివంటినాయకుడు మనకున్నాడు. ఆయన విచిత్రవ్యక్తి, ఎప్పుడు ఏమిచేయునో ఎవ్వరికిని తెలియదు. ఉప్పుసత్యాగ్రహంవంటిది మహోద్యమం రానున్నదనియు, మనమందరము నిర్మాణ కార్యక్రమమును అమలులో పెట్టవలెననియు, 7 సంవత్సరములలో హిట్లరు నిర్మాణకార్యక్రమమును సాగించి జయించుచున్నాడనియు, ఎన్నికలుపెట్టినచో తిరిగి కాంగ్రెసువారురారని ప్రభుత్వపక్షీయులు ప్రచారముసాగించుచున్నారనియు, అట్లు ప్రచారము సాగించువారు ఎన్నికలు జరుపుచో, తమాషా, చూడగలరనియు తిరిగి కాంగ్రెసువారె అన్నిస్థానములకు రాగలరనియు, కాంగ్రెసువారు నేల్సుటాక్సుచేయుట స్వరాజ్యమునకే ననియు, పన్ను నిచ్చుటలేనివారికి స్వరాజ్యం లేదనియు, యీనాడు ఇంగ్లండులో ప్రభుత్వంకొరకు ఎంతపన్ను లిచ్చుచున్నారో తెలుసుకొనవలెనియు, ఇంగ్లండులోని ప్రజలు తమ ప్రభుత్వంకొరకు తమ ఆసులిచ్చుటకు తీర్మానించుకున్నారనియు, యుద్ధనిధికిచ్చు ద్రవ్యమునకు, మద్యపాన నిషేధమునకై చేయబడిన నేల్సుటాక్సునకు తేడాలేదా యనియు పైస్రాయి పూనా తీర్మానానుసారం జాతీయ ప్రభుత్వం ఏర్పాటుజేస్తే సంపూర్ణ స్వరాజ్య చట్టం తయారగుననియు, ప్రజలందరు సత్యాగ్రహులుగాజేరి ప్రాథమిక కాంగ్రెసు సభ్యులై నిర్మాణ కార్యక్రమమును సాగింపవలెననియు, మనలో ఎన్ని విభేదములున్నను అన్నిజాతుల వారికి సంపూర్ణమగు హక్కులు గలిగి మనము సుఖ లభింపవలెననియు, ప్రజలకంటికి స్వతంత్రబుద్ధి కలుగవలెననిరి. జయజయధ్వనులతో సభ ముగిసెను. రాత్రి భోజనానంతరం శ్రీ ప్రకాశం పంతులుగారు గుంటూరునకు వెళ్లిరి.

ఆంగ్లదేశముపై శత్రువిమానదాడి

స్వల్పనష్టముమాత్రమే కలుగుట

ప్రభుత్వప్రకటనము

లండను, ఆగస్టు 12:—

విమాన మంత్రివర్గమువారును, దేశరక్షణ మంత్రివర్గమువారును ఈ క్రింది ప్రకటనము గావించుచున్నారు:—

గతరాత్రి శత్రువిమానములు ఆంగ్లదేశమునందలి చాలస్థలములలో బాంబులువేసెను. కాని నష్టము కొద్దిగానే జరిగెను. ఈశాన్యదిక్కున ఒకపట్టణములోను, ఖాళీస్థలములోను అగ్ని కలిగించు బాంబులు వేయబడెను. బాంబులవలన తగులబడిన ప్రదేశములలో అగ్ని త్వరలో ఆర్పబడెను. ఈ ప్రాంతములో విశేషముగా గాయపడినవారు లేరు. 'మిడ్లెండ్సులో అనగా మధ్యప్రదేశములలో బాంబులు గ్రామసీమలలో పడెను. కొన్నియిళ్లకు నష్టము కలిగెను. కొందరికి గాయములు తగిలెను. ఒకరు మరణించిరి. నైరుతిదిక్కున ఒక పట్టణములో రైల్వేస్టేషను దొడ్డిలో బాంబులుపడెను. సిగ్నలు స్థలములో నష్టము జరిగెను. సిగ్నల్ జవానుకు వడలు అదిరెను. ఈ ప్రాంతములో మరియొక బాంబు శత్రువిమానములనుండి తలదాచుకొనుటకు నిర్మింపబడినకట్టడము దగ్గరగా పడెను. అక్కడ కొంతమంది యుండిరి. వారిలో నొక్కడుమాత్రమే తీవ్రముగా గాయపడెను. తూర్పు, ఆగ్నేయదిక్కులలో గ్రామసీమలలో నక్కడక్కడ బాంబులు వేయబడెను. గ్యాసు, విద్యుచ్ఛక్తి సప్లయిచేయు గొట్టములకు కొద్దినష్టము కలిగెను. ఈప్రాంతములలో గాయపడినవా రెవ్వరును లేరు. మన ఫైటర్ విమానములును, ఫిరంగులును శత్రువిమానములమీదికి బారుచేయబడెను. అర్ధరాత్రి దాటిన కొంతకాలమునకు ఒకవిమానము కూల్చబడెను. (రూటర్)

అమెరికా నేవనలుగార్డు

వాషింగ్టను, ఆగస్టు 12:—

పశ్చిమార్ధగోళములో ఎక్కడైనా సరే ఒక సంవత్సరం సేవచేయవలసినదని నేవనలుగార్డును, ఆపైనౌరిజర్వులను ఆజ్ఞాపించుటకు అధ్యక్షునికి అధికారమిచ్చు శాసనమును ప్రతినిధులసభ మిలిటరీ కమిటీ ఆమోదించెను.

శత్రు విమానాశ్రయములపై బాంబులు

బ్రిటిషువిమాన చర్యలు

జర్మనులకు గొప్పనష్టము కలిగించుట

లండను, ఆగస్టు 11:—

విమాన మంత్రివర్గపు ప్రకటనలో ఇట్లున్నది: నిన్న బ్రిటిషుబాంబర్లు పగటిపూటనే హాలెండు, ఫ్రాన్సులలో శత్రుక్రమణలో నున్న అనేక విమానాశ్రయములపై దాడితీసినవి. షిపోల్, క్వెర్కెవిలి (చెర్బర్గు జలవిమానాశ్రయము) వాత్ హేవనులోని హాంగార్లపై నేరుగా బాంబులతగులుట గమనించబడినది. ఫ్లషింగు, డినాల్డు, కేయనులోని విమానాశ్రయములపై బాంబులు వేయబడెను. బాంబులవలన తగులబడిన ప్రదేశములలో అగ్ని త్వరలో ఆర్పబడెను. ఈ ప్రాంతములో విశేషముగా గాయపడినవారు లేరు. 'మిడ్లెండ్సులో అనగా మధ్యప్రదేశములలో బాంబులు గ్రామసీమలలో పడెను. కొన్నియిళ్లకు నష్టము కలిగెను. కొందరికి గాయములు తగిలెను. ఒకరు మరణించిరి. నైరుతిదిక్కున ఒక పట్టణములో రైల్వేస్టేషను దొడ్డిలో బాంబులుపడెను. సిగ్నలు స్థలములో నష్టము జరిగెను. సిగ్నల్ జవానుకు వడలు అదిరెను. ఈ ప్రాంతములో మరియొక బాంబు శత్రువిమానములనుండి తలదాచుకొనుటకు నిర్మింపబడినకట్టడము దగ్గరగా పడెను. అక్కడ కొంతమంది యుండిరి. వారిలో నొక్కడుమాత్రమే తీవ్రముగా గాయపడెను. తూర్పు, ఆగ్నేయదిక్కులలో గ్రామసీమలలో నక్కడక్కడ బాంబులు వేయబడెను. గ్యాసు, విద్యుచ్ఛక్తి సప్లయిచేయు గొట్టములకు కొద్దినష్టము కలిగెను. ఈప్రాంతములలో గాయపడినవా రెవ్వరును లేరు. మన ఫైటర్ విమానములును, ఫిరంగులును శత్రువిమానములమీదికి బారుచేయబడెను. అర్ధరాత్రి దాటిన కొంతకాలమునకు ఒకవిమానము కూల్చబడెను. (రూటర్)

నేటి విమానయుద్ధం

లండను, ఆగస్టు 13:—

నేడుదయం ఇంగ్లాండు ఆగ్నేయతీరమునందు పెద్ద విమానయుద్ధం జరిగినది. విమానాలు పెక్కు మేఘాలకుపైనే దాగొని యుండినను మరఫిరంగుల పటపటలు స్పష్టంగా వినబడుచుండెను. ప్రతి రెండు మూడు నిముసాలకు కెరటములవలె శత్రువిమానాలు వచ్చుచునే యుండెనని యంత్రంద్వారా వింటున్న ఒక ఉద్యోగి తెలిపెను. "ఒకేసారి కొన్నివందల విమానాలు ఆకాశంపై ఎగురుచుండి యుండునని నేను తలంచితిని." అని ఆతడనెను. యుద్ధం కొంతసేపు జరిగెను. (రూటరు)

వ్రాతలో నూతనోద్రేకం కావాలంటే ఈ "జీవితకాలం పూచీగల" పార్కర్ వాక్యుమేటిక్ వాడండి.



ఒకసారి పార్కర్‌యొక్క రచనా సౌలభ్యాన్ని చూచినాక మీకు మిగత కలాలేవి రుచించవు. చాలా ఖరీదైన ఆస్మిరిడియం పాళీ చివర భాగమున నుండుటయే దానిలో నున్న రహస్యము.



ప్రతి వాక్యుమేటిక్ కలం పాళీ చివర ప్రత్యేకమైన 14 క్యా॥ బంగారముండును. మిగతా ఏ పాయింటు లోను లేని ఉత్సాహం కల్గిస్తుంది.



చిరస్మరణీయమైన సమయాల్లో బహూకరించడానికి, పార్కర్ కలము, దానితో తూగు పెన్సిలు కలసిన చక్కని పెట్టెకు మించినది లేదు. ఈ బహూకృతిని గుర్తించుటకు ఆరోక్లిప్పుపైని నీలరత్నమును చూడండి.

ఆరోక్లిప్పు మీద నీలరత్నం గుర్తుగల పార్కర్ కలములు జీవితకాలం పూచీ కలవి.



పూర్తిగా లేలివిన్ సిరా సప్లయి.

Parker VACUMATIC

పట్టుపలె వ్రాయు పైన పాయింటు.

"నీలపు రత్నము గుర్తుగల కలములు బలవంతంగా విరగకొట్టిన లేక యజమాని జీవితకాలం పనిచేయును. ఒకవేళ పెడిపోయినట్లయిన తిప్పాలాభ్యు, ఇవ్వగా చెన్న మున్నగు ఇర్చులకు కొద్ది పైకము మాత్రము తీసుకొని మరమ్మతు చేసి యివ్వబడును.

మంచి వ్యాపారస్థులందరికీ దొరకును.

ప్లు డైమండు కలములు రు 25/-, 31/8- తజలర రకాలు రు 7/- పైన.

ఫ్యాక్టరీ సేల్సు రిప్రెజంటేటివు:— కాజి & సీనా (ఇండియా మిలిటరీ, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, కరాచీ, లాహోరు, మద్రాసు.

గంటల పంచాంగం

శ్రీ విక్రమ సం॥ శ్రావణ శుద్ధ ద్వాదశి
ఆగస్టు 14 బుధవారం

బు॥ ద్వా॥ రా॥ 2-33 మూ॥ వ॥ 10-10 వర్జ్యం వ॥ 8-35 మొ॥ 10-10 వ॥. వ॥ రా॥ 7-57 మొ॥ 9-33 వ॥.

శు॥ త్రయోదశి ఆగస్టు 15 గురువారం

సు॥ త్ర॥ రా॥ 2.15 పూసా॥ వ॥ 10-17 వర్జ్యం సా॥ 6-29 మొ॥ 8-7 వ॥.

ఆంధ్రపత్రిక
1940-వ సం॥ ఆగస్టు నెల 13-వ తేది
మంగళవారము

జిన్నాగారికిని సందేహములు

అ. భా. ముస్లింలీగు అధ్యక్షులగు జిన్నాగారు వైస్రాయిగారితో నిన్న ముప్పావుగంట మాట్లాడినపిదప "బ్రిటిషు ప్రభుత్వమువారిపుడు చేసిన ప్రకటనలోని సూచనలసంపూర్ణ వివరములును, పూర్ణాకృతియును, వైస్రాయిగారితో మాట్లాడినప్పటికిని రాలేదు." అని 17 వ తేదీ జరుగనున్న ముస్లింలీగు వర్కింగుకమిటీ సమావేశము నాపుదలజేసిరి. వైస్రాయిగారెప్పుడును జిన్నాగారికి తృప్తికరముగ సమాధానమీయలేదు. యుద్ధ సహకార సంఘములలో ముస్లింలీగు సభ్యులుచేరు విషయమునను, వైస్రాయితో జరుగుచున్న ఉత్తర ప్రత్యుత్తరములు సంపూర్ణముగ ముగియకుండుటచేతనే పర్యవసానమును దేల్చకుండ ఉంచిరి. ఇప్పుడు వైస్రాయిగారు చేసిన ప్రకటనయందు అల్పసంఖ్యాకులమెడల తమ బాధ్యతను విడుపజాల మని స్పష్టముచేసినప్పటికిని వారి కందుకు సరియైన సమాధానము వచ్చినటుల గాన్పించదు.

వైస్రాయిగారు ముస్లింలీగును తృప్తిపరుపవలెనన్నను, జిన్నాగారి సందేహములను తీర్పవలెనన్నను వారిపాకిస్థాను స్కీము నంగీకరింపవలసి యుండును. పాలనాధికారమున ముస్లిములకు విశేష బాధ్యత నొసంగవలసి యుండును. ఈ యంశములకు బ్రిటిషు ప్రభుత్వమువారు సరియైన సమాధానము జెప్పినగాని జిన్నాగారు ముస్లింలీగు పక్షమున వైస్రాయి ప్రకటనపై సమాధానము నీయజాలరు. వైస్రాయిగారిందుకు సమ్మతించెదరా? లేక కాంగ్రెసు కొయుచున్న రాజమార్గము ననుసరించెదరా? ఈ విషమావస్థలోనుంచి బయల్పడుటకు కాంగ్రెసే సరియైన మార్గమును సూచించుచున్నది. మహమ్మదీయులకును ఇతరఅల్పసంఖ్యాకులకును అదియే రక్షణమార్గమును సూచించుచున్నది. అందుకు అల్పసంఖ్యాకసమస్యను భారతీయులు వారిలో వారు పరిష్కరించుకొనెదరని వదలివేసి, భారతజాతీయ వాంఛిత మగు స్వాతంత్ర్యమును బ్రిటను వెంటనే గుర్తించిన తనధర్మమును నిర్వర్తించిన దగును. ముస్లిములీగుతో యెప్పటికిని సమాధానము కుదురదు.

ఏకైక న్యాయవిధానము

భారత దేశములో వివిధమతముల వారుండుటవలన న్యాయనిర్వహణమునందు చిక్కులేర్పడుచున్నవని భారతీయులందరకును యేకైక న్యాయవిధానముండిన యుక్తముగనుండునని శ్రీ సత్యమూర్తిగారు నిన్న మద్రాసు లా కాలేజిలో నుపన్యసించుచు జెప్పిరి. ఇది న్యాయకళాశాలం ప్రారంభోపన్యాస మగుటవలన నేదో యొక సూత్నభావమును జెప్పకపోయిరయెడల బాగుండ దని ఇటుల చెప్పినటుల గాన్పించుచుగాని యిది ఆచరణయోగ్య మగునని మనస్ఫూర్తిగ నమ్మి వారుచెప్పిరనిగాని యీ ఆశయము సఫలమగుటకు కేంద్ర శాసనసభలో పనిచేసెదరని గాని తలంపజాలము.

"ఏకైకన్యాయశాస్త్ర విధానమేర్పడిన యెడల మిన్నువిరిగి నెత్తిన పడదు. భారతీయులందరకును వర్తింపదగు సమగ్రమగు న్యాయశాస్త్ర విధానమును సిద్ధముచేయుటయు కష్టము కాదు." అని సత్యమూర్తిగారు చెప్పునపుడు మిగుల సాహసమును వెల్లడించిరి. ఈ వైఖరిలో వీరు మాట్లాడినపుడు భారత దేశమున వివిధ మతములును భాషలును ఉండుటవలన ఐక్యములేక భవిష్యత్తు అంధకారబంధురముగ నున్నదను సందేహము వీరిని బాధించుచున్నటు లున్నది. మతభేదము లెన్నియున్నను బ్రిటిషు పరిపాలనమునందు ఆ యా మతములకు సంబంధించిన న్యాయశాస్త్రమునే వర్తింపజేయుచు పాలకులు మన్నించుచున్నారు. హిందువులు, మహమ్మదీయులు వారి వారి మతానుకూల న్యాయ ధర్మములనే వివాహములందును, తద్విచ్ఛేదమునందును, ఆస్తి సంక్రమణమునందును అనుసరించుటకు దగిన యేర్పాట్లు ఆచరణలో నున్నవి. ఇపుడు యీ యంశములందును న్యాయశాస్త్ర మొక విధముగనే యుండవలెనన్న, మతధర్మములు పోవలెను. పోయిన, ప్రమాదమేమనిన చెప్పవలసినది లేదు.

ఇప్పటికును మతసంస్కారములనుబట్టి వివాహము జరుగనపుడు మతమును పాటించనపుడు వారికను కూలముగ ప్రత్యేకముగ వివాహ చట్టములును, ఆస్తిసంక్రమణచట్టమును గలవు. అందరలోను ఆ భావములు ప్రబలునెడల కొంతకాలమునకు మతములనుబట్టి న్యాయ ధర్మములను నిర్వహించుట కవసరమే లేకపోవచ్చును. ఈ పరిణామము దానంతట నది వచ్చినయెడల యెవ్వరును ఆపలేరు. కావలెనని భారతదేశమునకంతకును ఏకైక న్యాయవిధానమును నిర్మింపవలసిన అవసరము లేదు. అది సాధ్యమును కాదు. ఇంకను భారతదేశముయొక్క గొప్పతనము మతధర్మములమీదనే ఆధారపడియున్నది. ఆచారములును సంస్కారములును వానినిబట్టియే యేర్పడినవి అవి కాలానుగుణముగను మారుటను గనుచున్నాము. సత్యమూర్తిగా రాశించిన విధమున మార్పుజరిగినను కాలప్రభావమే యనవలెను.

ఆంధ్రరాష్ట్ర సమస్య

రాజమహేంద్రవరము సభలో శ్రీ రాజగోపాలాచారిగారు మాట్లాడుచుండగా సభలోనుంచి యెవరో లేచి ఆంధ్రరాష్ట్రముమాట యేమని అడిగిరట. ఇప్పు డామాట యెత్తువారు కాంగ్రెసుకు శత్రువులనియు, ఇప్పుడు ఆంధ్రరాష్ట్రనిర్మాణము జరుగవలెనని కోరువారు పిచ్చవారికన్న అధములనియు వారు సమాధానము జెప్పిరి. అయితే యుద్ధానంతరము ఆంధ్రరాష్ట్రము తప్పకుండ యేర్పడితీరు నని మాత్రము చెప్పిరి. అట్లుచెప్పుటలో వారి యుద్దేశము అపుడు సంపూర్ణస్వాతంత్ర్యము లభించుననియు, దానితోబాటు ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును జరుగుననియు గావచ్చును.

భారతస్వాతంత్ర్యము విషయమున వాగ్దానమును చేసిన చాలుననియు, యుద్ధానంతరమే ఆ వివరములు గూర్చి ఆలోచించ వచ్చు ననియు కోరెనను ప్రయోజనములేనపుడుఆంధ్రరాష్ట్రము నిపుడు వెంటనే నిర్మింపవలెనని కోరు మూర్ఖులెవరును ఉండరు. ఇంత కాలమును ఆంధ్రరాష్ట్రసమస్య భారతస్వాతంత్ర్యసమస్యతో బాటు నడచుచున్నది. రెండును ఒకసారియే సిద్ధింపవచ్చును. ఈలోపల చెన్నరాష్ట్రాధికారులు ఆంధ్రమండలములలోని ప్రభుత్వశాఖలన్నింటియందును ఆంధ్రులకే యుద్యోగములం దవకాశము లొసంగుచు, ముఖ్యముగ విద్యాశాఖయందు ఆంధ్రులనే నియమించుచు, ఆంధ్రమండలముల ఆదాయమును వాని అభివృద్ధికే వినియోగించుచు దోడ్పడిన జాలును.

వ్యాఖ్యలు – విమర్శలు

—(*)—

అనుకున్నంతా జరిగింది...పూండి రిజర్వాయరు ప్రారంభోత్సవంలో కాంగ్రెసు కాన్సిలరులు పాల్గొనరాదని కాంగ్రెసు అధ్యక్షులు తంతివార్త పంపించారు. ప్రారంభోత్సవంనాడే అది మద్రాసు చేరింది. అయితే.....ప్రారంభోత్సవం ముగిసేవరకూ.....ఆవార్త వైటికి పొక్కలేదు, పొక్కనివ్వలేదు.

* * *

"మహా మహా వారంతా చేయులేదా? మాకే వచ్చిందా యీ నిషేధం?" అంటూ మేయరు సత్యమూర్తిగారు చల్లగా తిప్పుకున్నారు. హిందూ మహమ్మదీయులంతా ఏకమైతే స్వరాజ్యం సంగతి ఆలోచిస్తామని బ్రిటిషు వారన్నట్టు ఆంధ్ర, తమిళనాడు కాంగ్రెసు సంఘాలవారు ఇదియులూ ఉత్త్వ చేస్తేనే గాని మేం విసేది లేదంటూ మునిసిపల్ కాంగ్రెసు పార్టీ నాయకులు వెంకటస్వామినాయుడుగారు చల్లగా తప్పుకున్నారు. తమిళనాడు కాంగ్రెసు సంఘం వారు చేసిన ఉపదేశం గోప్యంగా ఉంచారు. ఇదంతాచూసి అప్పుడే అనుకున్నాం ఇదేదో గూడుపుఠానీ అని.

* * *

మనసులోవున్నంతా సోదిలో కొచ్చింది. కాంగ్రెసు అధ్యక్షుడి ఆజ్ఞాపాలనంకంటె చివరకు గవర్నరుగారి కరప్పర్చే ప్రధానమైంది. నీతి, నీమం, కట్టుబాటు అని ఎలుగెత్తి చాటేనాయకులే అధికారవ్యామోహం త్రెంచుకోలేకపోయ్యారు! కాని, కాంగ్రెసు కట్టుబాటును ఆపేక్షించే వారెవ్వరూ ఇలాంటి దారుణపరిస్థితులు సహించి పూరుకోగాదు. కాంగ్రెసు అధ్యక్షుడి తంతివార్త ఎవరికో, ఎప్పుడు చేరింది? ప్రారంభోత్సవం ముగిసేవరకు దాన్ని రహస్యంగా వుంచటానికి బాధ్యులెవరు? ఇక ముందిట్టి అక్రమాలు జరక్కుండా ఏమిచర్య పుచ్చుకొంటారు? ఈప్రశ్నలకు సమాధానంచెప్పే బాధ్యత కాంగ్రెసు అధికారులపైన వున్నది.

* * *

శ్రీ బి. జి. హార్నిమన్ గారిలా వ్రాశారు:— "ఈదేశంనించి ఎక్కడికో మమ్మల్ని పంపించేస్తున్నారు. ఫలానాబోటోజుకు మారెజిమెంటు బొంబాయి వస్తున్నది. డాక్సువద్దకు వచ్చి కలవకుండోవలసింది" అని ఒక ఇండియన్ సోల్జరు తన సోదరుడికి ఉత్తరం వ్రాశాడు. ఆ వుత్తరం చూచుకుని అన్నగారు డాక్సువద్దకు వెళ్లాడు తమ్ముణ్ణి కలవకుండోటానికి. మళ్లీ ఎన్నాళ్లకో తమ్ముణ్ణి చూసేది? అదే కడసారిచూపేమో?... కాని, ఇండియన్ సోల్జరులు దేశంవిడిచి వెళ్లేస్వదు తమ బంధువులను సైతం కడసారి చూడకుండా నిషేధించటం ఎంతదారుణం! ఇది అధికారుల హ్రస్వదృష్టా? భారతీయులంటే అవిశ్వాసమా? ఏదైనా భారతప్రజల్లో రణోత్సాహం కలిగించటానికిది కొడుకు మార్గం.

రంగూనురైలు ప్రమాదం

నల్గురు చనిపోయిరి, 21 మందికి గాయములు

రంగూను, ఆగస్టు 13:—

రంగూనునుంచి మాండలేకపోయే రైలు యీ ఉదయం 12-58 గంటలకు రంగూనునుంచి 84 మైళ్ల దూరమున పట్టాలుతప్పి పడిపోయింది. నల్గురు ప్రయాణికులు చనిపోయిరి. 21 మందికి గాయములు తగిలినవి. నల్గురకు బలమైనవి తగిలినవి. ఎవరో కావలెనని ఫిష్ ప్లేట్లను తీసెయ్యటం చేత యీ ప్రమాదం జరిగినట్లు అధికార ప్రకటనలో కలదు. 21 రోజులలో యిది రెండోసారి రైలుపట్టాలు తొలగటం. అదివరకు జరిగిన ప్రమాదం గుడ్సుబండి నుద్దేశించినా మెయిలుబండిని పడేయాలనిచేసిందే అని అధికార విచారణవల్ల తేలింది. కొన్నినిమిషాల తరువాతవచ్చిన మెయిలుబండి ప్రమాదాన్ని తప్పించుకుంది.

ఇప్పుడు జరిగిన యీ ప్రమాదంలో చాలామంది భారతీయులున్నారు. ఇంజను టెండరు పడిపోయినవి ఆరు బోగీలుబండ్లు పట్టాలు తప్పినవి. మొదటి రెండు బాగా నలిగిపోయినవి. చచ్చిపోయినవాళ్లు కొంతమంది అడుసుపయిరుక్కుపోయినారు. అంతా మూడోతరగతి ప్రయాణికులే. వెంటనే అంబులెన్సుబండివచ్చి గాయపడిన వన్నవారిని ఆసుపత్రికి దీసుకొనిపోయిరి.

వైస్రాయి ప్రకటన అంతరార్థము

త్వరలోనే మరొక ప్రకటన రావచ్చును

కాంగ్రెసు, ముస్లింలీగు, హిందూమహాసభల వైఖరి

సిమ్లాలో ఆలోచనలు

(మా ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, ఆగస్టు 13:—

త్వరలోనే వైస్రాయి స్టేటుమెంటులోని భావార్థము లేమో విశదీకరించుమరొక అధికార ప్రకటన వెలువడునని యిచట రాజకీయపరిజ్ఞాన సమాలోచకులు దలంచుచున్నారు. బుధవారమునాడు పార్లమెంటులో చర్చ జరుగునపుడు అట్టి వివరణ రావచ్చును లేదా తగువాతి వైస్రాయిగారే యొక ప్రకటనజేయవచ్చును.

ముస్లిం లీగు వైఖరి

ఈ పందర్భమున వైస్రాయి ప్రకటన జిన్నాగారికి పూర్తిగా తృప్తికరముగ లేనందున కార్యనిర్వాహక సమావేశమునుఆపివేయుటయు ముఖ్యముగనే యెంచుచున్నారు. వైస్రాయిప్రకటన భారతదేశ విభజన సిద్ధాంతమును అంగీకరింపజాలదను ధ్వనితో మతవాంఛితమును తృప్తిపరచుచున్నను రాజకీయ సమస్యలమీద ముస్లిం నాయకులకు తృప్తి గలుగలేదు. వివిధశాఖాధికారులుగల కార్యనిర్వాహకసంఘమునందు యొక్కువముది భారతీయులను నియమించుట వారికిష్టము లేదు. భారతప్రభుత్వ ఆర్థిక, రక్షణ విధానములందు యీ సభ్యులు చెప్పినట్లు జరుగకలెనని వారివాదము. ఇది కాంగ్రెసు జాతీయప్రభుత్వ వాంఛితముతో కొంతవరకు దులదూచుచున్నను ఆ విషయమును జిన్నాగారొప్పుకొనరు.

కాంగ్రెసు వైఖరి

ఈలోగా బుధవారమునాటికి వైస్రాయిగారికి కాంగ్రెసు అధ్యక్షునివద్దనుంచి ప్రత్యుత్తరమును విమర్శలును చేరవచ్చును. వార్ధాలో సమావేశము కౌనున్న కాంగ్రెసు వర్కింగు కమిటీయైనను వైస్రాయిలేఖకు ప్రత్యుత్తరమును బంపుటకుగూర్చియే ముఖ్యముగ నాలోచించును స్వచ్ఛందసేవకసంఘములపై విధించిన నిషేధమును గురించియు నాలోచింపవచ్చును.

వైస్రాయిస్టేటుమెంటు అంతరార్థ విశదీకరణ ప్రకటనకై వేచియుండి తరువాతనే కర్తవ్యమును నిర్ణయించుకొనెదరని యూహింపబడుచున్నది. ఎందుచేతననగా రాజగోపాలాచారిగారి వంటి ప్రధాన కాంగ్రెసునాయకులు జాతీయప్రభుత్వ నిర్మాణవాంఛితమును యిప్పుడుగాకున్న యెప్పటికైనను అంగీకరింపకతప్పదని యెంచుటచేతను, అమెరికాగారు వైస్రాయిప్రకటనను సమర్థించుచు సాధారణధోరణిలో జాతీయ ప్రభుత్వము మాట చెప్పుటచేతను కాంగ్రెసుకోరిక సకారణమనియు, దానిని సఫలముజేయుట కష్టముకాదనియు కొందరు బ్రిటిషురాజకీయవేత్తలు నమ్ముచున్నారు. అందుచేత వార్ధాలో తొందరపడి యెట్టి నిర్ణయమును జేయరనియు, జాతీయప్రభుత్వ నిర్మాణవాంఛితమును సఫలముజేయుటకు ప్రభుత్వమునకు మరొక అవకాశమొసంగ వచ్చుననియు యిచట నమ్ముచున్నారు.

కార్యనిర్వాహకసంఘ నియామకములుగూడ ఆలస్యము కాకతప్పదు. కారణము యింకను వైస్రాయి ప్రకటన విశదము గావలెనని ముస్లింలీగువారును, హిందూమహాసభయు కోరుచున్నవి. కొందరు మితవాదులు తప్ప మిగిలినపక్షముల వారందరును వైస్రాయి ప్రకటనను యేవో కొన్ని మార్పులు చేసినగాని అంగీకరించుటకు వీలు లేదనిరి. ఈవిధముగా బయల్వెడలిన అభిప్రాయము లన్నియును బ్రిటిషు ప్రభుత్వమువారి కెప్పటికప్పుడు తెలుపుచున్నారు.

సర్ తేజబహద్దూర్ సప్రూ గారి సంతృప్తి

అలహాబాదు, ఆగస్టు 12:—

'రాజప్రతినిధి చాలకొలను మండియు, భారతనాయకులతో రాయబారములు, సంభాషణలు గావించుచుండెను. ఈసంభాషణలు కొంత మందికి ప్రోత్సాహకరముగాను, కొంతమందికి నిరుత్సాహకరముగా నుండెను. ఇప్పుడు శ్రీరాజప్రతినిధి గానించిన ప్రకటనము ఈసర్వసంభాషణములను, రాయబారములను ఒకక్రమపు లెట్టినదని నాయభిప్రాయము' అని సర్ తేజబహద్దూర్ సప్రూగారొక ప్రకటనము గావించుచున్నారు. ఆ యప్రకటన మిట్లున్నది.

ఈప్రకటన మే 8 నెలల క్రితము చేయబడియుండినచో చాలబాగుగా నుండెడిదని నాయభిప్రాయము. ఐనను రాజప్రతినిధి దేశములో పలుపబడిగల నాయకులలో చాలమంది అభిప్రాయమును కనుగొనుట అవసరమయ్యెననియు, అందుచే నీఆలస్యము కలిగెననియు తలపవచ్చును రాజప్రతినిధి చెప్పినట్లు జాతీయైక్యము నకు దేశమునందలి విభేదములే ప్రతిబంధకముగా నుండెను. ఈవిషయమును మనస్సునం దిడుకొని మనము రాజప్రతినిధి సూచనలను విచారింపవలెను.

అధినివేశ ప్రతిపత్తి

తన సూచనల నంగీకరించుటచేత బ్రిటిషు నానాజాతిసమితిలో భారతదేశము నకు స్వతంత్ర, సమానభాగ స్వామ్యము చేకూరవచ్చునని రాజప్రతినిధి ఆశించుచున్నారు. బ్రిటిషు ప్రభుత్వమువారి యొక్కయు, పార్లమెంటు యొక్కయు ఆశయమిదియేనని గూడ రాజప్రతినిధి చెప్పుచున్నారు. ఇంకేమనగా ఇప్పటి నాయకులు రాజీపడుదురుచో అధినివేశప్రతిపత్తి నాధారము చేసుకొని ఒకంబడిక కుదురుచుగాని సంపూర్ణ స్వాతంత్ర్య ప్రాతిపదికపై ఒకంబడిక కుదురదనుట స్పష్టము. పాశ్చాత్య దేశములు కొన్ని రెప్పపాటు కాలములో తమ స్వాతంత్ర్యమును గోల్పోయినవి. ఇట్టి సమయమున సంపూర్ణ స్వాతంత్ర్యము కోరదగినదని అంగీకరించినను, ఒకదేశము మరియొక దేశమునకు స్వాతంత్ర్య మెట్లు ఒసంగగలదో నేను ఊహింపజాలుకున్నాను భారతదేశముతో సంబంధమును పూర్తిగా వదలుకొనుటకు ఆంగ్ల దేశము అంగీకరించునని నే నెన్నడును తలచియుండలేదు. కావున అధినివేశ ప్రతిపత్తికే మనము మరల వలసియున్నది.

అధినివేశ ప్రతిపత్తికి న్యాయశాస్త్రములో నిర్వచనము అర్థములేదు. కావున నేను ఆపదమునకు యొక్కువ ప్రాముఖ్య మొసంగను. కాని అధినివేశప్రతిపత్తిభావము పూర్తిగా భారతీయుల మనస్సులలో నుండితొలగినదనిగాని, ఈప్రతిపత్తి నంగీకరించుట భారతదేశ గౌరవమునకు భంగమనిగాని మన దేశరక్షణమును విదేశాంగవిధానము వర్తకవిధానమును నిర్ణయించుకొనుట కదిగిన స్వాతంత్ర్యము నొసంగదనిగాని నేను అంగీకరింపజాలను. అధినివేశ ప్రతిపత్తి యను పదమునకు అర్థము కాలక్రమేణ చాల మారినది. యుద్ధము మూలకముగా నది యింకను మారవచ్చును.

చర్చలో మనము అధినివేశప్రతిపత్తి అను పదమును వాడినను, కెనడా, ఆస్ట్రేలియా, మున్నగు అధినివేశముల ప్రతిపత్తికి తిన్నని ప్రతిపత్తికై మనము ప్రయత్నింపవలెను. యుద్ధానంతరము అధినివేశములకు హెచ్చు అధికారము లొసంగునట్లు వెస్టుమినిస్టరు స్టాటూటు మార్చబడునో, ఆ మార్పులు యితరఅధినివేశములవలె భారతదేశమునకు గూడ వర్తించునట్లు ప్రయత్నింపవలెను.

రాజప్రతినిధి కార్యవర్గసభ

గవర్నరు- జనరలు కార్యవర్గమును పునర్నిర్మించు విషయమై రాజప్రతినిధి గానించిన సూచన ఆచరించి చూడదగినదని నా అభిప్రాయము. పునర్నిర్మింపబడిన కార్యవర్గములో అధికార సభ్యులు ఇండియా మంత్రికి బాధ్యులుగా నుందురు. ప్రజాప్రతినిధులు గూడ ఇండియా మంత్రికి బాధ్యులైనను తమ తమ పార్టీల అభిప్రాయముప్రకారము నడుచుకొను దుందురు. ఈ కారణము చేత ఈ రెండు పక్షములవారును కలిసి అనుకూలముగా పని చేయుట కష్టము కావచ్చును. నిజమైన జాతీయ ప్రభుత్వము ఈ సమయమున నేర్పడుచో వారు సంతోషము కలిగియుండెడిది. కాని భేదములు తొలగలేని రాజప్రతినిధి చెప్పిన మాటలలోని సత్యము వారు గోచర మగుచున్నది జాతీయ ప్రభుత్వమన పార్టీ ప్రభుత్వము గాదు. తమపార్టీ అభిప్రాయములకు తలయాచు వారి ప్రభుత్వము గాదు. యుద్ధసమయమున తమ తమ విభేదములను తొలగించుకొని పనిచేయగల వివిధ పక్షముల ప్రభుత్వమైయున్నది. దేశములో విశ్వసనీయత లేక పోవుటచేత గవర్నరు జనరలు కార్యవర్గములో క్రొత్తవారిని చేర్చుకొనుటొక్కటియే వీలైనపని యని తలతును.

కాంగ్రెస్ రాష్ట్రములు

7 రాష్ట్రములలో స్థితిగతులు బాగుగాలేవు. ఆ రాష్ట్రములలో పరిపాలనము గావించుచుండిన మెజారిటీపార్టీ మానుకొనెను. రాజ్యాంగ విధానము రద్దుచేయబడినది. ప్రజాప్రతినిధులను మంత్రులస్థానే అడ్వైజర్లు అధికారము వహించుచున్నారు. మెజారిటీపార్టి తిరిగి బాధ్యతను వహింప సిద్ధముగా నున్నారో లేదో వారు తెలియదు. బాధ్యులను మంత్రులు దొరకకపోయినచో పలుపబడిగల ప్రజాప్రతినిధులను అధికారులను సలహాదారులగా నియమించి పని జరుపవలెను. వీరు జాతీయ దృక్పథము కలవారుగా నుండవలెను.

భారతీయులు తమ భవిష్యత్తును నిర్ణయించుకొనుటకు గాను ప్రజాప్రతినిధి పరిమళ్లు కోరబడుచున్నచో ఆకోర్కె తీర్చబడెను. కాని మెజారిటీవోటు చెల్లవలెననియు, ఇంతకొలము భారతదేశముతో సంబంధము కలిగియుండుటచేత నేర్పడిన బాధ్యతలను ఇంగ్లండు నిర్వహింపను అని యుద్దేశ్యమైనచో ఈకోర్కె అంగీకరింప బడలేదనుట సత్యము. ప్రస్తుత స్థితిగతులలో భావిభారత రాజ్యాంగ విధానమును వోటుద్వారా నిర్ణయించుటకు చాలమంది ప్రజలు అంగీకరింపరు. నూతన రాజ్యాంగవిధానమును నిర్మించుటకు ఎట్టి ప్రజాప్రతినిధిసంఘమును యేర్పరుప సంకల్పించుచున్నారో ప్రభుత్వమువారు తెలుపదగి యున్నది.

కాలపరిమితి లేనందుకు అసంతృప్తి

నూతనవ్యవస్థ నేర్పరుచుటకు కాలపరిమితి నేర్పరుపనందుకు కొందరు నిరుత్సాహపడుచుంటిరి. కాని నూతన రాజ్యాంగవిధానమును నిర్ణయింపవలసినవారు భారతజాతీయ జీవనమునందు పాల్గొనుచు ముఖ్యపార్టీలవారే కావున కాలపరిమితి చేర్చుటవారు నీలు కొనరాదు యుండవచ్చును. కాలమును నిర్ణయించుకొనునప్పు డధినివేశప్రతిపత్తి

మంత్రుల మరణం

—(*)—

ఆస్ట్రేలియా విమాన ప్రమాదం

పదిమంది ఉద్యోగులు కాలిపోయిరి

కంబరా, ఆగస్టు 13:—

మెల్బోర్నునుండి కంబారాకు వచ్చుచుండిన సర్వీసు విమానం కాలిపోయినందున 10 మంది ప్రయాణికులు చనిపోయిరి. సైనికశాఖ మంత్రి బ్రిట్టుగారు, విమానశాఖమంత్రి ఫెయిరుబ్రిడ్జుగారు, ప్రభుత్వ కార్యవర్గ ఉపాధ్యక్షులు సుల్లెటుగారు ఆ విమానంలో నుండిరి. సైనికాధికారి జనరలు సర్ సిరిలుబ్రుందు నెలు బైటుగారు, వారి దినవఉద్యోగి కర్నలు తారనువెయిటుగారు గూడ అందుండిరని తెలియుచున్నది.

కంబారాకు 8 మైళ్లదూరాన యీ ప్రమాదం జరిగెను. విమానం విమానాశ్రయం చుట్టు రెండుసార్లు చుట్టి కొండల చాటున మాయమయినది. తరువాత కాలి పడిపోయిన శిథిలభాగము లగుపడగా సైనికులు కాపలా కాయుచున్నారు. నేను జరుగవలసిన మంత్రివర్గ సమావేశం యిందు నుండి వాయిదా వేయబడెను.

యూరోపుకరవు – అమెరికా విన్నపం

న్యూయార్కు, ఆగస్టు 13:—

ఫ్రాంసు, నార్వే, హాలెండు బెల్జియములందు ప్రజలకు ఆహారపదార్థము లొసంగుటకు బ్రిటిషువారి దిగ్బంధనం యేర్పాటులు పడలించమని, అమెరికా ప్రభుత్వంవారు కోరరని వాషింగటను నుండి న్యూయార్కు టైమ్సు విలేఖరి తెల్పుచున్నాడు. నిన్నటి హూవరువిన్నపంపలు వురకు నచ్చలేదు.

కాడ్లెలుహలుగారిస్థానే పనిచేయుచున్న సమ్నరువెల్సుగారు యీ విషయం విమర్శింప నిరాకరించిరి. హూవరు ప్రకటన శ్రద్ధగ చదివి విడచిపెట్టితిమని వారు దెలిపిరి. (రూటరు)

భారత నాయకుల సహకారము అవసరము

హోరు బెలిషా సూచనలు

లండను, ఆగస్టు 12:—

నేటిదినము డెవనుపోర్టులో హోరు బెలిషాగారుపన్యసించుచు ఈ యుద్ధమున బ్రిటను విజయము గాంచవలయుననిన కనీసము నూరుపైనిక దళములను సృష్టింపవలయునని సూచించి ఇట్లు చెప్పిరి:—

భారతీయులను తృప్తిపరచుట

భారతదేశపు సమస్యగురించి మాట్లాడుచు హోరు బెలిషాగారిట్లు చెప్పిరి:—భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి నొసగుటకై గావింపబడుచున్న ప్రయత్నములకు సంతోషింపవలసియున్నది. గాని యుద్ధము జరుగుచున్న సమయమున రాజకీయ సమస్యల పరిష్కారమై చర్చలు సలుపరాదనువాదము యెంతమాత్రము సబబుగాలేదు. ఈ సమయమున మనము భారతనాయకుల పూర్తిసహకారమును పొందుట అవసరము. భారతరాజకీయసమస్య పరిష్కారమైనగాని భారతనాయకులు మనకు పూర్తిగ తోడ్పడజాలరు. భారతనాయకులు మన పక్షమున ప్రజలలో నూతన ప్రబోధమును వ్యాపింపజేయగలరు. కేవలము సైనికవిషయములందే నిమగ్నులై యుండక శత్రువు ఆశయములకు, మన ఆశయములకు యెంతో వ్యత్యాసమున్నదని ప్రపంచమునకు రుజువుపరుచు మన ఆచరణములు క్రియారూపము దాల్చునట్లు ప్రవర్తించుట అవసరమని సూచించుచున్నాను.

మధ్యప్రాచ్యము

యుద్ధవిశేషా లేమీలేవు

కైరో, ఆగస్టు 12:—

పడమటి యెడారిలో చెప్పదగిన దేమీలేదని ఒక వార్తాప్రకటన చెప్పుచున్నది సుడానులో, పాలస్తీనాలో చెప్పుటకు సంచలన మేమీలేదు. సోమాలిలాండులో యుద్ధవ్యవహారము లేమీ జరుగలేదు. శత్రువుముందుకు సాగలేదు. కెనియాలో, శత్రువు డోలెలను పట్టుకొని యున్నారని పరిశీలనాదళములు తెలుపుచున్నవి (రూటరు)

సినవారము మనవే.

యుద్ధసలహాసంఘము

యుద్ధసలహాసంఘము కేవలము సలహాసంఘము మాత్రమే యనుట నిజమే కాని భారతదేశ రక్షణమునకు సంబంధించిన అన్నివిషయములలోను, రక్షణకవసరమగు పరిశ్రమల విషయములలోను ఈ సంఘసలహా గైకొనబడునని ఆశింపవచ్చును. ఈ సంఘములలోనికి రాజప్రతినిధి భారతసంస్థానాధిపతులనుగూడ ఆహ్వానించియున్నాడు. కావున అన్నిపార్టీలు, అన్నిమతములు, అన్నితీరములు, యుద్ధములో జయము చేకూర్చగల సంఘమును రాజప్రతినిధి యేర్పరుప సంకల్పించుచున్నాడు. ఈ విషమ సమయమున ప్రతిష్టకు పోరాటములకుయు, పక్షపాతములకై పోట్లాటలకు తావీయక కొలదిమంది సభ్యులు గలిగి కార్యదక్షులగు యుద్ధప్రకరణములను ప్రణాళికలను (అ. ప్రె.)

ఇంగ్లాండుపై ధూమావరణము

61 జర్మను విమానాలు ధ్వంసం చేయబడెను

ఇంగ్లాండు ఆగ్నేయ కోస్తాపట్టణముమీద పెద్ద విమానయుద్ధం

500 జర్మను విమానాలు నిన్న జరిగిన యుద్ధములో పాల్గొనెను

13 బ్రిటిష్ విమానాలు నష్టమయ్యెను

లండను, ఆగస్టు 13:—

బ్రిటిష్ విమానశాఖాధికారు లిట్లు ప్రకటించుచున్నారు:—

61 జర్మనువిమానములు నిన్నటి విమానయుద్ధములో ఇంగ్లాండుకోస్తాలవద్ద నాశనం చేయబడెను. 13 బ్రిటిష్‌విమానాలుమాత్రమే నష్టమయ్యెను. ఈ 13 బ్రిటిష్‌విమానములలోను ఒక్కవిమానం తాలూకుపైలటు (వైమానికుడు) క్షేమంగా వున్నాడు.

గత రాత్రి పోరాటము

లండను, ఆగస్టు 13:—

గతరాత్రి ఇంగ్లండుమీదను, వేల్సుమీదను, ఆగ్నేయ భాగంలోను, పైరృతి భాగంలోను వాయవ్య భాగంలోను అనేక జిల్లాలయందు బాంబులు వేయబడెను. చాలా జర్మను విమానములు సముద్ర ప్రాంతములోనే యెగురుచుండెను. బ్రిటిషు విమానాలు రాగానే అవి పారిపోయెను.

లండను, ఆగస్టు 13:—

ఇంగ్లండు ఆగ్నేయ కోస్తాలోని ఒక గ్రామంలో నున్న పాదరీఇడీమీద బాంబులుపడి నష్టమయ్యెను. 6 బాంబులు చాలా యెత్తునుండి వేయబడెను. నేటి యుదయము వేల్సుమీద పెక్కు గంటలసేపు విమానదాడి జరిగెను. ఒక కోస్తాపట్టణంమీద కూడా బాంబులు వేయబడి చాలా యిండ్లు ధ్వంసమయ్యెను. కొలదిమంది జనులకు హాని కలిగెను.

ఆగ్నేయకోస్తాలోని పట్టణము మీదకు 70 జర్మనువిమానములు నేటిరాత్రి వచ్చెను. నేటి సాయంకాలము చాలా ఎత్తుగా ఈ ఆగ్నేయ కోస్తాలో పట్టణముమీదనే విమాన యుద్ధం జరిగెను.

ఒక జర్మనువిమానం కాపేజీలు పైరుచేయబడిన పొలములో పడెను. వైమానికునకు గాయములయ్యెను. ఇంతలో మరొక జర్మనువిమానం కూడా క్రింద పడెను. విమానమున్ను వైమానికుడున్ను సముద్రములో పడిరి. వైమానికుని ఒక పడవలో ఎక్కించి గట్టుకు చేర్చిరి. ఈ ఆగ్నేయకోస్తా పట్టణముమీద నేటిసాయంకాలం జరిగిన యుద్ధం చాలా బ్రహ్మాండమైనది. 118 విమానాలు పట్టణముమీద ఎగురుచుండెను ఇచటి యుద్ధంలో 6 విమానాలు పడగొట్టబడెను. 12 జర్మను వైమానికులు విమానములలోనుండి క్రిందికి దుమికిరి. కొన్ని బాంబులు ఆటలాడుకొనే మైదానంమీద పడెను. ఆకాశగోడుగులతో క్రిందికిదుమికిన 12 జర్మను వైమానికులలో ఒకడు పట్టణంలోని ఒకవీధి మధ్యభాగంలో దిగెను. ఆ 12 మంది వైమానికులును వెంటనే బ్రిటిషు సైనికులచే పట్టుకోబడిరి. ఈ ఆగ్నేయ కోస్తా పట్టణంమీదకు జర్మను విమానాలు రెండు మూడాలుగావచ్చెను. జర్మను విమానాలు బాంబులువేయగా ఒకచోట పెద్ద మంట బయలుదేరెను.

లండను, ఆగస్టు 12:—

ఇంగ్లాండు ఈశాన్యకోస్తామీద ఎగురుచుండిన జర్మను బాంబువిమానమొకటి పడగొట్టబడెను. విమానంలోని ఒకడు మరణించెను. ముగ్గురు ఖైదీలుగా పట్టుకోబడిరి.

"ఎడ్వర్డియను" అను బ్రిటిష్ ఓడనావ ఒక జర్మను బాంబు విమానంమీద ఫిరంగి కాల్చెను. ఆవిమానం చాలావరకు చెడిపోయెను. ఓడనావలో కొలదిమంది జనులకు హాని కలిగెను. నిన్న బ్రిటిష్ యుద్ధనావవల్ల 5 జర్మను విమానములు పడగొట్టబడెను.

లండను, ఆగస్టు 12:—

నేడు పడగొట్టబడిన 60 జర్మను విమానాల సంఖ్యలో గత ఆదివారంనాడు బ్రిటిష్ యుద్ధనావలచే పడగొట్టబడిన 5 విమానాలు చేరియుండలేదు. కనుక మొత్తం 65 విమానాలు పడగొట్టబడెను కనుకయింతవరకును ఇంగ్లాండుమీదకు వచ్చిన జర్మను విమానాలలో ఇన్ని ఒక్కదఫా పడగొట్టబడియుండలేదు

బ్రిటిష్ యుద్ధనావలు 5 జర్మను విమానములు పడగొట్టెనని బ్రిటిష్ నావికాధికారులు ప్రకటించిరి. మొదటి జర్మను విమానమును "విండ్సరు" అను నావ పడగొట్టెను. ఎడ్వర్డియను అను నెస్టునావ రెండవ జర్మను విమానమును పడగొట్టెను. పీటరుకారీ అను నావ మరొక విమానమును పడగొట్టెను విండ్సరు అనునావలోగాని పీటరుకారీ అను నావలోగాని జనహాని ఏమియును కలుగలేదు. (రూటరు)

లండను, ఆగస్టు 13:—

నేటి ఉదయము ఇంగ్లాండు దక్షిణభాగంలోని కెంటు కోస్తామీద జర్మను విమానములు దండయాత్ర సాగించెను. అటు పిమ్మట సస్సెక్సుకోస్తామీద కూడ విమానదాడి సాగించెను. వైట్‌ద్వీపమీదను పోర్ట్స్మత్తుమీదను విమానదాడి జరిగెను. అనేక విమానాశ్రయముల మీద బాంబులు వేయబడెను. కొని అత్యల్పనష్టము కలిగెను. వైట్‌ద్వీపంలోను పోర్ట్స్మత్తువద్దను బ్రిటిషువేనలు కాలా మహాముచ్చెమొన్నవి. అచటి పీరంపుమీద కూడ బాంబులు వేయబడెను. అనేక సంకుల గిడ్డంగియొక్క బిడ్డలు కలిగెను. కెంటు కొలదినష్టము కలిగెను. పీరంపులో ఒకచోట లుప్పజు రంగు నీటిలో మునిగెను. పోర్ట్స్మత్తువద్ద రైలుస్టేషనుమీద కూడ బాంబులు వేయబడెను. కొన్ని భవనములు తగుల బడెను. సారాబర్డ్లు గల భవనము కూడా ఒకటి తగులబడెను. కొలదిమంది మరణించిరి. బాంబులు విశేషంగా వేయబడినప్పటికిని జననష్టం చాలా తక్కువ.

వైటుదీవిలో ఒకపాదిరీ గుడియును, కొన్ని యిండ్లును నష్టమయ్యెను. కొలదిమంది మనుష్యులకుకూడా గాయములయ్యెను కెంటుతీరమందును, సస్సెక్సు తీరమందును గల కొన్ని ప్రదేశముల మీదను, అనేక విమానాశ్రయములమీదను బాంబులు వేయబడెను. కొలదియిండ్లును పొరుగు యిరు సొత్తులును నష్టమయ్యెను. ఈకోస్తా ప్రాంతములో కొలదిమందికి మాత్రమే దెబ్బలు తగిలెను. అక్కడక్కడ కొలదిమందికి ప్రాణాపాయకరమైన గాయములయ్యెను. అన్ని ప్రదేశములలోనుశత్రువిమానములను బ్రిటిషు విమానాలు ఎదిరించిపోరాడెను. జర్మను విమానాలనుపెక్కింటిని ధ్వంసముచేసెను. బ్రిటిష్ విమానాలకు మాత్రము విశేష నష్టము కలుగలేదు.

ఇంగ్లాండులో జనులు నిశ్చలచిత్తులై యుండుట

లండను, ఆగస్టు 12:—

నేటిదినము జర్మను విమానాలు దండెత్తివచ్చినప్పుడు జనులు నిశ్చలచిత్తులై యుండిరి. ఇంగ్లాండు ఆగ్నేయకోస్తాలోని ఒక పట్టణము నందు ఒక ఆస్పత్రిలో ఒక వైద్యుడు ఒక స్త్రీకి శస్త్రము చేయుచుండెను. ఆస్పత్రి సమీపంలో అప్పుడొక బాంబుపడి పేలెను. కాని యీ డాక్టరు నిశ్చలచిత్తుడై ఆపరేషను యథావిధిగా అరగంటసేపు చేసి ముగించెను. ఆపరేషను సర్వంగా సక్రమముగా జరిగినది. పట్టణములోని మిగిలిన వారలుగూడా యిదేరీతిగా ప్రశాంతచిత్తులై యుండిరి. చాలా మంది జనులు విమానదాడి శరణ్యములందు దాగుకొనియుండిరి. ఒకయిల్లు పూర్తిగా నాశనమైనది. మరొక రెండుయిండ్ల వెనుకభాగములు పడిపోయెను. మరొక యింటికిటికి ఒకమూల విరిగిపోయెను. ఆ చుట్టుప్రక్కలనున్న యిండ్లకిటికీలన్నియు బద్దలయ్యెను. విరిగిన పెంకులు రాతిపలకల ముక్కలు, రోడ్డుమీదచెదజల్లబడెను ఇండ్ల తలుపులు బండులు ఊడి ఊగులాడుచుండెను. కాని విమానదాడి రక్షకభటదళము వెంటనే వచ్చి విరిగిపడిన యిండ్ల మట్టిదిబ్బలను, రోడ్డుమీద ఉండే చెత్తను తొలగించెను.

ఆగ్నేయకోస్తామీద జరిగినవిమానయుద్ధంలో వంద విమానములు ఆకాశములో పోరాడెను. క్రిందినుండి ఫిరంగులను కాల్చుటవల్ల చాలా విమానములు పడగొట్టబడెను. బ్రిటిషువిమానాలు పోరాడుటవల్ల 5 జర్మనువిమానములు సముద్రములో పడగొట్టబడెను. ఒకజర్మనువైమానికుడు ఆకాశగోడుగుతో ఇంగ్లీషుచానెలమీద పడెను. 6 మైళ్లదూరములో పడెను. అతడు మరణించెను. కాని ఒడ్డుకు తీసికొనిరాబడెను. ఒక జర్మను విమానమునకు దెబ్బతగిలెను. దానిని ఏబలాలుగా దింపవలెనని వైమానికుడు యత్నించుచుండెను యింతలో ఒక పొదచాటున నున్న ఒక బ్రిటిష్ వైమానికుడు లూయీ ఫిరంగిని కాల్చి ఆ జర్మను విమానమును తుత్తునియలుగా చేసెను. ఆ విమానంలో 3 శవములుండెను. ఆ ముగ్గురిలో ఒకడు జర్మనీలోని ఒక జమీందారుగా కన్పించెను. అతని వయస్సు 24 సం॥ లు.

నేడు ఇంగ్లాండు ఆగ్నేయ కోస్తామీదకు 100 జర్మను విమానములు దండెత్తివచ్చెను. విమానయుద్ధము పెక్కు మైళ్లవరకు విస్తరించెను. ఒక పట్టణముమీద చాలా యెత్తున యీ విమానయుద్ధం జరిగెను. ఆగ్నేయకోస్తావద్ద నిర్మింపబడిన సుమ్మట ప్రాకారమును భేదింపవలెనని జర్మను విమానములు ప్రయత్నించెను. ఒకసుమ్మటము మాత్రము పడగొట్టబడెను.

15 మైళ్ల ధూమావరణం

విమానయుద్ధము ప్రారంభము కాకపూర్వము జర్మనువిమానాలు చాలాఎత్తున ఎగురుచు వచ్చెను. ఆకాశము నందంతటను పొగను అవరింపజేసెను. 15 మైళ్ల పొడవున యీధూమావరణము కల్పింపబడెను. ఉత్తరదిశనుండి యీ పొగవ్యాపించెను అధూమావరణములో అజర్మను విమానాలు అంతటిఎత్తున ఎగురుచున్నప్పుడు ఆకాశములో అవి నలుపు పలె కన్పించెను. అరగంట అయిన పిమ్మట ఆధూమావరణము ఒక మేఘమాలికవలెను. దక్షిణముగా పోవుచుండెను.

లండను, ఆగస్టు 13:—

నిన్నటిదినము 500 జర్మను విమానములు ఇంగ్లాండుమీద జరిగిన విమానయుద్ధములో ప్రయోగింపబడెను అని అంచనావేయబడెను.

థేమ్సునదీ ముఖద్వారంవద్ద

లండను, ఆగస్టు 12:—

ఇంగ్లీషుచానెలుమీదను థేమ్సునదీ ముఖద్వారమువద్దను జర్మను విమానములు బ్రహ్మాండముగా దాడిచేశాయి.

జర్మనీపై విమానదాడి

డార్మండులోనికల్పితవెట్రోలు ఫ్యాక్టరీనాశనమగుట

ఇతర కిరసనాయిలు ఫ్యాక్టరీమీద బాంబులు వేయబడెను

లండను, ఆగస్టు 12:—

జర్మనీలోని డార్మండు అను పట్టణములో రసాయనద్రవ్యకల్పితమైన పెట్రోలును తయారు చేసే ఫ్యాక్టరీలు కలవు. ఈ ఫ్యాక్టరీల మీద బ్రిటిష్‌విమానాలు గత రాత్రి బాంబులనువేసెను. పెద్దమంటలు పైకి లేచెను. ఆ ఫ్యాక్టరీ బ్రహ్మాండముగా పేలి బద్దలయ్యెను. ఆ శబ్దము ఆకాశంలో వేలకొలది అడుగుల ఎత్తున ఎగురుచున్న బ్రిటిష్ విమానాలకు విన్పించెను.

జర్మనీలోకాస్టోర్రియా చెల్ వద్దనున్న కిరసనాయిలు ఫ్యాక్టరీమీద అరగంటసేపు బ్రిటిష్ విమానాలు బాంబులను వేసెను.

నేడు తెల్లవారుజామున వానీయా కెలువద్దనున్న కిరసనాయిల ఫ్యాక్టరీమీద కూడ బాంబులు వేయబడెను. మంటలు లేచెను, పొగ రాక్షసాకారంగా పైకి లేచెను.

గెల్సెనుకిర్షెనులోఉన్న కిరసనాయిలు ఫ్యాక్టరీలమీద 50 బాంబులు వేయబడెను. మంటలు కన్పించెను. ప్రేలుడు శబ్దములు విన్పించెను.

డార్మండువద్దనున్న విద్యుదుత్పత్తియంత్రాలయంమీద బాంబులు వేయబడెను. హాటింగెనువద్దనున్న విద్యుదుత్పత్తియంత్రాలయంమీద కూడా బాంబులు వేయబడెను 8 పెద్ద మంటలు పైకి లేచెను.

గ్వెర్నీ విమానాశ్రయం, మూడవమారు బాంబులు వేయబడెను. బ్రెస్టువద్దనున్న విమానాశ్రయంమీదను, జలవిమానాశ్రయంమీదను బాంబులు వేయబడెను. డినాడ్డ విమానాశ్రయంమీదను కాయెను విమానాశ్రయంమీదను బాంబులు వేయబడెను. ఒక భవనమునకు బాంబు తగిలెను. 8 బ్రిటిషు విమానాలు మాత్రమే నష్టమయ్యెను.

(రూటరు)

జపానుప్రభుత్వం: జర్మనీ యుద్ధం

అయిరోపా యుద్ధప్రసక్తి జపానుకు లేదు

లండను, ఆగస్టు 12:—

లండను పైమ్సు పత్రికకు జపానులోని టోకియో నగరమందుండు విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు —

జపానులో క్రొత్తగా ఏర్పడిన కొనాయి మంత్రివర్గము అయిరోపాయుద్ధంలో జోక్యం కలుగచేసికొనరాదని నిర్ణయించెను. అందువల్ల జర్మనీతోను, ఇటలీతోను జపాను ప్రభుత్వంచేరి బ్రిటిషువారికి ప్రతికూలంగా పోరాడదలచుకోలేదు. అందువల్ల బ్రిటిషువారియెడల కొనాయి మంత్రివర్గమునకు ద్వేషమును కల్పించవలెనను అభిప్రాయం జపానులోని కొందరు అధికారవర్గమునకు కలిగినది. జపానులోని కొందరు బ్రిటిషు పౌరులు గూఢచారులుగా ప్రవర్తించుచు సాగరని యు, జపాను ప్రభుత్వరహస్యములను గ్రహించుచున్నారనియు ఒక నేరమును జపానులోని కొందరు బ్రిటిషు పౌరులమీద ఆరోపించిరి. వారిని అరెస్టుచేసిరి. అరెస్టుచేయబడినవారిలో రూటరు ప్రతినిధియగు కొక్సుగారు కలరు. కొక్సుగారు అరెస్టుచేయబడిన పిమ్మట విచారణజరుగు కాలమందు మేడమీదనుండి క్రిందికిదుమికి ఆత్మహత్య చేసికొనిరి. కొక్సుగారు ఆత్మహత్య చేసికొనుటవల్ల గూఢచారులుగా అతడును, అరెస్టుచేయబడిన తదితర బ్రిటిషుపౌరులను ప్రవర్తించుచున్నారనే అనుమానం మరింత ఎక్కువైనది. కాని, ఇదంతయును నిజముకాదని దరియాప్తులవల్ల జపాను అధికారులే గ్రహించిరి. జపానులో బ్రిటిషు పౌరులను అరెస్టుచేయుటవల్ల ఇంగ్లాండుతో జపాను తగాదా పెట్టుకొని సఖ్యతను చెడగొట్టుకొనుటకు ప్రయత్నించుచున్నదని తలంప వీలు లేదు. నేరస్థులైనవారిని ఆయాదేశముల ప్రభుత్వములవారు అరెస్టుచేసి విచారణచేయుటలో తప్పులేదు.

ఫ్రెంచివారు 982 జర్మను విమానములను కూల్చిరట

అమెరికానుండి వార్త

(రూటరు)

లండను, ఆగస్టు 12:—

హాలెండు, బెల్జియములపై జర్మనీదండెత్తిన తర్వాత ఫ్రెంచివిమానదళములవారు 982 జర్మను విమానములను కూల్చిరి. తాము 806 విమానములు పోగొట్టుకొనిరి. అయిదు జర్మనులకొక ఫ్రెంచి విమానముచొప్పున ఫ్రెంచివారు పోరాడిరి, అని ఫ్రెంచివిమాన శాఖ సహాయ మంత్రి తెలిపినట్లు అమెరికా అసోసియేటెడు ప్రెస్సువార్త పంపినది.

బ్రిటనుపట్ల ద్వేషభావ ప్రకటన

టోకియోలో బ్రహ్మాండమగు పౌరసభ

జపాను పతాకముతోపాటు ఇటలీ జర్మని పతాకములు ఎగురవేయబడుట

టోకియో, ఆగస్టు 12:—

నేటిదినము టోకియోలోని హైడుపార్కులో బ్రిటను పట్ల ద్వేషభావము ప్రకటించుటకై బ్రహ్మాండమగు పౌరసభ జరిగినది. దాదాపు లక్షమంది ప్రజలు ఈ సభకు వచ్చియుండిరి. బ్రిటనుపట్ల ద్వేషభావము ప్రకటించు వాక్యములు అట్టలపైవ్రాయబడి సభయందు దర్శనమిచ్చుచు యుంచబడెను. జపానుపతాకముతోపాటు ఇటలీ జర్మనీల పతాకములు సభలో ఎగురుచుండెను. బ్రిటిషురాయబారికార్యాలయముయెదుట పోలీసుకాపలా యుంచబడెను. బ్రిటనుపట్ల ద్వేషభావము ప్రకటించుచు తగు ప్రతిక్రియలు సలుపవలయునని ప్రభుత్వమువారిని కోరుచు ఈసభలో మూడు తీర్మానములు గావింపబడెను. సభ ముగిసినపిమ్మట ప్రజలు గుంపుగ బ్రిటనురాయబారికార్యాలయమునకువెళ్లి ద్వేషభావము ప్రకటించెదరని తలపబడెనుగాని ఇట్లు జరుగలేదు.

సైన్యవాహకనావ మునుగుట

120 మంది జననష్టము

(రూటరు)

లండను, ఆగస్టు 11:—

అధికార ప్రకటన ఒకటి యిట్లు తెలుపుచున్నది:—

మహమ్మదాలి ఎతకబీరను నావ సైన్యవాహకనావగా పనిచేయుచుండగా టార్పెడో చేయబడి ముంచబడినదని అడ్మిరాల్టీవారును, యుద్ధకార్యాలయమువారును ప్రకటింపవలసి వచ్చినందుకు విచారించుచున్నారు. ఆ నావలో నుండిన 860 మందిలో మిగిలిన 740 మందిని నేలకు చేర్చినారు

ఆ నావ అట్లాంటికులో టార్పెడో చేయబడి ముంచబడినది. మిగిలినవారు ఒక స్కాట్లాండులేవుకు చేర్చబడిరి. ఆ నావ సైనికులను, యుద్ధవాహికులను తీసుకొని పోవుచుండెను.

జర్మను యూబోటు రాత్రివేళ ఆనావపై టార్పెడోవేసినది. 120 మంది కనబడుటలేదు. వారిలో ఎక్కువమంది నిద్రపోవుచుండిన సైనికులు. సముద్రము అల్లకల్లోలముగ నుండినందున ప్రాణరక్షకపడవలనుదింపి, పంపుట కష్టమయినది. నావ రెండుగంటలలో మునిగిపోయినది. సముద్రములోనికి దూకినసైనికులు చాలామంది మునిగిపోయిరి. నావవైద్యుడు, సైనికవైద్యుడు తమక్షేమం చూచుకొనక గాయపడినవారికి సేవ చేయుటలో అద్భుతముగ పనిచేసిరని ఆనావ మేనేజరు కాంటీ తెలిపెను. ఆ ఖరు ప్రాణరక్షక పడవవెళ్లునప్పుడు తనకు కొగితము లిచ్చి, కెప్తాను నావమీదనే ఉండెనుగాని ఆ తర్వాత అతనిని చిన్న తెప్పలో చూచితిని కాంటీచెప్పెను. తన స్థయిర్యముచే కెప్తాను ఎల్లరకు ఆదర్శముగానుండెను. అతడును ఇద్దరు వైద్యులును కనబడుటలేదు. వారు మరణించిరని తన ఊహయనికూడ మేనేజరు తెలిపెను.

ఈజిప్టురాజు ఫరూకుగారు తమ భార్యతో ఈ నావలోపెళ్లి అయిన తొలిదినములలో కొంతకాలము ఆనందముగ గడిపినదినకూడ అతడు తెలిపెను.

అమెరికాకు 162 మంది బ్రిటిషు పిల్లలు చేరుట

మరి వేయిమందిని బంధువులు తెప్పించుకొందురు

న్యూయార్కు, ఆగస్టు 12:—

162 మంది బ్రిటిషు పిల్లలను తీసుకొని బ్రిటిషు ప్రయాణికనావ ఇవాళ ఇక్కడికి వచ్చినది.

మరి వేయిమందిని తెప్పించుకొందురు

మరి వేయిమంది బ్రిటిషు పిల్లలను, వారిని పూర్తిగా పోషించగల బంధుమిత్రుల తరపున బ్రిటను నుండి యూనైటెడు స్టేట్సుకు తెప్పించెదరని యూరోపియను పిల్లలరక్షణ సంఘమువారు తెలుపుచున్నారు.

జర్మను యుద్ధఖైదీలు

లండను, ఆగస్టు 12:—

ఆగస్టు 8 న బ్రిటిషుఅధీనంలోనున్న జర్మను ఖయిదీలపట్టికలో ప్రకటింపబడినవారు కొక, ఇప్పుడు 12 మంది జర్మను నౌకాదళమువారు 33 నగు పైన్యములకు చెందినవారు, 35 విమాన దళమువారు యుద్ధఖయిదీలుగా నున్నారు.

(రూటరు)

ఆల్బేనియానాయకుని హత్య

గ్రీసువైగావింపబడినఆరోపణలు నిరాధారమైనవి

ఇటలీ న్యూస్ ఏజెన్సీ ప్రచారమును గ్రీసుప్రభుత్వము ఖండించుట

ఏథెన్సు, ఆగస్టు 12:—

ఆల్బేనియానాయకుడును గ్రీస్ ఆల్బేనియా సరిహద్దులబద్దనున్న సియామూరియా ప్రాంతము ఆల్బేనియాకు చేరవలయునని ఆందోళన జరిపిన వారును అగు దౌతుహాగియాను గ్రీస్ ఏజెంట్లు హత్యచేసి, ఇట్టి ఆందోళన జరుపు ఇతరులకు హెచ్చరిక వంతలను సియామూరియా ప్రాంతపు గ్రామములలో ఊరేగించిరని నిన్నటిదినము ఇటలీ న్యూస్ ఏజెన్సీ వారొకవార్త ప్రకటించిరి.

ఈవార్త నిరాధారమైనదని తెలుపుచు గ్రీసు ప్రభుత్వమువారీక్రింది ప్రకటన గావించిరి:—

ఆల్బేనియా నాయకుడు దౌటుహాగియాను గ్రీస్ ఏజెంట్లు హత్యచేసిరని ప్రకటింపబడిన వార్త కేవలము నిరాధారమైనది. దౌటుహాగియా ఆల్బేనియా ప్రజానాయకుడు కొనసియను, ఒకబందిపోటు దొంగయనియు గుర్తెరుగవలెను. రెండు నెలలక్రితము ఇరువురు ఆల్బేనియనులు హాగియాను చంపి ఆల్బేనియా సరిహద్దులుదాటి గ్రీస్ ప్రవేశించిరి. గ్రీస్ అధికారులు వీరిరువురను అరెస్టుచేసిరి. అరెస్టుచేయబడిన ఇరువురిని ఆల్బేనియా ప్రభుత్వము వశమొనర్పవలయునని ఆల్బేనియా న్యాయశాఖ మంత్రి కోరగలరని ఏథెన్సులోని ఇటలీ రాయబారి గ్రీస్ ప్రభుత్వమువారికి జూలై 15–వ తేదిన సూచించిరి. కాని ఈ విషయమై ఇంతవరకు ఆల్బేనియాప్రభుత్వమువారెట్టి కోరిక తెలుపలేదు.

లేటుహాగియా తలపియమూరియా గ్రామములందు తిప్పబడెనువార్త అసత్యమైనది. సిటుమూరియా ప్రాంతము నందలి పరిస్థితులగురించి ఇటలీ న్యూస్ ఏజెన్సీ తెలిపిన వివరములు నిరాధారమైనవి. గ్రీసు సరిహద్దుల వ్యాప్తి తగ్గింపబడినను ప్రస్తుత మేర్పరుపబడిన గ్రీసు ఆల్బేనియా సరిహద్దులు ఖాయమైనవని గ్రీసువారు అంగీకరించుచున్నారు. ప్రస్తుతము సియామూరియా ప్రాంతములో 65074 మంది ప్రజలున్నారు. వీరిలో 18109 మంది ఆల్బేనియాజాతికిచేరిన మహమ్మదీయులు. వీరు గ్రీసు పౌరులతో కలసి ఎట్టి విభేదములు లేక జీవితములు గడుపుచున్నారు. ఆల్బేనియా నుండి ఇటాలియనులు తరుమగొట్టబడుదురని గ్రీసు ప్రభుత్వాధికారులు అభిప్రాయములు తెలుపుచున్నట్లు ఇటలీ న్యూస్ ఏజెన్సీవారు ప్రకటించిరి. ఇది కేవలము నిరాధారమైన ఆరోపణయని వేరుగ చెప్పుట అవసరము.

ఆకాశాధిపత్యము సంపాదించుట

డఫ్‌కూపరుగారి ప్రసంగము

(రూటరు)

లండను, ఆగస్టు 11:—

ఇవాళరాత్రి పసెక్సులో సౌతువుడ్డుఫర్డులో క్రికెట్కిరిసివపథలో డఫ్‌కూపరుగారు ఉపన్యసిస్తూ, "సముద్రాధిపత్యమును మనము ఎలానిలుపుకొనుచున్నామో, అంతత్వరగానే ఆకాశాధిపత్యమును పొందుచున్నాము, అని పల్కిరి. వేదికపై కూర్చుండిన చర్చిలుపతిగారికి గొప్పస్వాగత మొసగబడినది.

డఫ్‌కూపరుగారింకా ఇట్లు పలికారు:—

"మనకంటే శత్రువుకు సంఖ్యాబాహుళ్యముండినది. ఇంకను ఉండవచ్చును. కాని, మనము శత్రువు నెదిరించిన ప్రతి పోరాటములోను అతని ఆధిక్యము తగ్గుచున్నది. మన ఆశలు బలమగుచున్నవి. ఇవాళనే ఆకాశాన్నుండి 50 జర్మనువిమానములను ఊడబీకేసాము. ఇన్నిసంవత్సరాలుగా సన్నాహంచేస్తున్నవారు ఇలాంటిక్లిష్టసమయమున యంత్రములతో, అంతకన్న ముఖ్యముగా, పైలట్లలో, అక్కువతనమును ప్రదర్శించడం గమనింపదగినసంగతి. పగలు రాత్రి మనపైట్లు జగడాని దూకుతారుకాని శత్రువు కనబడగానే, అతడు ప్రాయికముగా పారిపోతాడు. ప్రతియుద్ధానంతరము మనవిమానములు శత్రువిమానములతో సమానసంఖ్య యగుచున్నవి మనము ప్రపంచములోని అన్నిసముద్రములపై ఈవరకే చలాయించు అధికారమును ఆకాశములోకూడా స్థాపించేదినము అతిసమీపమునకు వచ్చుచున్నది"

బాల్టికురాజ్యాలలో సోవియట్ రాయబారాలు

మూసివేయవలెనని ఉత్తరువులు

మాస్కో, ఆగస్టు 12:—

బాల్టికు రాజ్యాలలోని రాజ్యాంగ ప్రతినిధి, రాయబార కార్యాలయము లన్నింటినీ ఆగస్టు 25 నాటికి మూసివేయు ఏర్పాటు చేయవలసినదని విదేశవ్యవహార కమిషాయిలు ఉత్తరువు చేసినది. లిథువేనియా, లాట్వియా, ఎస్తోనియా నోటీసులు [illegible] చేత ఇలాచేయబడినది. (రూటరు)

విజయ సమయమున ఫ్రాన్సు హాజరు కావలెను

గాల్ నేనాని సంకల్పము

విచీవృద్ధులు తమదేశానికి ద్రోహము చేసారు

లండను, ఆగస్టు 12:—

విచీమనుష్యులు ఫ్రాన్సును లొంగిపోవునట్లు మాయముచేసిన సమయంలోకూడ ఫ్రాన్సుకు యుద్ధ నిర్వహణకు కావలసినంత గొప్ప బలముండినది. అని గాలీసేనాని ప్రపంచానికంతా రేడియోలో ఉపన్యసిస్తూ చెప్పెను.

"శత్రువు యొక్క జిత్తులు, అతని అనుచరుల అబద్ధాలు కలసి, అసహ్యమైన యుద్ధ విరమణ పత్రములనుమా దేశము అంగీకరించునట్లు చేసినవి. యుద్ధవిరమణ తర్వాత గడచిన కొద్ది వారాలలోనే ఎంత ద్రోహముచేయబడినదో బయటబడినది. విచీవృద్ధులు చెప్పినట్లుగాక అస్త్రసంన్యాససమయప్పుడు కూడా ఫ్రాన్సుకు యూరపులో రెండవదిగా నుండిన యుద్ధనౌకాదళము, గొప్పవిమానదళము, విస్తారమైన సామ్రాజ్యమును ఉండినవి. బ్రిటిషు సామ్రాజ్యముయొక్క నౌకావిమాన, సైనిక సన్నాహాలు అత్యుచ్చస్థితిలో నున్నవి. విస్తారమైన ఆయుధసామగ్రి తయారుజేసే అమెరికా సహాయము చేయుటకంగీకరించినది. ఫ్రాన్సును మరింత సులభముగా బానిసగా నొనర్చుటకు గాను జర్మనులు దాన్ని భౌతికముగా నైతికముగా అణచివేయగోరుచున్నారని మాత్రము ఇప్పుడు స్పష్టమయినది. తన్ను ద్వేషించే శత్రువుగాని, తనకు దోహము చేసినమనుష్యులుగాని తన కేమైన చేస్తారని ఫ్రాన్సుకు ఇకమీద ఆశ ఏమీ పెట్టుకొనవీలులేదు.

మాది న్యాయమార్గము

శత్రువున్ను, విచీలోనున్న అతని సహాయులున్ను నన్ను, నాతో చేరిన మంచి ఫ్రెంచివారిని దేశద్రోహులన్నారు ఇంతకంటె మాకు మరి ఏడియు ప్రోత్సాహకరంగ ఉండబోదు. ఏలల, మా మార్గము న్యాయమనుటకు ఇంతకంటే మరేది స్పష్టముచేయదు.

విచీవారు చెప్పుచున్న ఫ్రాన్సు పునర్నిర్మాణము గురించి అగ్రహము రాకుండా ఎలాగుండగలను? వారు మమ్ము త్రోసిన అంధతమః కూపములో వారేమి పునర్నిర్మాణం చేయగలరు? విదేశలసవారికి తమ్ము తాము గొలుసులతో కట్టుకొన్నవారికి విధేయతతో హిట్లరు సుఖము, మనులోనీ గాడిదెల కాళ్లదెబ్బలు తినుటకన్న మరేమి ఉపయోగముండును? ఈ పరీక్ష యెంత విషమముగానున్నా, శత్రువుపై విజయము గాంచగలసుదుమని ఫ్రాన్సు ఆశతోనుండవలెను. తాత్కాలికముగా యుద్ధభూమినుండి పరారియైపోయినా, పోరాటము మానకుండ, విజయసమయమున ఫ్రాన్సు హాజరయి ఉండవలెననియే నా ఏకైకవాంఛ, సంకల్పము, అని గాలీసేనాని చెప్పెను. (రూటరు)

జిబ్రాల్టరుపై విమానదాడులు

నష్టము అతి స్వల్పము

లండను, ఆగస్టు 12:—

ఇటీవల జిబ్రాల్టరుపై జరిగిన విమానదాడుల ఫలితమును విదేశపత్రికలు ఎక్కువచేసి చెప్పుచున్నవి. అసలు సత్యమేమనగా, నష్టము లెక్కజేయదగినదిగాదు. జననష్టము స్వల్పము. అన్ని సందర్భములకు జిబ్రాల్టరు సిద్ధంగా నున్నది. వాటి నెదుర్కొనడానికి కావలసినంత బలసంపత్తి అక్కడ నున్నది.

ఫ్రెంచి సుప్రీంకోర్టు

యుద్ధనేరవిచారణ ఇవాళ ప్రారంభ మగును

లండను, ఆగస్టు 12:—

"ఫ్రెంచిసుప్రీం కోర్టు మంగళవారము నాడు రియోంలో సమావేశమైనప్పుడు, యుద్ధనేర "విచారణలో ప్రాసిక్యూటరుగ స్సినోనేనానిశేసు ప్రారంభించును"అని లియాన్సురేడియో తెలుపుచున్నది.

ఆనాక్రమిత రాజ్యములోని పైన్యములు ఇక మూడురోజులలోగా పూర్తిగా ఇంటికి పంపివేయబడునని కూడ లియాన్సురేడియో తెలుపుచున్నది.

స్పెయిను నావలకు ఉత్తరువు

శుద్ధ అబద్ధము

లండను, ఆగస్టు 12:—

స్పెయిను నావలను [illegible] పడినదని ఉత్తరువు లీయబడినవార్తలు [illegible] నిపత్తిలు బొల్లగా [illegible] అంటున్నారు. అలాంటి ఉత్తరువులు [illegible] లేదు. స్పెయిను నావలను [illegible] వాళ్ళ [illegible] (రూటరు)

భారతీయులందరకు ఏకైక న్యాయశాస్త్రము

లా కళాశాలలో శ్రీసత్యమూర్తిగారి ఉపన్యాసము

అంతర్జాతీయ ధర్మము అంతరించినది

చెన్నపురి, ఆగస్టు 13:—

భారతీయులైన వారందరికీ ఏమతము వారైననూ, ఒకే న్యాయశాస్త్రము ఉండవలసిన అవసరము ఈ దినములలో హెచ్చుగా గనిపించుచున్నది; అని నిన్న సాయంత్రము లా కళాశాల విద్యార్థి సంఘ ప్రారంభోపన్యాసము గావించుచూ శ్రీ ఎస్. మూర్తిగారు నుడివిరి.

ఇంకను ప్రసంగ సందర్భమున వివిధ న్యాయశాస్త్రముల వివరించుచూ ఇటుల చెప్పిరి:— ముహమ్మదీయుల న్యాయశాస్త్రము ఇతర న్యాయశాస్త్రముల కంటె మిందంజ వేసినదని అంగీకరింపక తప్పదు. అందు స్త్రీలకు పురుషులకు సమానహక్కు లుండుట ప్రశంసనీయము. కాని న్యాయశాస్త్రము మార్చుటకు వీలులేదు. అది శాశ్వతము అనువారితో నే నంగీకరింపజాలను. ఇంకను ముస్లింలకు సంబంధించిన విషయములన్నీ ముస్లిములే విచారింపవలెనను విషయములో గూడా చాల అసందర్భమని నా అభిప్రాయము.

చట్టములు

ప్రస్తుత దినములలో చట్టములు చాలా తొందరగా అవసరతకగా చేయబడుచున్నవి. ఒకనాటి పుదయము బిల్లు ప్రకటించుట మరునాడే శాసనసభ సమావేశమగుట, ఆనురునాడే ఆబిల్లు శాసనమగుట జరుగుచున్నది. అట్లుగాక బిల్లులు, అనుభవజ్ఞులచే తయారుచేయబడవలెను. ఆంగ్ల దేశములో ఇటుల జరుగుచున్నది. సభ్యులు లెచ్చు సవరణలుగూడా అనుభవజ్ఞులచే సవరింపబడవలెను. బిల్లు సవరణలు పూర్తి అయిన తరువాత వాటిని ముద్రించి వారంపదిహేనురోజులు వాటిని పరిశీలించుటకు శాసనసభ్యులకు పంపి, తగిన సావకాశము నివ్వవలెను.

ఏకన్యాయశాస్త్రము

హిందూ న్యాయశాస్త్రమంతయు, హిందూ శాస్త్రముల ననుసరించి పునర్విమర్శ చేయవలెను. ఇందులకు అనుభవజ్ఞులగు న్యాయవాదులు, న్యాయమూర్తులు గల ఒక పరిశోధక సంఘమును నియమింపదగును. హిందువులైనను, ముస్లిములైనను క్రైస్తవులైనను, భారతీయులైనను వారికందరికీ ఏక న్యాయశాస్త్ర మవసరము. వివాహమునకు, విడాకులకు, ఆస్తి వారసత్వముల హక్కుల సందర్భమున ఒకే న్యాయశాస్త్రముండి, న్యాయము అన్నిమతములవారికి ఒకరీతిగ జరుగుచున్నచో, దేశభావిమతి క్షేమదాయకముగ నుండును. ఈ మార్పుచేసిన అకాశమువిరిగి క్రింద పడదు. ఇది దుస్సాధ్యము గూడా గాదు. న్యాయము అందరకు జరుగుటకుగానూ, 25 ఏండ్లక్రిటపు కేసులన్నిటిని పుల్లేఖింప వీలులేదను నిబంధన యుండవలెను.

అంతర్జాతీయ ధర్మము

మానవ ప్రపంచము అనాగరిక సిద్ధాంతములచే పాలింపబడరాదు. ప్రస్తుతము అంతర్జాతీయ ధర్మమనునది అంతరించినట్లున్నది. అయినను ఈసంగ్రామానంతరము తిరిగి అంతర్జాతీయధర్మము నెలకొనగలదని ఆశించుచున్నారు. దౌర్జన్యము దేశముల బలాబలము తేల్చుట కుపయోగింపబడినను, దేనికైన ఒకహద్దు ఉండవలెను.

న్యాయవాదులరించి తెలుపుచూ, భవిష్యత్తు అంత సంతోషదాయకముగ లేకపోయినను న్యాయవాదులు నిరాశచెందరాదనియు భారతదేశ మునకు స్వతంత్రముచ్చుటతో వారి భవిష్యత్తుగూడ భాగ్యవంతము కాగలదనిరి.

కోలారు బంగారుగనుల సమ్మె

లాలామంది పనివారు పనిలో చేరుట

చెన్నపురి, ఆగస్టు 12:—

ఇక్కడకు వచ్చిన పైత్రికేటు వార్తలబట్టి కోలారు బంగారుగనుల సమ్మెదాగ్లు చాలామంది నేడు పనిలో చేరినట్లు తెలుస్తున్నది. మైసూరు గనులలో నూటికి 75 మంది, ఊరిగంలో చాంపియన్ రీఫ్సులో నూటికి 50 మంది, నందిద్రుగ్ గనులందు నూటికి 20 మంది పనిచేరిరని తెలియుచున్నది. ఈ సమ్మెపరిస్థితులను శ్రీ వి. వి. గిరిగారు తెలిసికొని పనివారు పనికిచేరవలెనని సలహాయిచ్చినట్లును అందుమీదట పనివారు పనిలో చేరిరనియు నెంచబడుచున్నది. మైసూరు ప్రభుత్వమువారు పనివారి కోర్కెలను న్యాయముగా తృప్తిపరుపగలరని గిరిగారు పనివారికి నచ్చచెప్పినట్లున్నది. గిరిగారి సలహా అంగీకరించి, చాలామంది పనివారు పనిలో చేరిరి. (అ. ప్రె)

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, ఆగస్టు 13:—

పవరను 1-కి (టోకుధర)		28-5-0
పవరను 1-కి (చిల్లరధర)		28-5 6
మింటుబార్ గోల్డుతులము 1-కి	(రేటి)	41-9 6
,, ,,	(నా)	41-11 3
గోల్డుమూసా తులము 1 కి		41-1-6
సీసువెండి తులము 100-కి	(రేటి)	64-2 0
వెండి ,,	(నాయి)	63 3 0
వెండితులము 1-కి		0-11 0

పచ్చయప్పకళాశాల నూతన భవనములు

మదరాసు గవర్నరుగారు తెరచుట

సాశ్రమ విద్యాసంస్థగ మారుట

మదరాసు, ఆగస్టు 13:—

పచ్చయప్ప కళాశాల నాచారులు సైన్సుశాఖ నూతన భవనముల ప్రారంభోత్సవమును మదరాసు గవర్నరుగారు నిన్న సాయంకాలం జరిపిరి. కళాశాల గడచిన జూలయిమాసమునందే తెరువబడి, నూతనభవనములు అప్పటినుండి వాడుకలో నున్నను నామకాః ప్రారంభోత్సవం వేరొకపాటి గవర్నరుగారిచే జరిపించబడెను. గవర్నరుగారు వచ్చువేళకు 5-10 గ. పరిగావ్వము పడుచుండినను, యూనివర్సిటీ ట్రేయినింగు కోరు (సైనిక దళం) వారి గౌరవార్థం బారులుతీర్చి నిలచియుండగ, గవర్నరుగారు ముందుగా వారిని సందర్శించి, వారిచర్యను ప్రశంసించిరి.

సభకై ప్రత్యేకముగ పందిరివేసి అలంకరించబడెను. గౌ. వి. శ్రీనివాసశాస్త్రి, సర్ మహమ్మదు ఉస్మానుగార్లు, హైకోర్టు జడ్జీలు, అన్ని కాలేజీల ప్రధానాధ్యాపకులు, సామి వెంకటాచలం చెట్టిగారు, బక్షీరు అహమ్మదుగారు మున్నగువారు వచ్చియుండిరి.

పచ్చయప్ప ట్రస్టుబోర్డు అధ్యక్షులగు డా. ఎ. లక్ష్మణస్వామి ముదల్యారుగారు, గవర్నరుగారిని ప్రారంభోత్సవం జరుపగోరుచు, దక్షిణ ఇండియాలో గత శతాబ్దాలో విద్యాభివృద్ధికి యీకళాశాల ఎట్లు తోడ్పడినది తెలియజేసిరి. 1842 లో యీ కళాశాల ఎలిమెంటరీ పాఠశాలగ ప్రారంభింపబడి, తరువాత హైస్కూలై, 1880 లో సెకండుగ్రేడు కాలేజిగాను, 1889 లో ప్రథమ తరగతి కాలేజిగను మారినది. 1924 లో ఆనర్సు తరగతులు చేర్చబడినవి. 1913 నుండి కాలేజీ సాశ్రమ విద్యాసంస్థగ మార్చవలెనని ట్రస్టీలు ప్రయత్నించుచుండిరి. అపుడు హాస్టలు కట్టబడెను. 1935 లో ప్రభుత్వమువారికి స్కీము దాఖలుచేసి సగము ఖర్చు గ్రాంటు కోరగా ప్రభుత్వం మారుటచే ఫలించలేదు. 1937 జులయిలో ప్రధానిగ నున్న సి. రాజగోపాలాచారిగారిని దర్శించగా వారు అనేక అడ్డుప్రశ్నలు వేసి, ఆలోచించెదమనిరి. ప్రభుత్వ శాఖలలోనే అనేక మితవ్యయ విధానములు అనుసరించుచుండుటచేతను, యూరోపులో సంగ్రామము ప్రారంభ మగుచుండుటచేతను, తమ ఆశ ఫలించదని ట్రస్టీలు తలంచుచుండిరి ఇంతలో 1938 మే 10 తేదీన రూ 8 47 లక్షలు ప్రభుత్వమువారు గ్రాంటు చేసెదరని ఉత్తరవు రాగానే అమితానందమయ్యెను. ఇపు డీస్కీము పూర్తియైనందున అప్పటి ప్రధాని, విద్యామంత్రి మున్నగు అధికారులకు కృతజ్ఞత తెల్పుచున్నాము. ఈ భవనముల శంకుస్థాపనోత్సవం 1939 మే 28 తేదీన గవర్నరు ఎర్స్కిను ప్రభువుగారు జరిపిరి. ఈ నూతన భవనములు కడువిశాలముగ వివిధశాస్త్రములబోధన అనేక క్రొత్తతరగతులకు తగియున్నవి కావున, గణితశాస్త్రమునందు ఆనర్సు తరగతి, ఫిజిక్సు కెమిస్ట్రి బి. ఎస్. సి. తరగతులుగూడ యేర్పాటు జేసితిమి. అంతేకాక ఓరియంటలు డిగ్రీ తరగతులు, విద్యాను తరగతులను గూడ, రాష్ట్రమంతకు మున్ముందు యీ కాలేజీలోనే యేర్పాటు చేయబడెను. త్వరలో తెలుగు సంస్కృతము నందు గూడ ప్రాచ్య భాషా బిరుదు పరీక్షలకు తరగతులు యేర్పాటుచేసి, యీకళాశాలస్థాపకుని ఉద్దేశము నెరవేర్పదలచితిమి.

ఈకళాశాలయందు ఈయేడు స్త్రీలనుగూడ చేర్చుకొని, వారికి తగుసౌకర్యములు కలుగచేయబడెను. పిలయింతత్సరలో బహుశః వచ్చే ఏడాదిలో ఈ సరస్వతీలయము అన్నితరగతుల వారికి తెరువవలచితిమని తెలిపిరి. (హర్షము)

డా॥ మొదల్యారుగారు యూరోపులో యుద్ధపరిస్థితులగూర్చి తెల్పుచు బ్రిటిషువారి విజయముకొరకు సభవారందరు ప్రార్థించుచున్నామనిరి.

చెట్టినాడు కుమారరాజాగారు రూ 2000, ఇంజనీరు శింగారువేలు మొదల్యారుగారు రూ 20,000 రా॥ బి॥ వి. తిరువేంగడత్తానుగారు రూ2000) చందాలు ఒసంగుటచే యీభవన నిర్మాణము సాధ్యమయినదని తెలిపి వారికి కృతజ్ఞత దెల్పుచు, ఇకను ఉపాధ్యాయులందరికి నివాసములు కాలేజీచేరువనే నిర్మించినగాని సాశ్రయవిద్యాధ్యేయము పూర్తిగా నెరవేరదుగావున, ప్రజలు ప్రభుత్వము నింకను ఎక్కువ తోడ్పడవలసి యున్నదని విన్నవించిరి.

సర్ మణ్ణుస్వామిచెట్టి, డా॥ సి. ఆర్. రెడ్డి, సర్ కె. వి. రెడ్డి, సర్. సి. పి. రామస్వామియ్యరుగార్లు పంపిన సందేశములు చదువబడెను.

గవర్నరుగారు

గవర్నరుగారు భవనములు తెరువబడినట్లు ప్రకటించుచు, తమకీ అవకాశము కలిగించినందుకు ట్రస్టీలకు కృతజ్ఞత దెలిపిరి ఇంకరెండేండ్లలో యీకళాశాల శతాబ్దోత్సవము జరుపగలదనియు, అపుడు మరల తాను తిమందరితో కలుసాగా నడుపగలనని ఆశించుచున్నాననియు తెలిపిరి. విశాలమగు నూతనభవనములు కట్టినందుకు విద్యాపోషకశాఖలు ఎక్కువ చేయుట ప్రశంసార్హముగ నున్నది. యీ నూతన భవనములు గత 98 సం॥లలో ట్రస్టీలు పడిన శ్రమకు, చూపినశ్రద్ధకు నిదర్శనము లనిరి.

(హర్షము)

ఈ భవన శంకుస్థాపన జరిపినప్పటికి యుద్ధ మేఘములే అలుముకొనియుండెను. ఇపు జరిగిన ప్రపంచయుద్ధము మదరాసులో మాత్రం యుద్ధప్రతిధ్వని యేవిధముగ వినబడుచున్నదనియు, ఇంగ్లాండులోను యితర దేశములందు విద్యాసంస్థలు మూయవలసివచ్చెను. ఈ పూరిలో విద్యాసంస్థలు నిర్నిరోధంగా కొనసాగుటకు, యితరులు యుద్ధరంగమున మనకొరకు చేయుచున్న త్యాగములచే సాధ్యమయినదని జ్ఞాపకముంచుకొనవలె ననియు గవర్నరుగారు తెలిపిరి.

కుమారరాజా ముత్తయ్యచెట్టిగారు గవర్నరుగారికి సభ జరుపదంగా జరిపించినందుకు వందనము లర్పించుచు, డా॥ లక్ష్మణస్వామిముదల్యారుగారు ట్రస్టీలబోర్డు అధ్యక్షులుగా మిగుల శ్రమపడి కార్యము సాధించినందుకు ప్రశంసించిరి.

గవర్నరుగారి రాక నమునరించి బోర్డు స్వాధీనమునం దున్న పాఠశాలలన్ని రేపు మూయబడునని డా ముదల్యారుగారు ప్రకటించిరి.

గవర్నరుగారిని ఆర్టుకళాశాల భవనముల వద్దకు తీసుకపోయి అన్నిగదులు చూపించిరి ఆర్కిటెక్టు ఎల్. ఎం. చిటేలు, ఇంజనీరు ఇ. ఆర్. శ్రీనివాసాచారి, కంట్రాక్టరు పటేలుగార్లు గవర్నరుగారి తెరుకపరుచబడిరి.

బ్రిటను యుద్ధంలో గెలిచినపుడు స్వాతంత్ర్యంమీ కబ్బును

తపాలా ఉద్యోగుల సమావేశమున యఫ్. ఇ. జేమ్సు అధ్యక్షోపన్యాసం

మదరాసు, ఆగస్టు 12:—

అఖిలభారత పోస్టలు ఆర్. యం; యస్. మదరాసు సర్కిలు యూనియను 21 వ వార్షిక సమావేశము నిన్న ఉదయము ప్రాగ్రెసివు యూనియను స్కూలులో యఫ్. ఇ. జేమ్సు యం. యల్. ఏ. గారి అధ్యక్షతన జరిగెను.

శ్రీ జి. ఏ. నటేశన్ గారు సమావేశమును ప్రారంభించిరి. వారు ప్రారంభోపన్యాసము దిట్లనిరి. తపాలా ఉద్యోగులకేమైన యిబ్బందులు ఉండేయెడల వాటిని తొలగించుకొనుటకు తపాలా ఉద్యోగులు శాసనసభ్యులవద్ద వెళ్లి వారి సహాయము ఆశించరాదని యిటీవల ప్రభుత్వము గావించిన ఉత్తరవు సమంజసము కాదనియు, జేమ్సుగారు తమ పలుకుబడివల్ల అట్టి ఉత్తరవు అమల్లుపుచ్చుగా నుండకుండునట్లు చేయగలరనిరి. యుద్ధమందు బ్రిటను గెలిచినచో మనకు క్షేమమునకనియు లేనియెడల విపత్కరమనియు నుడివిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ యస్. వి. అప్పాదురై పిళ్లగారు ప్రతినిధులకు స్వాగతమిచ్చుచూ తపాలా ఉద్యోగుల యిబ్బందులను వివరించిరి.

అధ్యక్షోపన్యాసము

యఫ్. ఇ. జేమ్సుగారు అధ్యక్షోపన్యాసములో యిట్లు చెప్పిరి. తపాలాసర్వీసు ప్రయోజనము వ్యక్తీకరణకు తక్కువ ఉద్యోగుల భక్తిపురస్సరమగు సేవపై ఆధారపడియున్నది గాని డైరెక్టరు జనరలు లేక కమ్యూనికేషన్సు మెంబరు మీద ఆధారపడినది కాదు. అయితే పెద్ద ఉద్యోగులు తక్కువ ఉద్యోగులపట్ల దయాభిమానము జూపుచుండుట యిందుకు చాలా అవసరము. పోస్టలు యూనియనులు రెండుగా నుండుట సరికాదు. ఉభయ యూనియనులు ఒకటిగా చేరి ఉద్యోగుల శ్రేయోభివృద్ధికై పాటుపడుట మంచిది.

యుద్ధమువల్ల కలిగిన యీసదిగ్ధసమయమున బ్రిటను యుద్ధమున గెలిచేందుకు ప్రతిభారతీయుడు తోడ్పడుట అవసరము. ఇంగ్లండులో తీవ్రకార్మికవాదియగు క్లెమెంట్ ఎటిలీ గారు నేడు మంత్రివర్గములో చేరి యుద్ధవిజయమునకు కృషి సల్పుచున్నారు. ఇంగ్లండు అపజయము పొందుచో కార్మికులకు అధోగతి కల్గునని వారు సంపూర్ణముగా గ్రహించిరి. ఈఉదాహరణము అందరు అనుసరించదగును. ప్రభుత్వమువారి తప్పులు చెపుటకు కిది సమయముకాదు. యుద్ధముతో తమకేమి సంబంధము లేనట్లుగ మిట్టమొదట మాదేశమునకు ప్రసాదించు రాజకీయ హోదా ఏదియో వివరించవలెనని భారతీయ నాయకులు పట్టుపట్టుట వివేకముకాదు. ఇప్పటున్నను, యిప్పటు లేకపోయినను యుద్ధసమయ్యే యిరవసమస్యలకన్న నే డపారమైన ప్రాముఖ్యము వహించుచున్నది. యుద్ధం విజయవంతముగ ముగిసినచో ఇంగ్లండు ఇండియాలకు రెంటికిని స్వాతంత్ర్యము లభించగలదు

తీర్మానములు

తంతితపాలా డైరెక్టరు జనరలుగారు యుద్ధకార్యమునకు డబ్బు వసూలుచేయుటకై ప్రతి సర్కిలులోను ఒక కమిటీ ఏర్పరుపవలెనని సమావేశము తీర్మానించెను.

తపాలా ఉద్యోగులను మాటిమాటికి బదిలీ చేయుట కసమ్మతి తెలుపుచూ వేరొక తీర్మానము గావింపబడెను.

యఫ్. ఇ. జేమ్సుగారు అధ్యక్షులగను శ్రీ, సోమసుందర పిళ్లగారు ఉపాధ్యక్షులుగను శ్రీ పి. వి, రాజు మొదల్యారు కార్యదర్శిగను ఎన్నుకోబడిరి

మత దురభిమాన సంఘాలు

స్వరాజ్యం రాకుండా చేస్తున్నాయి

పండిత జవహరలాలుగారి ఉపన్యాసం

కాన్పూరు, ఆగస్టు 12:—

"మనదేశంలో యేర్పడిన మత దురభిమాన సంఘాలే మనదేశంలో యిప్పటికీ స్వరాజ్యం యేర్పడకపోవటానికి ముఖ్యకారణం. ఈ సంఘాలవారు నాజీలపద్ధతులను ఫాసిస్టుల పద్ధతులను కూడా అనుసరిస్తున్నారు. కాంగ్రెసువారు సామ్రాజ్యవాదులతో సమాధానం కలుగజేసుకొంటారన్న అభిప్రాయం దేశంలో చాలామందికి కలిగినట్టు స్పష్టమయింది. ఇదియెంతమాత్రం నిజంకాదు. భారత సంపూర్ణ స్వరాజ్యం కోసం యిప్పుడుకూడా కాంగ్రెసువారు శ్రద్ధగా పనిచేస్తున్నారు. ఇప్పుడు మన దేశంలో క్రొత్తగా చాలా సమస్యలు కలిగాయి మత దురభిమాన సంఘాలవారు కోరుతున్న విషయములకు దొరతనంవారు రంగీకరించకపోతే వారిటుపైని గూడ బ్రిటిషువారికి బానిసలుగా ఉండడానికే అంగీకరిస్తారు. గాని స్వరాజ్యానికి అంగీకరించరట. భారత సంస్థానాధిపతులు కూడ స్వరాజ్యానికి నిరోధకులుగానే ఉన్నారు. ఇటువంటి అనేక కారణాలవల్ల భారత కాంగ్రెసు సంఘంవారు పూనాలో కొన్ని మతములను దొరతనంవారు నెరవేర్తేనేగాని యుద్ధంలో భారతీయులు సహాయం చేస్తారన్న తీర్మానమును చేశారు" అని కాన్పూరులో గాంధీగారులో లెనినుపార్కులో యీవాళ సాయంకాలం జరిగినసభలో జవహరలాలుగారు చెప్పారు.

విద్యార్థుల సభలో జవహరలాలుగారి ఉపన్యాసం

ఈవాళ ప్రొద్దున్న కాన్పూరులో తిలకు హాలులో విద్యార్థుల సభ జరిగింది. ఆ సభలో నెహ్రూగారుపన్యసించారు.

"ఇప్పుడు విద్యార్థులగావున్నవారే యిటుపైని నాయకులవుతారు గనక వీరు త్వరలోనే గొప్ప బాధ్యతను వహించవలసివుంటుంది. అందుకు యిప్పటినుంచి వారన్నివిషయాలను శ్రద్ధగా తెలుసుకుంటూ తమ విధులను సరిగా నెరవేర్చడానికి సంసిద్ధులు కావలెను.

పశుబలంయొక్క ప్రాబల్యం

ఇప్పుడు ప్రపంచంలో బలంగలవాని దే రాజ్యంగావుంది. పశుబలం న్యాయధర్మాలను పూర్తిగా అడచివేసింది. బంపీలు లంచపు బలవంతులకు పాదదాసుల్లవుతున్నారు. విద్యావంతులైన విద్యార్థులు అనగా యువజనులు స్వరాజ్యమునకు నిరోధకులే అవతారు. ఇప్పుడు యూరపులోని అన్ని దేశాలలోను యువజనులు తమతమ దేశాల స్వాతంత్ర్యమును నిలుపుకోవడంనిమిత్తం శత్రువులతో పోరాడుతున్నారు. కాబట్టి మన దేశంలో యువజనులు కూడా స్వరాజ్యంకోసం చాలా శ్రద్ధగా పనిచేస్తూ వుండవలెను.

యుద్ధకాండ మిక్కిలి హానికరము

ఇప్పుడు యూరపులో ప్రతిదేశంవారును యుద్ధసన్నాహాలలోనే మునిగివున్నారు. ఈ రీతిగా అధ్యధికంగా యుద్ధసన్నాహాలను చేయడంవల్ల యుద్ధంవల్ల వారికి జయంకలిగితే కలుగుతుందేమో గాని ఆదేశాలలో ప్రజలు సారస్వత విజ్ఞానవిషయాలలో చాలా వెనుకబడిపోతారు. అందువల్ల దేశానికి చాలా హాని కలుగుతుంది.

ప్రపంచానికి భారతీయుల సేవ

భారతీయులలో అయికమత్యం కలిగినట్లయితే, వారు ప్రపంచానికి అత్యధికమైన సహాయం చేయగలుగుతారు. ఒక మనుష్యుడు ఎంత గొప్పవాడైనప్పటికి అతడొక్కడు ప్రపంచాన్నంతనుస్వాధీనపరుచుకొని సమస్త ప్రజలను బానిసలుగా చేయజాలడు. అంతర్జాతీయపరిస్థితులను సరిగా గమనిస్తూ వానిని బాగా గ్రహింపగలిగిన వారి సలహాలనే ప్రపంచంలో అన్నిదేశాలవారు కూడా అనుసరిస్తారు. భారతదేశ స్వరాజ్యంకంటె భారతీయులు సమస్త ప్రపంచానికి సేవచేయగలగడమే మిక్కిలి గొప్ప విషయం. భారతదేశానికి స్వరాజ్యం వస్తేగాని మనదేశీయులు ప్రపంచానికి పనుక్రమైన సేవ చేయజాలరు. ఇందునిమిత్తం ఇండియాలో యువజనులు ముఖ్యంగా శ్రమపడాలి.

సంఘంలో కట్టుబాటు

సంఘంలో కట్టుబాటు సరిగావున్నట్టయితే ప్రతివ్యక్తికిన్నీ సర్వతోముఖమైనఅభివృద్ధి కలుగుతుంది. సంఘంలో కట్టుబాటులేకపోవడంవల్లనే యిప్పుడు ప్రపంచంలో చాలా దేశాలలో ప్రబలమైన సంఘర్షణం జరుగుతూవుంది. ఈ యుద్ధంవల్ల అన్ని దేశాలలోను ప్రజలు అనేక క్రొత్తవిషయాలను తెలుసుకోగలుగుతారు. ప్రతిదేశంలోను నూతన పద్ధతి కూడా యేర్పడుతుంది. అందువల్ల అందరికీ చాలా వుపకారం కూడా కలుగుతుంది. ఇప్పుడు గొప్పగొప్ప సామ్రాజ్యాలవారు యీ యుద్ధంలో చేరివున్నారు. యుద్ధం ముగిసిన తరువాత కూడా వీటిలో కొన్ని సామ్రాజ్యాలు వుంటాయి కాని బ్రిటిషు సామ్రాజ్యం యిప్పుడున్న స్థితిలోనే యుద్ధానంతరం కూడా వుంటుందనే నమ్మకం నాకు కలగడంలేదు. ప్రపంచంలో భావికాలంలో యేదో ఒక దేశమువారు తక్కిన దేశాలన్నిటిని వశపరుచుకోవడం యాంత్రమాత్రం జరగదు. అన్నిదేశాలకు న్యాయం సమానంగా కలిగితేగాని ప్రపంచంలో శాంతి యేర్పడదు. యువజనులు యీలాటి ముఖ్యవిషయాలను ముఖ్యంగా తెలుసుకోవాలి మామూలు విషయాలకు ప్రాముఖ్యము నియ్యగూడదు.

ఇప్పుడు పాఠశాలలలో ఉపాధ్యాయులు మిల్లు యజమానులుగాను విద్యార్థులు మిల్లులలో పనిచేసే కూలీలుగాను వున్నారు. వీరికి నిరంతరం పరస్పర సహకారం వుండాలి గాని స్వామిభృత్యసంబంధం వుండగూడదు." అని జవహరలాలుగారు చెప్పారు. (అ. ప్రె)

జిన్నాగారి సందేహములు

వైస్రాయితో సంభాషణ

ముస్లింలీగు కార్యసంఘసభ వాయిదా

బొంబాయి, ఆగస్టు 12:—

భారతముస్లింలీగు అధ్యక్షుడు మహమ్మదాలీ జిన్నాగారు బొంబాయిలో యీవాళ మధ్యాహ్నం 3 గంటలకు రాజప్రతినిధితో 45 నిముషాలసేపు మాట్లాడారు. రాజప్రతినిధి ఆహ్వానించినందువనే జిన్నాగారు రాజప్రతినిధితో మాట్లాడారు.

భారత ముస్లింలీగు కార్యసంఘసభ వాయిదా

"నేనీ వాళ మధ్యాహ్నం రాజప్రతినిధితో మాట్లాడానుగాని ప్రభుత్వంవారిసూచనల సమగ్ర స్వరూపం దీనివల్ల నాకు యింకా తెలియలేదు. కాబట్టి భారత ముస్లింలీగు కార్యసంఘం సభను యీనెల 17వ తేదీని జరపడం అనవసరం గనుక ఆ తేదీని కార్యసంఘసభజరగదని మీరు కార్యసంఘ సభ్యులకందరికి వెంటనే తంతివార్తలను పంపవలెను" అని యీవాళ సాయంకాలం జిన్నాగారు లీగుకార్యదర్శి నవాబు లీకతు అలీఖాను(పంజాబు)గారికి బొంబాయినుంచి తంతి వార్తను పంపారు. (అ. ప్రె.)

యుద్ధసంఘము

నియమింపబడనున్న సభ్యులు

(మా ప్రత్యేకవిలేఖరి)

సిమ్లా, ఆగస్టు 12:—

సైనికసలహాసంఘము గత అక్టోబరు మాసములో సూచింపబడినంత పెద్దదిగా నుండదని తలంపబడుచున్నది. దీనిలో ముగ్గురు సంస్థానాధిపతులు, ముగ్గురు సంస్థానమంత్రులు, పంజాబు, సింధు, ఆసాము, బెంగాల్ రాష్ట్రముల ప్రధానులుగాని వారి ప్రతినిధులుగాని, మరి యైదుగురు, సవరు సంఘములో నుండురని తెలియుచున్నది. సంస్థానాధీశ్వరులలో బికనీరు, పాటియాలామహారాజు లుందురు. సంస్థానములమంత్రులలో సర్ అక్బర్ హైదరీ, సర్ మీర్జా ఇస్మాయేలు, శ్రీ గోపాలస్వామి అయ్యంగారు లేక సర్ కృష్ణమాచారిగారు నుందురు. రాష్ట్రముల మంత్రులు గవర్నరులచేతగాని, మంత్రుల సలహా పొందిన గవర్నరులచేతగానినియమింపబడుదురు. ఇతరులు కొద్దిగానుందురు. కాని వివిధ రాష్ట్రములకును, వివిధ మతములకును, భూస్వాములు యిత్యాది తరగతులకు తగిన ప్రాతినిధ్య మొసంగబడునని తలంపబడుచున్నది. (తంతి)

ఇండియా ప్రభుత్వ ఆర్థిక స్థాయి సంఘము

సిమ్లా, ఆగస్టు 12:—

ఇండియా ప్రభుత్వ ఆర్థిక స్థాయిసంఘ సభ యొకటి రాబోవు సెప్టెంబరు 9-వ తేదీని సిమాలో జరుపబడును. ఈ స్థాయిసంఘము యూడేండ్లకాలము రద్దుచేయబడి గత అసెంబ్లీ సమావేశమునే పునరుద్ధరింపబడెను. రాబోవుసభ కమిటీ మొదటిసభ కాగలదు. (అ. ప్రె.)

ఖాన్సర్లకు శిక్ష

లాహోరు, ఆగస్టు 12:—

జూను 21/22 తేదీలరాత్రులందు బంగారు మసీదులో అరెస్టుచేయబడిన 26 మంది ఖాన్సర్లు నేడు స్థానిక మేజస్ట్రేటుచే అక్రమసభ్యులయినందుకు చెరి మూడు నెలల శిక్ష విధింపబడిరి. వారు అక్రమసమావేశములు జరిపినందులకు మరి మూడు నెలల శిక్ష ఒసగబడెను. (అ. ప్రె.)

'ఆస్ప్రే' కంపెనీవారు నకలు మందులపై ఇంజంక్షనులు గైకొనిరి

ప్రఖ్యాతమైన "ఆస్ప్రే" మందును తయారుజేసిన మెస్సర్సు ఆస్ప్రే లిమిటెడు ప్రాపయిటర్లు నకలుమందులు తయారుచేసిన వారిపైన ఇంజంక్షనులు గైకొనిరి. న్యూరిస్టెన్సి లేబరేటరీ లిమిటెడువారు గాని వారి తాదేదారులు, ఏజెంట్లెవ్వరుగాని, "క్యాప్సూల్స్" అను మందును గాని "ఆస్ప్రే" యొక్క లేదు మార్కుకు గాని, పేరుకు గాని నకలుగా ఆండీ మరే యితర జౌషధమును గాని తయారుచేయుటకు అమ్ముటకు బ్రిటిషు ఇండియాలో నెక్కడను అవకాశములేకుండగ నిషేధించు కలకత్తా హైకోర్టులో శాశ్వతము ఇంజంక్షను పుచ్చుకొనిరి. ఇదేవిధముగ "ఆస్ప్రే" కాప్సూలు" అను పేరుతో ఓరియంటల్ కెమికల్ వర్క్సువారు నకలుమందును తయారుచేయకుండ ఇంజంక్షన్ ఉత్తరువును కలకత్తా హైకోర్టులోనే గైకొనిరి. ప్రజలందరును నకలు మందును మాని పొరపడక నిజమైన "ఆస్ప్రే" మందునే కొనివాడవలసినదనియు, "స్టీల్టయిలు" ప్యాకింగుతో భద్రము చేయబడిన "ఆస్ప్రే" మందునే వాడవలసినదని కంపెనీవారు హెచ్చరించుచున్నారు.

కార్పొరేషను కమిషనరుకి సహాయోద్యోగి

మదరాసు కార్పొరేషను కమిషనరుకి పెర్సనలు అసిస్టెంటుగ నుండుటకు పుత్తూరు (ద. కనరా) రివెన్యూ డివిజను ఆఫీసరు ఎం. వరదరాజులు నాయుడుగారిపేరు ప్రభుత్వంవారు శిఫార్సుచేసిరి.

మాంబళం సన్మార్గసంవర్ధనీసభ

పైసభ సర్వసభ్యసమావేశము ఆగస్టు 11 వ తేదీ ఉదయ 8 గం॥ కొత్తగరాతనవీధులోని గణేశ దేవాలయమున జరిగెను. 1939 సం॥ వార్షిక నివేదిక ఆమోదింపబడిన తరువాత కార్యవర్గమందు మూడు ఖాళీస్థానములకు శ్రీ టి. రామనాథయ్యగారు, శ్రీ యస్. రామస్వామి నాయుడు, రా॥ సా॥ విల్వనాథమొదల్యారుగార్లు ఎన్నుకోబడిరి. దేవాలయ నిర్మాణ కార్యమునకు సభ్యులు శక్తివంచనలేక యత్నపడవలెనని అధ్యక్షుడు విన్నవించెను. వందనములతో సభ ముగిసెను.

ఉద్యోగుల మార్పు

మదరాసు, ఆగస్టు 13:—

శ్రీ వి. సత్యనారాయణ నాయుడుగారు, కృష్ణా జిల్లా తాలీద్రాను నెల్లూరు జనరలు డ్యూటీ డిప్యూటీ కలక్టరుగ నియమింపబడిరి.

మహమ్మదు సుల్తాను మెహిరద్దీను సాహేబుగారు నెల్లూరు జనరలు డ్యూటీనుండి ట్రెజరీ డిప్యూటీ కలక్టరుగ మార్చబడిరి.

ఏ. చల్లస్వామిగారు సబు రిజిస్ట్రారు, మదరాసు, చంగల్పట్టు జిల్లా రిజిస్ట్రారుగారు వి. వెంకట్రామయ్యరుగారి స్థానే నియమింపబడిరి.

ఆర్, కృష్ణమూర్తి అయ్యరు జిల్లా బోర్డు ఇంజనీరు అనంతపురం జిల్లాలో తాడిపత్రి బ్రిడ్జి ఇంజనీరుగ నియమింపబడిరి.

ఆర్. గిల్లెటిగారు గూడూరు డివిజను (నెల్లూరు) సబు కలక్టరుగ నియమింపబడిరి.

నేటి వర్తమాన వార్తలు

బొంబాయి, ఆగస్టు 13:—

బొంబాయి వర్తమాన మార్కెటులలో నేటి మధ్యాహ్నము 2-35 గంటకు వర్తమాన లీక్రింది విధముగా నున్నవి:—

బ్రోచ్ జూలై-ఆగస్టు 1940	179-8-0
,, న్యూ ఏప్రిల్-మే (1941)	194-12-0
ఉగ్రా డిసెం-జనవరి	172-4-0
బెంగాలు డిసెం-జనవరి	137-8-0

(అ. ప్రె.)

మాల్టాపై శత్రువిమానములు

బాంబులువేయక వెళ్లిపోవుట

మాల్టా, ఆగస్టు 12:—

నిన్న మధ్యాహ్నం శత్రువిమానములు మాల్టా సమీపించినవి గాని బాంబులు వేయకుండ తిరిగి వెళ్లిపోయినవి.

ఛేంబర్లేనుగారు శుశ్రూషాలయమును వదులుట

లండను, ఆగస్టు 12:—

తాము ఇటీవల శస్త్రచికిత్సపొందిన శుశ్రూషాలయమునుండి నెవిలు ఛేంబర్లేనుగారు వెళ్లినారు. వారి సతితోకూడ గ్రామభాగములలో కొన్నాళ్లు విశ్రాంతికొరకు పోయినారు.

ప్రకటన

మదరాసు కార్పొరేషన్

రిపిన్యూ శాఖ

దిగువ నుదహరించిన డివిజన్లలో వృత్తిపన్ను చెల్లించువారికి ఇందుమూలముగా తెలియ

లండను మార్కెట్టు

(రూ. ప్రై. కేబిల్)

లండను, ఆగస్టు 12:—

స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారము మందముగా ఉండినూ ధరలు నిలుకడగా నుండెను. అంతర్జాతీయపరిస్థితులు అస్థిరముగా నుండియూ, జర్మనీ బాంబులవెల స్థిరముగానుండెను. గిల్టు ఎడ్జ్డ్ లు ప్రారంభమున హెచ్చినధరలు నిలుకడగా ఉండలేదు. పారిశ్రామిక వాటాలవిలు కొద్దిగా పెరిగెను. బాల్టిక్ రిటు వ్యాపారము తక్కువలోనే కొనసాగుచుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకపర్విస్)

లండను వెండి బంగారు

	లండను, ఆగస్టు 12:— కడపటి ధర	నేటిధర
బార్ సిల్వర్	23 1/2	23 1/2
డాలరుతో	22 5/8	22 1/2
కాన్సోలిడేటెడ్ బంగారు పా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

	లండను, ఆగస్టు 12:— కడపటిధర	నేటిధర
కామాయిపత్రములు	81 1/2% పా 64 1/2	64 1/2
కాన్సోల్స్	2 1/2% పా 73 1/8	73 1/8
కన్వర్షనులోను	3 1/2% 1961 99 7/8	100/-
యుద్ధపత్రములు	3 1/2 1952 పా 99 1/2	99 5/8
ఫండింగులోన్	4% 1960/90 110 7/8	110 7/8
కన్వర్షన్ బాండ్లు	4% పా 110/-	110/-
నేషనల్ బ్యాంకి ఐ.ఎ.అండ్. సి.	6 3/4	6 3/4
ఈస్టరను బ్యాంకు	పా 4-1/8	4-1/8
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	పా 61/-	61/-
చార్టర్డ్ బ్యాంకుఆఫ్ ఇండియా	పా 25 1/2	25 1/2

లండను మారకము

	లండను, ఆగస్టు 12 కడపటిధర	నేటిధర
ఫ్రాంకు మీద		
న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
టు	-4.03 1/2	టు 4.03 1/2
లండను - పారిసుకు	—	—
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	37.70 1/2	37.70 1/2
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, అమ్స్టర్డమ్	—	—
,, బ్రుస్సెల్సుకు	—	—
,, మిలాన్	—	—
,, బుడాపెస్టు	17.70/17.80	17.70/17.80
,, బొంబాయి (కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయికి (వి)	1/6-1/32	1/6-1/32

(విక్రేతలు)

న్యూయార్కు దూది

	న్యూయార్కు, ఆగస్టు 12 — కడపటిధర	నేటిధర
అక్టోబరు	9.30	9.34
డిసెంబరు	9.27	9.34
జనవరి 1941	9.17	9.24
మార్చి	9.18	9.23
మధ్యరకము { 7/8 Staple	9.87	9.89
పోలుగు { 15/16 ,,	10.07	10.09

పేరుసెనగ

	లండను, ఆగస్టు 12 — కడపటిధర	నేటిధర
కోరమండల్ తీరపు		
నేలుసెనగ టన్ను 1-8		
సెప్టెం. 15-12-6	ఆగస్టు	15-12-6
	Quoted	Quoted
	15-12-6 సెప్టెంబరు	15-12-6
	Quoted	Quoted

అవిసెనూనె

	లండను, ఆగస్టు 12 — కడపటిధర	నేటిధర
కాలిఫోర్నియన్ లండన్-హాంబ్రిడ్ టైటు		
అవిసెనూనె	44/-	44/-

లండన్ ధాన్యాదులు

	లండను, ఆగస్టు 12:—	
టన్ను, టోరియా	కడపటి	నేటిధర
తేదీ సీదు ట	15-2-6 ఆగస్టు	సెప్టెం 15-2-6
	Quoted	Quoted
జపానుదుగింజలు బొంబాయి టన్ను		
పా	17-15-0 ఆగస్టు	సెప్టెం 17-15-0
	Quoted	Quoted
పత్తిగింజలు		
మెక్సికన్లు నిని	8-2-6	------
	Quoted	

బొంబాయిపంటలు

	బొంబాయి, ఆగస్టు 12 —	
గోధుమలు	(సెప్టెం)	రూ. 8 14-6
అవిసెగింజలు	(సెప్టెం)	5-9-0
పేరుసెనగలు	(ఆగస్టు)	26-4-0

(అ. ప్రె.)

ఆహార పదార్థములు

ధరల సలహాకమిటీ నిర్ణయించిన వెలల పట్టిక

ధరల సలహాకమిటీ ఆగస్టు 8 వ తేదీని సభలో మదరాసు నగరమున ముఖ్యమైన ఆహార పదార్థముల కనీసపు వెలలు యీ క్రింది విధముగా నిర్ణయించినది.

(1) రంగూను పచ్చిబియ్యము ఒక రూపాయకు 5 1/2 పళ్లు (2) నెల్లూరు బియ్యము పాతవి 4 1/4 పళ్లు, (3) కడప్ సంబా పుప్పడుబియ్యము 5 1/4 పళ్లు, (4) రాగి 8 పళ్లు, (5) కందిపేడలు 5 1/2 పళ్లు, (6) పెసలు, మధ్యరకము 5 1/4 పళ్లు (7) సెనగలు 5 1/4 పళ్లు (8) ఉప్పు పడి 0-1-6 (9) నువ్వులనూనె పీపె 0-9-6 (10) వేరుసెనగ నూనె పీపె 0-6-3 (11) చక్కెర (మధ్యరకము) 0-6-6 (12) మిరపకాయలు (మధ్యరకము) 0-7-6 (13) అగ్గిపెట్టెలు (బింకో) 40 పుల్లల పెట్టె 0-0-4, (14) కిరసనూనె (తెల్లది) బుడ్డి 0-2-3. (15) చింతపండు (కొత్తది) పీపె 0-3-3 (16) నాటుఆవుతులు 40 నెం 3 గజాలు ఒకటి 0-14-0 (17) నాటుచీరలు 60 నెం 8 గజాలు ఒకొక్కటి రూ 1-14-0 నుండి 2-0-0 (18) కట్టెలు సరుగుడు (ఎండినవి చీల్చబడిన కట్టెలు) గుండు 1 కి 0-5-6 (తడి చీల్చినవి) గుండు 1 కి 0-5-0.

కలకత్తా షేర్ మార్కెటు

(ఆసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఆగస్టు 12:—

మార్కెటులో ముఖ్యముగా బొగ్గుల పారిశ్రామిక వాటాల వ్యాపారము కొంత బాగా యుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలవెల మందముగా నుండెను. నారమరలు మందగించెను.

బొంబయి షేర్ మార్కెటు

(ఆసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఆగస్టు 12:—

బొంబాయి షేర్ మార్కెటు వ్యాపారము నిలుకడగా నుండెను. బులియన్ మార్కెటు నేడు మూసుబడెను.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఆగస్టు 12

బొంబాయి ప్రత్తిమార్కెటు ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రింది విధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	ఆగస్టు (1940)	170-12-0
,,	న్యూ ఏప్రిల్-మే (1941)	192-0-0
ఉప్రా	డిసెం-జనవరి ,,	169-4-0
బెంగాల్	డిసెం జనవరి ,,	186-0-0
బ్రోచ్	(ఏప్రిల్-మే) అగ్రాధికధర	192 8
,,	అత్యల్ప ,,	189 8-0

దూదివెల తక్కువతో ప్రారంభమై వ్యాపారము కొద్దిగా జరిగెను. లివర్పూలధర బాగా యుండేవార్త వినుటవల్ల ముగింపువేళకు ధర అభివృద్ధిగాంచెను. మార్కెటు నిలుకడతో ముగిసెను.

లివర్పూలుదూది మార్కెటు

లివర్పూలు, ఆగస్టు 12:—

లివర్పూలుమాదు ప్రారంభధర

అక్టోబరు 7.30 జనవరి 7.04 (నిలుకడ)

రూటరు

కొలంబో రబ్బరు

కొలంబో, ఆగస్టు 12:—

నేటి ముఖ్యా. 2-15 గం. రబ్బరు వెల యిదినము గా నుండెను.

చాప 55 1/2 క్రేపు 51 1/2 సెంట్లు.

శనివారమునాటి ముగింపుధర ఆదే.

సింహళపు పంటలు

కొబ్బరి (బారువ 1-8) రూ. 25/50

కొబ్బరినూనె (యస్. ఫి. బి. టన్ను 1-8) రూ. 180/00 జాబితాలు (అ. ప్రె.)

వేరుసెనగలు

చెన్నపురి, ఆగస్టు 13:—

కోరమండల్ మెషిన్ పప్పు ఆఫీసులిమిటెడ్

మెషిన్	26-4 0

గ్రామరోనులోలం

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-8) పాండుచ్చేరి అందు కడలూరు కడపు, పొద్దుటూరు రెడి 57-0-0 58-0-0

ఎర్రపూరు రెడి గు. 57-0-0 58-0-0

టెంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది నెల

కొలంబో 65-0-0 65-8-0

నువ్వులనూనె (39 1/2 పౌనులు తూకం గల డబ్బా పరంగల్ రకము) 7 0-0

ఆముదము (మిల్ డిలివరి) ఎర్రపెల్లరు

ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 90-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, ఆగస్టు 13:—

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-8)

ఫ్యాక్టరీ "యస్" షుగర్ బస్తా 26-6-9

జావా రెడి

స్వదేశీ కృష్ణపట్నం వంచదార

మాండేయా ఇండియన్ షుగర్ 27-0-9

పైందా బ్రిటిష్ చక్కెర

మద్రాసు రేడియో

(15-8-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. శ్రీ వి. రామకృష్ణయ్యరు (ఫిడేలు) 8-0 గం. తెలుగులో వార్తలు. 8-10 గం. తమిళవార్తలు. 8-20 గం. ఫిలింపాటల రికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ వి. రామకృష్ణఅయ్యరు (ఫిడేలు) 1-30 గం. ఆంగ్లమునవార్తలు. 1-35 గం. కళాశాల విద్యార్థులకై బ్రాడ్కాస్టు. 2.0 గం. ఫిలింపాటల రికార్డులు. 2 1/4 గం. ముగింపు.

3 వ ప్రసారము. సాయం: 4-0 గం. బడిపిల్లల విద్యావిషయిక ప్రసారము. 4-30 గం. యూరోపియను సంగీతం. 5-10 గం. తెలుగులో వార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీ టి. వెంకటరాఘవాచారియుడు (క్లారియనెట్) 6 0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ టి. ఆర్. బాలసుబ్రహ్మణ్యం (గాత్రం) 6-30 గం. ఏ ఐ. ఆర్. పాటకుడు (వీణ), 6-45 గం. తమిళ నాటకం. 7-0 గం. తెలుగులో ప్రపంచవార్తల వివరణ (శ్రీ కే. సత్యనారాయణమూర్తి) 7-15 గం. గ్రామఫోను రికార్డులు. 7-20 గం. తెలుగు వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు 7-50 గం. తిరుచినాపల్లి రోపలె. శ్రీ శెమ్మంగుడి శ్రీనివాసయ్యరు (గాత్రం) శ్రీ కుంభకోణం రాజమాణిక్యపిళ్లై (ఫిడేలు) శ్రీ యు. గణేశయ్యరు (మృదంగం) 9-0 గం. ఆంగ్ల నాటిక. 9-15 గం. స్థానిక వార్తలు ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి సి. వార్తలు, తదనంతరం మదరాసు 2 లో వలె. 10-30 గం. ముగింపు.

మదరాసు 2: 1 వ ప్రసారము. 41.27 మీ. ఉ 7-30 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లో వలె.

2 వ ప్రసారము. 31.35 మీటర్లు. మధ్యాహ్నం: 1-0 గం. నుండి 2-30 గం. వరకు మదరాసు 1 లో వలె.

3 వ ప్రసారము. 60-98 మీటర్లు సాయం. 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1. లో వలె. 6-5 గం. గానమీనుల కార్యక్రమం. 6-30 గం. నుండి 9-30 గం వరకు మద్రాసు 1 లో వలె 9-30 గం. సుబ్బరాయి జయలక్ష్మి (గాత్రం), 10-15 గం. గ్రామఫోను రికార్డులు. 10 1/2 గం. ముగింపు.

అధ్యాపకులపనులమార్పు

మదరాసు, ఆగస్టు 12:—

గవర్నరుగారి సలహాదారుల పరిపాలనా శాఖలు యీ దిగువరీతి యీ నెల 8 వ తేదీనుండి మార్పబడినవి.

(1) జి. జి. బోసుగారు:— పబ్లికు శాఖ (ప్రెసు మినహా) అక్షరిననమ్మకాశాఖలు.

(2) హెచ్. ఎం. హుదుగారు:— హోము (మోటారుబస్సు మోటారువాహనములు మాత్రం) సాంకేతికపరిపాలన, డెవలప్‌మెంటు శాఖ (రూఢరుఘర్డుగారి కిచ్చినవి. మినహా రిక్రియేషను)

(3) టి. జి. రూఢరుఘర్డుగారు:— హోము (మోటారుబస్సులు, మోటారువాహనములు మినహా తిక్కినవి.) డెవలపుమెంటుశాఖలో పరిశ్రమలు, కార్మికుల తగవులు, నిమ్నజాతులు కార్మికులు, ఫ్యాక్టరీలు, కార్మికసంఘములు విద్యా ఆరోగ్య శాఖ, లీగలు, పబ్లికు (ప్రెసు)

మారిపోయిన జర్మనులు ఇటాలీవారు

మదరాసు, ఆగస్టు 12:—

ప్రభుత్వ ప్రకటనయిట్లు గలదు:—చిన్నరాష్ట్రమందు నివాసమేర్పరచుకొని, వివాహములవలననో స్థిరనివాసం వలననో యితర దేశ పౌరసత్వము సంపాదించిన జర్మనులు, ఇటాలియను లందరి పూర్తివివరములు తెలియవలసియున్నవి. కావున 1932 డిశంబరు 31 పూర్వం జర్మనులగ లేక ఇటాలియనులగ నుండి తదనంతరం యితర దేశ పౌరసత్వములు సంపాదించినవారు వ్రాతమూలకంగా ఆవిషయం ప్రభుత్వం వారికి, మదరాసులో పోలీసు కమిషనరుకి, జిల్లాలలో కలెక్టరుకి తెలియజేయవలెనని ఇండియా రక్షణ నిబంధనల ప్రకారం మదరాసు ప్రభుత్వంవారు ప్రకటించిరి.

గవర్నరుగారి దక్షిణ దేశసంచారము

మదరాసు, ఆగస్టు 10:—

ఒక ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

మదరాసు గవర్నరుగారు ఆగస్టు 15 వ తేదీ సాయంకాలమున మదరాసునుండి బయలుదేరి మధుర, తిరుచినాపల్లి, తంజావూరులకు వెళ్లి ఆగస్టు 21 వ తేదీని మదరాసుకు తిరిగి వత్తురు పై స్థలాలలో ప్రతిచోట గవర్నరుగారు పంచ్రదింపులాసభట బహిరంగసభలలో ఉపన్యసించుట, జిల్లా యుద్ధకమిటీల సభలకు అధ్యక్షత వహించుట చేయుదురు. మధురలో గవర్నరుగారు మహాలక్ష్మి మిల్సు, మధుర మిల్సు సౌరాష్ట్ర క్షత్రియ ఇన్‌స్టిట్యూటులను దర్శింతురు తిరుచినాపల్లిలో 7 వ రాజపుత్ర పెన్షను, ఏ.యు.డి. ఐ. సైన్యములను చూచి, గోల్డన్‌రాక్ రైల్వే వర్క్‌షాపును దర్శింతురు.

ఉద్యోగుల నూర్పులు

మహమ్మదు ఇబ్రహీం సాహెబుగారు డిప్యూటీ కలెక్టరు 2 నెలలు సెలవు.

ఎస్. జి. అప్పారావునాయుడుగారు, సూపర్నెంటు, డెవలపుమెంటు శాఖ అసిస్టెంటు కార్యదర్శిగా సెలవుపై కొన్న రా. పా. ఆర్. రామస్వామయ్యంగార్ స్థానే నియమింపబడిరి.

విల్లింగ్డన్ గిన్నె హాకీఫైనలు

టెలిగ్రాఫుజట్టు గెలుచుట

మదరాసు, ఆగస్టు 12:—

ఎస్. ఐ. ఏ. ఏ. యాజమాన్యమున జరుపబడిన విల్లింగ్డన్ గిన్నె హాకీపందెముల ఫైనలులో మొన్న పాయంకాలము టెలిగ్రాఫుజట్టు యం. యస్. యం. రైల్వే (ఏ) జట్టును 4-2 గోలులతో ఓడించి వరుసగా వ్యాదవ ఏడు బహుమతులు పొందిరి. టెలిగ్రాఫు జట్టు అసమానమగు నిపుణతతో ఆడి విజయము గాంచెను. వారు మొదటి అరగంటలో మూడుగోలులు వేసి వైచేయిగా నుండిరి. ఈ అర్ధగంటలో యం. యస్. యం. జట్టు అటకాంక్షు నిగుత్సాహముతో ఆడిరి. తరువాతి రెండవ అర గంటలో వారు పట్టుదలతో ఆడి రెండు నిమిషములలో రెండుగోలులు వేసిరి అయినను టెలిగ్రాఫువారు మరొకగోలు వేసుటవల్ల రైల్వేవారికి అపజయము తప్పిందికాదు. టెలిగ్రాఫుజట్టులో బ్రాడు (1) మర్ఫీ (2) బ్లాంక్లి (1) గోలువేసిరి.

ఆట అనంతరము డిసౌజా పతి బహుమతులు పంచిపెట్టిరి.

పూండి స్కీము పనికి

మూతైపనివారిని తీసుకోవలెను

మదరాసు, ఆగస్టు 12:—

శ్రీ జి. రామానుజులునాయుడుగారి అధ్యక్షతను ఇటీవల జరిగిన మదరాసు కార్మికసంఘ సభలో పూండి స్కీము పనికి, పనిలేక కష్టపడుచున్న మూతైమిల్లు కార్మికులను తీసుకోవలె నని కోరుచూ తీర్మానము గావింపబడెను.

యుద్ధమునూర్చి బొబ్బిలికథ

వంటి పాటలు

మదరాసు, ఆగస్టు 11:—

యుద్ధమునూర్చిన్ని ఇంగ్లాండుకు తోడ్పడవలసిన అవశ్యకతినూర్చిన్ని బొబ్బిలికథవంటిఉత్తమమగు ఆరుపాటలు తమిళమునను, తెలుగులోను, వ్రాసివారికి, శ్రీ సి. బసుదేవు, శ్రీ వి. పుల్లయ్య నాయుడుగార్లు బంగారు పతకములు బహూకరించునట్లు వాగ్దాన మొసగియున్నారు. ఈ పాటలు అందజేయుటకు ఆగస్టు 20 వ తేదీ కడపటిరోజని ప్రకటింపబడుచున్నది. తరువాత అందేపాటలు, లెక్కకు రాబాలవు.

వై. యం. ఐ. ఏ. పార్లమెంటు

మదరాసు, ఆగస్టు 11:—

వై. యం ఐ. ఏ. పార్లమెంటు త్రొత్తవల్సరపు సమావేశం నిన్న సాయంకాలమునుజరిగి నూతన కార్యనిర్వాహకు లెన్నుకోబడిరి. శ్రీ ఆర్. వెంకట్రామన్ గారు స్పీకరుగను, శ్రీ డి. హెచ్. నంబూద్రిపాడ్, కే. యస్. జి. హాజామరీఫ్, శ్రీ జగజ్జీవనదాస్ గోవిందదాస్ గార్లు డిప్యూటీ స్పీకర్లుగను, శ్రీ ఆర్. చక్రవర్తిగారు కార్యదర్శిగను, శ్రీ ఇ. శ్రీనివాసన్, శ్రీ ఇ. యస్. కృష్ణశాస్త్రిగార్లు సహాయకార్యదర్శులుగాను ఎన్నుకోబడిరి. సమావేశముంతటముగిసి, ఆగస్టు 16 వ తేదికి వాయిదావేయబడెను. అపుడు పార్టీలు నేతలు ఎవరు అనేది, నాయకులను ఎన్నుకొనుటయు జరుగును.

చెన్నరాష్ట్రమున ఆరోగ్యము

మదరాసు, ఆగస్టు 10:—

ఆగస్టు 3 వ తేదీతో అంతమైనవారములో చెన్నరాజధానియందు అంటువ్యాధుల ప్రాబల్యమీ విధముగా నుండెను. కలరా కేసులు 19 చావులు 11. స్ఫోటకము కేసులు 347, చావులు 93. ప్లేగుకేసులు 10 చావులు 4. కలరా కేసులు విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, తంజావూరులందు అక్కడక్కడ కొన్ని సంభవించెను స్ఫోటకము వ్యాప్తి యీ విధముగా నుండెను. కృష్ణ 38 కేసులు 10 చావులు. దక్షిణ ఆర్కాడు 35 కేసులు 8 చావులు. తిరుచినాపల్లి 22 కేసులు 10 చావులు. మలబారు 142 కేసులు 45 చావులు. విశాఖపట్నం, తూర్పు పశ్చిమగోదావరిలు, చెంగల్పట్టు, తంజావూరు, మధుర, రామ్నాడు, అనంతపూరు, ఉత్తర ఆర్కాడు, చిత్తూరు, సేలం, కోయంబత్తూరు నీలగిరి, మదరాసులం దక్కడక్కడ కొన్ని కేసులు సంభవించెను. ప్లేగు వ్యాధి మధుర, కోయంబత్తూరు నీలగిరులందు కొద్దిగా వ్యాపించియున్నది.

గుంటూరు పంచాయతీల కాన్ఫరెన్సు

గుంటూరుజిల్లా పంచాయతీల కాన్ఫరెన్సు మ. రా. రా. శ్రీ. అనుకు రామిరెడ్డి యం.యల్. ఎ.అందు గుంటూరుజిల్లాబోర్డు వైస్ ప్రెసిడెంటు గారి అధ్యక్షతన క్రింద గుంటూరు జిల్లాబోర్డుక్లబ్ భవనములో 15-8-40 తేదీ గురువారం పగలు 3 గంటలకు జరుపబడును గాన గుంటూరుజిల్లాలోని అందరు పంచాయతీబోర్డు అధ్యక్షులు ఆ సభకు దయచేయవలెనని కొల్లూరు, ఇంకోలు, పెదరావూరు, పల్లెపల్లి పంచాయతీబోర్డుల ప్రెసిడెంట్లు ప్రకటించుచున్నారు.





నెరసినతల, నెరసినమీసములకు పగమెఱుగ, నెరసిన వెంద్రుకలు. అట్టివెంద్రుకలు కలవారికేగాక లోకమంతటు యవ్వనముగడపనిపోవుచున్నట్లు నిరూపించును. ఒక వ్యక్తి తనవిషయమును గ్రహించినదనుక జీవితంలోని మాధుర్యాన్నంతా గోల్పోవుతాడు.

ఇట్టిదౌర్భాగ్యము మీకు దాపరింపకుండునట్లు చేసుకొనండి. మీ వెంద్రుకల కుగుళ్లకు అవసరమగు ఆహారము నొసంగినట్లయిన అట్టి ఆహారరాహిత్యమువల్ల సంభవించు నెరుపు నిల్చిపోవును. హెన్నాల్ ఇట్టిఆహారమును కల్గియున్నది. తెల్లపడిన వెంద్రుకలకు తిరిగి సహజనీలవర్ణ మొసగులక్షణముగాక దీనికికలదు. హెన్నాల్ ఊరికే తాత్కాలికమైన పైమెరుగు నిచ్చునది కాదు. మీ యౌవ్వనంలో జుట్టు ఏవర్ణమును కల్గియున్నదో మరల నట్టిదానిని ప్రసాదించును. మీ నవయవ్వనాకారమును నిలబెట్టుకొన హెన్నాల్ తోడ్పడును. మీ రోకవేళ పోగొట్టుకొన్నను తిరిగి చేకూర్చును. హెన్నాల్ సీసా 1-కి రు. 5/- ప్రతిచోటదొరకును.

బాగా నెరసినతలకు తీవ్రమైన హెన్నాల్ గామేలు వాడండి.

H. 7-V.

HENNOL

ENDS GRAY HAIR PERMANENTLY

PEARLINE P. O. Box 493, Bombay.

అందమైన వైట్‌రోస్ యొక్క ఇంపైన వాసన . . .

మీగడను పోలు వినోలియా సబ్బుబిళ్లలో తెల్లరోజా పుష్పముయొక్క ఇంపైన వాసన ఉన్నది. సువాసనతోనిండిన దీని నురుగులో చేతులను కడుగుకొనుము. దాని ఇంపైన వాసనను ఆనందించుము. ఇది నీకు ఎంత చల్లదనమును, సువాసనను ఇచ్చుచున్నదో చూచితివా! ఎంత అందము! వినోలియా గొప్ప సుఖమునొసగు సోపు. దీనిని అందరును అనుభవించవచ్చును.



VINOLIA

WHITE ROSE SOAP

VINOLIA CO., LIMITED, LONDON, ENGLAND

VWR. 4-169-55 TL.

Allenburys Glycerine & Black Currant PASTILLES

అలెంబరీస్ పాస్టిలెస్

ఆ దగ్గును నివారించును.

P2-1-37

ఆంధ్రపత్రిక

1940 వం॥ ఆగస్టు 13 తేది మంగళవారము

వైస్రాయి ప్రకటనపై
జిన్నాగారి సందేహములు

ఇంగ్లీషు ధానలుపై
గొప్ప విమాన యుద్ధం

వైస్రాయి ప్రకటన

జార్జి ఎస్. అరండేలుగారి అభిప్రాయం

మదరాసు, ఆగస్టు 9:—

"ఫ్రాన్సు బ్రిటనుదేశాల సఖ్యతను గురించి పెనక చర్చిలుగారు చేసిన ప్రకటనకున్నా భారత బ్రిటనుదేశాల సఖ్యతను గురించియిప్పుడు లిన లిత్గోప్రభువు చేసిన ప్రకటనకున్నా ఏమి గడు దోషము వున్నదో తేడావుంది. ఫ్రాన్సు దేశంవారికి బ్రిటనులోను బ్రిటనుదేశం వారికి ఫ్రాన్సులోను పౌరస్వాతంత్ర్యాలు సమానంగా వుంటాయి ఉద్దేశాలుకూడా సమానంగానే వుంటాయి. అని అప్పుడు చర్చిలుగారు చెప్పారు అది చరిత్రాత్మకం కాదగిన ప్రకటన.

ఇండియాదేశంవారి కంటె ఫ్రాన్సుదేశం బ్రిటిషువారికి యెక్కువ ఆప్తులా? ఇండియాగా కంటె ఫ్రాన్సు బ్రిటనుదేశానికి చాలా చేరువగా వున్నదేమాత్రాన ఫ్రెంచివారికి ఆధిక్యత కలుగుతుందా? ఇండియా బ్రిటనుదేశాలవారికే స్నేహం అత్యధికంగా వుండాలి అలా యిప్పుడు యీ రెండు దేశాలవారికీ అభిప్రాయాలు భేదాలు చాలా అధికంగా వుండడం చాలా విచారకరం

ఏలాగైతేనేమి చివరకు యిప్పటికైనా బ్రిటిషువారు భారతదేశం స్వతంత్రదేశమే అని ప్రకటించారన్న సంతోషంతో నేను రాజప్రతినిధి ప్రకటనగల పత్రికను విప్పితిదివేపరికి నా సంతోషమంతా కూడామటుమాయమయిపోయింది.

"ఓ భగవంతుడా! నేను నీమోక్షపదమును చూశాను. నీవుచేసిన వాగ్దానంప్రకారం నీసేవకుడు శాంతంగా వెళ్లిపోవడానికి యిప్పుడు అనుమతినియ్యి" అనే ప్రార్థనవాక్యమును గొంతెత్తి పాడడానికి నాకిప్పటికి అవకాశంకలిగింది అని నేననుకున్నాను. భగవంతుడు వాగ్దానంచేశారు కాని బ్రిటిషువారు దానిని విడలేదు.

బ్రిటిషువారిప్పటికి సంకుచితభావంతో తమ కర్తవ్యమును తీర్చ యింతలో లేకుండానే వున్నారు. ఇప్పుడు యూరపులో దారుణమైన యుద్ధం జరుగుతూవుంది. ఇటువంటిసమయంలో కూడా వీరలాటి పద్ధతినే అవలంబించేయెడల మిక్కిలి ప్రమాదకరమైన పరిస్థితులు కలుగుతాయని బ్రిటిషువారికి తెలియవుంది.

బ్రిటిషువారు సహజంగా ఉత్తమసుణాలుకల వారే అన్నవిషయం బ్రిటనుదేశచరిత్రలో చాలా సారులు వెల్లడిచేయబడింది. అందువల్లనే యిప్పుడు అసహాయస్థితిలోకూడా వారు లోకకల్యాణంకోసం ప్రపంచానికి ప్రబలశత్రువులైన జర్మనులతో యుద్ధంచేస్తున్నారు. ఈసుగుణసంపదను ఇండియావిషయంలో కూడా వీరెందుకు చూపించరు? తమ లాభంవిషయంలోను భారతీయుల లాభనష్టవిషయంలోనుకూడా వీరింకా అంధప్రాయులుగానే వున్నారే. వీరిబంగారంలో కొంత యిత్తడి కూడా చేరివుంది గనుకనే వీరిలాగు చేస్తున్నారు. ఈ కలితీవల్ల బ్రిటనుకు, ఇండియాకు ప్రపంచానికంతటికీకూడా మహాపద్రవస్థితి కలుగుతుంది.

ఇండియాదేశపు బంగారంలోకూడా యీ కలితి లేకపోలేదు. దేశీయులందరు యేకీభవించి పనిచేయవలసిన యీ ముఖ్యసమయంలోకూడా భారతదేశంలో వివిధ పక్షాలవారికి కలహాలు తొలగడంలేదు. ఇండియాలో అన్నిపార్టీల వారూ యేకీభవించి స్వపరిపాలనమును కోరకపోవడంవల్లనే దొరతనంవారికి చిక్కులు చాలా అధికమవుతున్నాయి. ఇప్పుడు రాజప్రతినిధి చేసిన ప్రకటనవల్ల దేశీయులలో విరోధాలు మరింత అధికమవుతాయేగాని తగ్గవు.

దేశీయులలో అయికమత్యం కలగకపోయినా దొరతనంవారు తమవిధిని నెరవేర్చడమే వారికి ముఖ్యకర్తవ్యం. కాని వారిప్పుడుకూడా తమవిధిని పరిగా నెరవేర్చలేదు.

రాజప్రతినిధి ప్రకటనలోని భావం కేవలం నిర్జీవంగాను, భావశక్తి విరహితంగాను, అవివేకంగాను, రాజనీతి విరుద్ధంగాను వుంది. "సమయంవచ్చినప్పుడు భారతదేశ రాజ్యాంగ విధానమును ప్రధానంగా భారతీయులే సిద్ధపరస్తారు" అని దీనిలోవుంది. దీనికేమి అర్థమో నాకు తెలియలేదు. బ్రిటనుకు గల బాగ్యతలను వారు నెరవేర్చి తీరాలని కూడా దీనిలోవుంది. అంటే సర్వాధికారం వారిచేతులలోనే వుండాలన్నమాట.

భారతరాజ్యాంగ విధానమును భారతీయులామోదించడం ముఖ్యంకాదు. బ్రిటిషువారామోదించడమే ముఖ్యం అనేభావం యీప్రకటనలో స్పష్టంగా కనబడుతూవుంది.

రాజప్రతినిధి కార్యవర్గంలో రాజప్రతినిధియే కొత్తగా కొందరిని నియమిస్తాడు. అందువల్ల ఆలాగు నియమించబడేవారికి సంతృప్తి కలిగితే కలగవచ్చును గాని మరెవరికీ సంతృప్తి కలగదు. ఇది కేవలం నిరంకుశ పద్ధతి కాకమరేమిటి?

దేశంలో యేపార్టీవారి అధికారమును దేశంయొక్క జాతీయజీవితంలో ఎక్కువ శక్తిని అధికమైన సంఖ్యను కలిగియున్న పార్టీల వారు ప్రత్యక్షంగా నిరాకరిస్తున్నారో అటువంటి పార్టీవారికి బ్రిటను దొరతనం వారు తమ కిప్పుడు యేర్పడిన భాగ్యతలను వశపరచడానికి యెంత మాత్రం వీల్లేదు. అటువంటి పార్టీవారి ప్రభుత్వానికి లొంగి వుండవలసిందని తిక్కన పార్టీలవారిని నిర్బంధించడానికి బ్రిటను దొరతనంవారు రంగీకరించారు. "ఆనే వాక్యం రాజప్రతినిధి ప్రకటనలో వుంది. ఇది కేవలం బెదరించడం ధోరణికాదా?

"ముస్లింలీగు మొదలైన పార్టీలవారిని నిర్బంధించడానికి కాంగ్రెసుపార్టీవారు కోరవచ్చును. అప్పుడు యీపార్టీలకు దొరతనంవారు రక్షణ యిస్తారు. ముస్లింలీగు మొదలైన పార్టీలు చాలా సమర్థతను కలిగివున్నాయి." అని దొరతనం వారు స్పష్టంగా చెప్పారు.

ఈ ప్రకటనవల్ల కాంగ్రెసు మొదలైన జాతీయపక్షాలవారికి ఆగ్రహం మరింత అధికమవుతుంది దేశంలో అత్యధిక సంఖ్యాకులకు అధికమైన ఆగ్రహం కలగడానికి తగినంత బలమైన కారణమును రాజప్రతినిధి యీప్రకటనవల్ల కలగజేశాడు. రాజనీతికి వివేకానికి యిది విరుద్ధంగా వుంది.

యూరపులో యిప్పుడు జరుగుతూవున్న యుద్ధంలో బ్రిటిషువారికి జయం కలగకపోతే ప్రపంచానికంతటికీ కూడా మహానర్థకం కలుగుతుంది గనుక భారతీయులందరు యేకీభవించి శక్తివంచనలేకుండా మనఃపూర్వకంగా సహాయం చెయ్యవలెను." అనే వాక్యంతో రాజప్రతినిధి ప్రకటన ముగిసింది.

బ్రిటిషువారు భారత స్వరాజ్యమును గురించి యిప్పుడు సరియైనప్రకటన చేసివుంటే యుద్ధంలో బ్రిటనుకు జయంకలగడానికి వారు అధికమైన ప్రయత్నంచేసినవారయ్యుందురు. కాని వారలాగు చెయ్యలేదు. ఈ ప్రకటన చేయడంలో వారు పూర్తిగా విఫలులైనారు. భారతీయులు మనఃపూర్వకంగాను శక్తివంచన లేకుండాను సహాయం చెయ్యవలెనంటే ఇండియాలో అన్ని పార్టీలవారిలో గాఢమైన ఆయికమత్యం కలగక తప్పదు. దానికిప్పుడున్న నిరోధాలను తొలగించడం దొరతనంవారికి ముఖ్య కర్తవ్యమైవుంది. ఈ విషయంలో బ్రిటిషువారు అధికమైన సానుభూతితో భారతీయులకు మనఃపూర్వకంగా సహాయం చెయ్యవలెను వారిప్పుడాలాగు చెయ్యనిమాట నిజమే.

కాని ఇండియాలో కాంగ్రెసుపార్టీవారేగాక యితర పార్టీలవారున్నుకూడ ప్రస్తుతసమయంలో దొరతనంవారు వెల్లడించిన మిక్కిలి పోషకరమైన సరళచిత్త భావమును లెక్కచేయకుండా సహజమైన వుదారభావంతో యీ యుద్ధంలో బ్రిటను దొరతనంవారికి సహాయం చెయ్యడమే ముఖ్య కర్తవ్యమని నేను గట్టిగా నమ్ముతున్నాను. బ్రిటను ఇండియాదేశాలవారు కలిసి పనిచేస్తే గాని యీ యుద్ధంలో బ్రిటను దొరతనంవారికి జయంకలగదు. ఇందువల్ల భారతీయులు ప్రపంచానికంతటికీ మహత్తరమైన సేవచేసినవారవుతారు. ఇది ప్రస్తుత సమయంలో భారతీయులకు ప్రధానకర్తవ్యం". అని ప్రపంచ నిర్వజ్ఞా సమాజానికి అధ్యక్షుడుగావున్న జార్జి. ఎస్. అరండేలుగారు ప్రకటించారు.

సంతృప్తికరమగు వివరణము లభించుచో

—(*)—

వైస్రాయి ప్రకటనను ఆమోదించవలెను

సంతానంగారి అభిప్రాయం

మద్రాసు, ఆగస్టు 12:—

వైస్రాయి ప్రకటనపై వాదోపవాదములతో లాభము లేదనియు, మూడు అంశములను గురించి సంతృప్తికరమగు వివరణము లభించినట్లయిన, దానిని కాంగ్రెసు ఆమోదింప వచ్చునని యు భారత శాసనసభ్యులకు సంతానంగారిట్లు తమ అభిప్రాయమును వెల్లడించుచున్నారు:—

"కాంగ్రెసు, ఇతర రాజకీయ సంస్థలుచేసిన తీర్మానములపట్ల బ్రిటను నిశ్చయించుకొన్న ఆంగ్లవైఖరి ఈప్రకటన మూలంగా వెల్లడియగుచున్నది. కాంగ్రెసు కోరికకు ఈ ప్రకటనకు చాలా తేడా యున్నప్పటికీ, శాసనోల్లంఘన మారంభింపకముందు, ఏమైన రాజీకి అవకాశమున్నదా అని ప్రయత్నించుటమంచిది. ఈతేప శాసనోల్లంఘనము ప్రారంభమగుచో మునుపటి కన్న చాలా తీవ్రముగా నుండక తప్పదు.

భారత శాసనసభలో ప్రజాప్రతినిధుల కధిక సంఖ్య ఉండి, వైస్రాయి తన పర్టిపిలేమను అధికారములను ఉపయోగింపనని వాగ్దానము చేయుచో, వైస్రాయి కౌన్సిలులో ప్రజాప్రతినిధులకు మంచి అధికారము లభించును. పన్నులపై విధించు అధికారము శాసనములచేయు అధికారము నేకోక్కను.

కాబట్టి వైస్రాయి ఇట్టి వాగ్దానమిచ్చుచో వైస్రాయి కౌన్సిలులో కాంగ్రెసువారు ప్రవేశించవచ్చును. కేంద్ర శాసనసభలలో గల సంఖ్యను బట్టి కౌన్సిలులోని ప్రజాప్రతినిధుల అధికారము పలుమరుబడి హెచ్చుచుండును. కాబట్టి ప్రజాప్రతినిధి మంత్రివర్గము ఏర్పడుటతో ఇది సమానమే.

భావిరాజ్యాంగ విధానమును నిర్ణయించు సంస్థలో భారతీయుల ప్రతినిధులను ఏ విధముగా నిర్ణయించుదురు?

ఆసంస్థ వోటుహక్కు. ప్రాతినిధ్యము 1935 రాజ్యాంగ చట్టములో ఎన్నికల విషయమున తెలిపిన నిబంధనలనే అనుసరించి యుండునను చో, ఆసంస్థ దాదాపు కాంగ్రెసువారు కోరు ప్రజాప్రతినిధి పరిమత్తుతో సమానమగును.

అల్పసంఖ్యాక సంఘములు, దేశవిభజనమొదలగు కోరికలనే, దేశస్వాతంత్ర్యమును వాయిదా వేయుచుండుటకు వీలుండవచ్చును అల్పసంఖ్యాక అధికసంఖ్యాక సంఘములకు భేదాభిప్రాయము కలుగుచో, మధ్యవర్తి నిర్ణయమును ఏర్పాటు చేయుట, ప్రకటన ఉద్దేశ్యమునుచో కాంగ్రెసు అడ్డు చెప్పదు.

ఇక ఆదర్శము అధినివేశమా సంపూర్ణస్వాతంత్ర్యమా అను విషయమునుగురించి భారతీయులు శాంతి పూర్వకమగు పద్ధతులద్వారా తమ ఇష్టము వచ్చిన ఆదర్శముకొరకు ప్రయత్నించ వచ్చునని గాంధి ఇర్విన్ ఒడంబడికలోఉన్న మరతువంటి మరతున కొప్పుకొనుచో ఇబ్బంది తొలగిపోవును. నిక్కమైన ప్రజాప్రభుత్వము కేంద్రములో ఏర్పడినచో ప్రజలకే అధికారము సంక్రమించును. అప్పుడు కాంగ్రెసు, బ్రిటిషుప్రభుత్వం రెండు కూడ, ప్రజలు చెప్పినట్లు వినవలసియేవచ్చును. కాబట్టి ఈవిషయమై తగాదా పడనక్కరలేదు

(అ. ప్రె.)

న్యూయార్కు పత్రికల అభిప్రాయాలు

హెరాల్డు ట్రిబ్యూను పత్రిక

న్యూయార్కు, ఆగస్టు 10:—

"ఇప్పుడు బ్రిటిషువారు జర్మనీవారితో యుద్ధంచెయ్యడానికి గల ప్రధానకారణాలను భారతీయులందరు పూర్తిగా గుర్తించారు. బ్రిటిషువారిపట్ల మనఃపూర్వకంగా సానుభూతిని తెలుపుతున్నారు. ప్రస్తుతం బ్రిటిషువారికి కలిగిన కఠినపరిస్థితులలో రాజప్రతినిధి యింతకంటే హెచ్చుగా భారతీయులకు వాగ్దానం చేయడానికి వీలు లేకుండావుంది గనక భారతీయులు యుద్ధంలో బ్రిటిషువారికి అత్యధికంగా సహాయం చెయ్యవలెను.

న్యూయర్కు సనుపత్రిక

"భారతీయులు బ్రిటిషువారి యిబ్బందులను బాగా తెలుసుకున్నారు. గనుకనే స్వరాజ్యం కోసం ప్రబలమైన ఆందోళనం చెయ్యడం మానేశారు."

లండను ఈవినింగు స్టాండర్డు పత్రికలో ఎడ్వర్డు ఛానంనుగారు

"ఇండియాలో భారతకాంగ్రెసువారున్నూ, ముస్లింలీగువారున్నుకూడా స్వరాజ్యమును కోరుతున్నారు. యూరపులో యిదివరకు స్వాతంత్ర్యమును కలిగియున్న అనేకదేశాలవారికి ఈ యుద్ధంప్రారంభమైన తరువాత స్వాతంత్ర్యం అంతరించిపోయింది. ఇప్పుడు బ్రిటిషు కామనువెల్తులో అధినివేశనాలగావున్న దేశాలకు యేర్పడ్డ ఆధిక్యత మరే దేశానికికూడా లేదు. వెనక మధ్యధరా సముద్రంలో విడ్డూరపు వోడదొంగలు బ్రిటిషుస్టీమరులను ముంచేసేవారు. ఆ స్టీమరులలోవున్న బ్రిటిషువారు తమ బట్టలన్నిటినీ విప్పివేసి లాగి నిర్బంధించేవారు దిసమొలలతోవున్న బ్రిటిషువారినిచూసి టీనేస్టినులో చేలకొలది ప్రజలు వేళాకోళం చేస్తూవుండేవారు. ఇప్పుడాపద్ధతి పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు మనం ప్రపంచంలో అన్ని దేశాలవారికి నీతివర్తనమును ఆచరణపూర్వకంగా బోధించడంలో నాయకులంగావున్నాము ఇప్పుడు బ్రిటనులో ప్రధానమంత్రిగావున్న ఎనిస్టను చర్చిలుగారున్ను, ఇండియాలో భారతకాంగ్రెసు ప్రధాన నాయకులలో వకరైన పండిత జవహర్‌లాలుగారున్నుకూడ తమ అభిప్రాయాలను దాపరికం లేకుండా వెల్లడించడంలో చాలా విఖ్యాతిని పొందివున్నారు. వీరు యీవాళ వకరీతిగాను, రేపు యింకోరీతిగాను చెప్పేవారుకారు. స్థిరమైన అభిప్రాయాలు కలవారు. భారతదేశానికి స్వపరిపాలనం యియ్యకూడదనే బ్రిటిషువారిలో చర్చిలుగారు మొట్టమొదటివారన్నసంగతి అందరికీ బాగా తెలిసివుంది. కాబట్టి యిప్పుడు ఇండియాలో అధినివేశన స్వపరిపాలనం యేర్పరుపబడుతుందని ఆ చర్చిలుగారే వెంటనే మిక్కిలి స్పష్టంగా వక ప్రకటన చెయ్యవలెను. భారతీయులు యుద్ధంలో బ్రిటిషువారికి సహాయంచేసే నిమిత్తం ఒక మేనాన్సారిగా దొరతనంవారు ఇండియాలో అధినివేశన స్వపరిపాలనం యేర్పరుస్తారని అహంభావంతో చర్చిలుగారు ప్రకటనచెయ్యకూడదు. స్నేహభావంతోను, వినయంతోను చర్చిలుగారు మనఃపూర్వకంగా భారతీయుల సహకారమును కోరవలెను. బ్రిటిషు కామనువెల్తులో బ్రిటను, కెనడా, ఆస్ట్రేలియా, దక్షిణఆఫ్రికా న్యూజిలండు మొదలైన స్వతంత్రదేశాలతో స్వతంత్ర భారతానికి కూడ సమానస్థానం వుంది అని చర్చిలుగారు సహజమైన తమ అపూర్వ భావశక్తితోను పుకటించి వక ప్రకటనచెయ్యవలెను. చర్చిలుగారిపట్లను, జవహర్‌లాలుగారి పట్లను అన్ని దేశాలవారికి అత్యధికమైన గౌరవభావం వుంది." అని ఎడ్వర్డుఛానంనుగారు వ్రాశారు. (రాయిటరు)

లండను పార్లమెంటు ప్రభువుల సభ

రాజప్రతినిధి ప్రకటనను గురించి చర్చ

ఆబ్జర్వరు పత్రిక అభిప్రాయం

లండను, ఆగస్టు 11:—

ఈనెల 14 వ తేదీని లండనులోపార్లమెంటు ప్రభువులసభలో రాజప్రతినిధి ప్రకటనను గురించిన చర్చను స్టాన్లీప్రభువు ప్రారంభిస్తాడు.

"ఇప్పుడు జరుగుతూవున్న యుద్ధంలో బ్రిటిషు కామనువెల్తుకు జీవితసంశయస్థితి కలిగింది. ఇటువంటి సమయంలోకూడా బ్రిటను దొరతనంవారిచక్షణగల రాజప్రతినిధి భారతస్వపరిపాలనమును గురించి యిటువంటి ముఖ్యమైన ప్రకటనను చేయకలగడానికి కామనువెల్తులోని అన్ని దేశాలవారున్ను అధికోత్సాహమును స్థైర్యస్థయిర్యాలను కలిగివుండడమే ముఖ్యమైన కారణం. బ్రిటిషు కామనువెల్తులో అన్నిదేశాలను గురించిన్నీ ఇండియామంత్రి అమెరీగారికి తెలినంత అధికంగా బ్రిటిషు రాజకీయ నాయకులలో మరెవరికీకూడా తెలియదు. ఇటువంటి సమయంలో అధికమైన వివేకమును విశ్వాసమును ధైర్యమును కలిగియున్న అమెరీగారు భారతమంత్రిగా వుండడం గొప్ప అదృష్టమే. ఈయుద్ధం యూరపులో ప్రారంభమయినప్పటికీ ప్రపంచంలో తూర్పు అర్థగోళం యొక్క భావి స్థితిమీదా యీ యుద్ధఫలితంమీదనే ఆధారపడి వుంది. భూగోళశాస్త్రప్రకారమున్ను రాజకీయ దృష్టిలోను కూడా భారతదేశానికి ప్రధానమైన స్థానం యేర్పడింది. బ్రిటిషు కామనువెల్తులో ఇండియా ఒక ముఖ్యమైన దేశం గనుక ప్రపంచంలో జాగరకతను నిలుపబెట్టడానికి భారతీయులు అత్యధికమైన సహాయం చేయగలస్థితిలో వున్నారు." అని లండను ఆబ్జర్వరు పత్రిక వ్రాసింది.

(రూటరు)

బ్రిటిషు యుద్ధమంత్రి ఆంథోని ఈడెనుగారు బ్రిటను రక్షణవిధానపు టెత్తాటులను స్వయంగా గమనించిరి.

ఎడారులందు విమానదాడినుండి రక్షించుటకు త్రవ్విన గోతులు. ఇవి సైనికుల నివాసములకు మార్గము చూపును. పైన ఇసుకబస్తాలు గలవు.

అహింసలో మహాత్ముని విశ్వాసము

'హిట్లరు మానవులను పశుప్రాయులనుగా చేసినాడు'

బలహీనులగు జనసామాన్యులను రక్షించు ఉత్తమపద్ధతి

బొంబాయి, ఆగస్టు 11:—

'తమకు జరిగిన అపచారమును క్రూరతరములగు దౌర్జన్యపద్ధతులతో నెదుర్కొని పగ సాధింపలూనుటలో హిట్లరు జర్మనులనుమాత్రమేగాక మానవకోటిలో చాల భాగమును పశుప్రాయులను గావించియున్నాడు' అని పండు హరిజనపత్రికలో గాంధిమహాత్ముడొక వ్యాసము వ్రాయుచున్నాడు. 'బలహీనమైన మెజారిటీ' అనునది మహాత్ముని వ్యాసముయొక్క శీర్షిక.

ఆయుధములులేకుండ విదేశ దండయాత్రల నుండి భారతదేశమును రక్షించు ప్రయత్నము మహా సాహసమైన నైతిక ప్రయత్నమని మహాత్ముని కొక విలేఖరి వ్రాయగా ఈపందర్భమున రెండు విషయములను చర్చించుచున్నాడు. ఆయుధములు లేకుండ శత్రువును ప్రతిఘటింపబూనుటలో ఈక్రింది రెండు మార్గములలో ఏదో యొకటి జరుగవచ్చునని అతడనుచున్నాడు. 1. తామెవ్వరికి జయింప బూనుకొనిరో వారి క్రోధచేత దండెత్తువారికి ఆత్మ ప్రబోధము కలిగి వారు తమ అకార్యమునకు పశ్చాత్తాపము పొందవచ్చును. లేదా 2 మనదాంధులను శత్రుసైన్యములు ప్రజల దౌర్జన్య రాహిత్యమును బలహీనతగాను, నిస్సహాయతగాను తలంచి, వారిని లోబరుచుకొని, పరిపాలించి పీడింపవచ్చును. ఈ మార్గమునే హిట్లరు అవలంబించుచున్నాడు. ఈ పక్షమునందు జయింపబడిన దేశమునందలి కొందరు ధీరులు తమపై దండెత్తివచ్చి దేశము నాక్రమించుకొన్న వారి ప్రభుత్వము నంగీకరింపకపోవచ్చును. కాని అత్యధికసంఖ్యాకులగు జనసామాన్యము యొట్టులేని ప్రాణములను దక్కించుకొనవలెనను ఉద్దేశ్యముతో విదేశపరిపాలకులకు లొంగిపోవుటగాంచుచున్నాము ధీరుల స్వాతంత్ర్యమును రక్షించుటకు సేనలకరగునులేరు. తన ఆత్మను రక్షించుకొనుట కౌతెదు అని శరీరమును తృణప్రాయముగా నెంచును. కాని రక్షణమవసరమైనవారు బలహీనులగు మెజారిటీ' అని విలేఖరి వ్రాయుచున్నాడు ఈవిలేఖరి వ్రాసిన వాక్యములను మహాత్ముడు విస్తారముగా నుల్లేఖించుచున్నాడు.

మహాత్ముని ప్రత్యుత్తరము

విలేఖరికి ప్రత్యుత్తరముగా మహాత్ము డిట్లు వ్రాయుచున్నాడు:—

బలహీనులగు మెజారిటీని రక్షించుటవసరమే. అందరు నహింసావలంబులగుదురో, సశుబలావలంబులగు మిపాయిలో దైనచో ఈపత్రికలో చర్చింపబడు నానేక విషయములను చర్చింపవలసిన అవసరమేయుండదు. మానవుని దుర్మార్గమునుండి రక్షణకోరు మెజారిటీ యెల్లప్పుడు ఎండనే యుండును. ఇట్టి సందర్భములో పూర్వమునుండియు నవలంబింపబడుచున్న పద్ధతి మనమెరిగియే యున్నాము. నాజీత్వమే దాని విషఫలము, జర్మనీకి జరిగిన మహాపచారమునకు కది ప్రత్యుత్తరము. బుద్ధిపూర్వకముగా నొక జాతికి అపచారము చేయుచో నాజాతి ప్రజలు ఆ మహాపచారమును సహించియుండెదరా? ప్రతీకారము చేయరా? ఇట్టి మహాపచారమునకు పగదీర్చుకొనుటకు హిట్లరు పుట్టెను ఈ యుద్ధము యొక్క ఫలితమెట్టులైనను మరల జర్మనీ అవమానపరుపబడజాలదు. మరియొక అవమానమును మానవకోటి సహింపదు. కాని తమకు జరిగిన మహాపచారమును క్రూరతర పశుప్రయోగ మార్గములచే ప్రతిఘటించి పగదీర్చుకొన దలపెట్టి హిట్లరు జర్మనులను మాత్రమేగాక మానవకోటిలో చాలభాగమును పశుప్రాయులుగా చేసియున్నాడు. దీని అంతమింకను చేరబడలేదు. కాని ఒక్కమాటమాత్రము చెప్పవచ్చును. ఆంగ్లదేశము పూర్వకాలపద్ధతులను అనుసరించునంతకాలము నాజీపద్ధతులు నవలంబింపక తప్పదు. శత్రువు నెదుర్కొని జయింపవలసినచో నిట్లు చేయుటవసరమగును. కావున ఆయుధబలప్రయోగమువలన కలుగు ప్రయోజన మేమి? మానవులను, బలహీనులగు నసంఖ్యాక జనసామాన్యముతో పశుప్రాయులను చేయుటయేగదా! ఎంగలవలన నవగా, ఒక దేశమును ఆయుధబలముతో రక్షించు వారికి ఆ దేశమును తగినంత స్తోమతు చేయకతప్పదు గదా! అహింసాపద్ధతి ననుసరించి రక్షింపబడు జనసామాన్యము విషయమె యిప్పుడు విచారితము. అహింసాప్రతావలంబులై దేశమును రక్షింప బూనువారిలో కృతిమము ద్వేషము మోసము లేకుండుటవలన, అట్టివారికి నైతికోన్నతి కలుగును. దేశమును రక్షింప బూనునట్టివారితో బాటు బలహీనులగు నసంఖ్యాక ప్రజలకు కూడ నైతికోన్నతి కలుగును. కొందరికి ఈ గొప్ప గుణములు యెక్కువగా పట్టువడును. కొందరికి తక్కువగా పట్టువడును. అంతియే.

భవిష్యత్తు ఆశాజనకము

కాని, అహింసాయుత మార్గమును అవలంబించుపద్ధతులను విచారించునపుడు చిక్కు వచ్చుచున్నది. ఆయుధబలమార్గమును అవలంబించుటకు తగినంతమంది దొరకుట కష్టము కాదు. అహింసనే వ్రతముగా బూని దేశమును రక్షించువారిని మనము ఏరి యేర్పరుచుకొనవలెను. నవమవలన వారు లభ్యులు కారు. ఇపుడు సాధారణముగా నందరికిని తెలిసిన పద్ధతి అంటే అహింసామార్గము పూర్తిగా నేరైనది. అహింసాయుతమగు ప్రతిఘటనమునందు నాకు గల 50 సంవత్సరముల అనుభవమునుబట్టి చూచుచో భవిష్యత్తువిషయమై నాకు ఆశ చిగురెత్తుచున్నది. బలహీనులగు అసంఖ్యాకప్రజలను రక్షించుటకు అహింసాపద్ధతి చాలవరకు విజయవంతమైనది. కాని దీనికుగల ఉపయోగితావిశేషములను కనుగొని, అమలుచేయుటకు ఈ 50 సంవత్సరము లెంత? కావున విలేఖరివలె అహింసాయుత ప్రతిఘటనమువలన నాకర్షింపబడినవారందరును తమ శక్త్యనుసారము, అవకాశానుసారము ఈ ప్రయత్నములలో చేరవలెను. ఈ ఉద్యమము కష్టమైనదు, అత్యంత మనోహరమగు ఘట్టమునకు వచ్చినది నేను ఒక మహాసముద్రములో దారి తెన్నుగానక ప్రయాణము చేయుచున్నాను ప్రతి అరగంటకు నేను చేయుచున్నది సరియో కాదో చూచుకొనవలసియున్నది. ఇందులో గల కష్టములు నన్ను ఉత్సాహరితునిగా చేయుచున్నవి. (అ. ప్రె.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty St., Madras.